
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 361 పేజీలు: 8+16 వెల: 6.50



# NBK

## P A D M A B H U S H A N

# నందమూరి బాలకృష్ణ

క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉన్న మాస్ హీరో. అన్నివేళలా ప్రజలకు అండగా నిలిచే నిబద్ధతగల నాయకుడు. క్యాన్సర్ పేషంట్లను, పేదలను ఆదుకునే ఆప్తుడు. ఒక కొడుకుగా, ఒక భర్తగా, ఒక తండ్రిగా, ఒక సోదరుడిగా, ఒక తాతగా తన బాధ్యతలను ఏనాడూ మరువని వ్యక్తి.

**మీకు భారత ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ పురస్కారం వచ్చినందుకు మేమందరం ఎంతో గర్విస్తున్నాం. మీ చుట్టూ ఉండే అందరి జీవితాలకు వెలుగును పంచుతూ... మీరు ఎల్లప్పుడూ ఇలాగే చిరునవ్వులు చిందిస్తూ ఉండాలి.**

## జై బాలయ్య!

### నందమూరి మరియు నారా కుటుంబసభ్యులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీమతి భువనేశ్వరి । శ్రీ నారా లోకేష్, శ్రీమతి బ్రాహ్మణి, దేవాన్ష్ । శ్రీమతి నందమూరి వసుంధరా దేవి
శ్రీ నందమూరి మోక్షజ్ఞ తారక రామ తేజ । శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్, శ్రీమతి తేజస్విని, ఆర్యవీర్ । శ్రీ నందమూరి జయకృష్ణ, శ్రీమతి పద్మజ
కీ.శే. నందమూరి సాయికృష్ణ, శ్రీమతి మాధవి మణి । కీ.శే. నందమూరి హరికృష్ణ, శ్రీమతి లక్ష్మి । శ్రీ నందమూరి మోహనకృష్ణ, శ్రీమతి శాంతి
శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీమతి జయశ్రీ । శ్రీ నందమూరి జయశంకర్ కృష్ణ, శ్రీమతి శ్రీదేవి । శ్రీమతి గారపాటి లోకేశ్వరి, శ్రీ జ్ఞానేశ్వర రావు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీ వెంకటేశ్వర రావు । కీ.శే. ఉమా మహేశ్వరి, శ్రీ కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్

# ఉస్మానియా హాస్పిటల్ నూతన భవనాల డిజైన్లపై సమీక్ష

## 31న శంకుస్థాపన చేయనున్న సిఎం రేవంత్

## వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** నిజాం కాలం నుంచి పేదలకు ఉచిత చికిత్సను అందిస్తూ.. పెద్దాసుపత్రిగా పేరున్న ఉస్మానియా హాస్పిటల్ నూతన భవనాల నిర్మాణాల డిజైన్లపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సమీక్ష నిర్వహించారు. అధికారులతో మంత్రి మంగళవారం సమీక్షను నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతోపాటు ఆర్ అండ్ బీ శాఖకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ నెల 31న నూతన భవన నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న విషయం తెలిసిందే. ఈ నెల 25న జరిగిన సమీక్షలో డిజైన్లలో పలు మార్పులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన నేపథ్యంలో .. డిజైన్లపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. కొత్త డిజైన్లపై మంత్రికి అధికారులు వివరించారు. కొత్త డిజైన్ల మేరకే ఈ నెల 31న గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ శంఖుస్థాపన చేయనున్నారు.

# చంద్రబాబుకు థాంక్స్ చెప్పిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఏపీ సీఎం చంద్రబాబుకు మంగళవారం థ్యాంక్స్ చెప్పారు. గత దశాబ్ద కాలంగా ప్రగతిశీల ప్రభుత్వ విధానాల వల్ల దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని కేటీఆర్ అన్నారు. ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అనేక సందర్భాల్లో ప్రస్తావించారని గుర్తు చేస్తూ ఆయన మాట్లాడిన వీడియోను తన ట్వీట్‌కు జోడించారు కేటీఆర్. ఇలా తెలంగాణ ప్రగతిని ప్రస్తావించిన చంద్రబాబుకు ట్విట్టర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు..ఇదే సమయంలో ఈ ప్రగతిపై మీ పూర్వ శిష్యుడు రేవంత్ రెడ్డికి కాస్త అవగాహన కలిగించండి అంటూ కెటిఆర్ ఎపి సిఎంను కోరారు.. 'థాంక్యూ చంద్రబాబు గారూ.. దయచేసి ఈ వాస్తవాన్ని జీర్ణించుకోలేని మీపూర్వ శిష్యుడికి దీనిపై అవగాహనకల్పించండి"అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తెలంగాణ బిడ్డ!

>> తను మరింతంగా రాణించి, తెలంగాణ క్రీడాకారులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆశిస్తున్నాని తెలిపారు. త్రిష లాంటి మరింత మంది మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు మన ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అద్భుత నైపుణ్యం ప్రదర్శించిన మన క్రీడాకారులకు తగిన గుర్తింపునిస్తూనే.. మరింత మంది తెలంగాణ బిడ్డలు ప్రపంచ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటుకు సంకల్పించామన్నారు. క్రీడల ప్రోత్సాహానికి మన ప్రజా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, త్రిషలాంటి క్రీడాకారిణిల స్ఫూర్తితో, మన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతంగా రాణించాలని పిలుపునిచ్చారు.

# ఆదాయపన్ను రద్దు!

>> దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడుకోవాలన్నది ప్రణాళికంగా చెబుతున్నారు. 'అమెరికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతులుగా చేసే వ్యవస్థలోకి మనం వెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను' అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో వ్యాఖ్యానించారు. అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు. నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం లభించేదన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు. అమెరికా ఉద్యోగులు, కుటుంబాలను రక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**చైనా, భారత్‌పై టారిఫ్‌లు తప్పవు..**

భారత్, చైనా, బ్రెజిల్‌పై అత్యధిక పన్నులు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. 'బయట దేశాలు ఏంచేస్తున్నాయో చూడండి. చైనా భారీగా పన్నులు వసూలు చేస్తుంది. ఇక భారత్, బ్రెజిల్,ఇతర దేశాలు కూడా ఆ పద్ధతినే అనుసరిస్తున్నాయి.మనం అలా జరగనీయకూడదు. అమెరికా ప్రయోజనాలు అన్నింటికంటే ముందుండాలి' అని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్ గత డిసెంబరులోనే బ్రిక్స్ దేశాలు ప్రత్యేక కరెన్సీ తీసుకొస్తే 100 శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. డాలర్ వినియోగం నిలిపేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాలిసి ఉంటుందని పేర్కొన్నారు.



మంగళవారం చిలుకూరులో ఎకో టూరిజం పార్కును ప్రారంభించిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి జూపల్లి, చిరంజీవి తదితరులు

# పెరిగిన రాష్ట్ర గౌరవం

>> వెళ్తున్నాం. కానీ అన్ని సదుపాయాలున్న తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ , ఎకో, టెంపుల్ టూరిజం మీద దృష్టి పెట్టలేదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మందిరాలున్నాయన్నారు. నల్లమల్ల టైగర్ ఫారెస్ట్, కృష్ణానది జలాలు పారిస్తున్న ప్రాంతం, మల్లెల తీర్థం వంటి ప్రాంతాలున్నాయని, వీటికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఎకో టూరిజం వెనుకబడుతుందన్నారు. ఇటీవలే ఎకో టూరిజంపై క్యాబినెట్ లో చర్చించామని, త్వరలోనే టూరిజం పాలసీ తీసుకొస్తాం. కానీ ప్రభుత్వం కంటే ముందే ఎకో టూరిజం మీద అద్భుతాన్ని సృష్టించారన్నారు. ఇది రాష్ట్రానికి గుర్తింపు, గౌరవం, ఆదాయం తీసుకొస్తుంది. ప్రముఖులు ఇళ్లు కట్టుకుంటే గోదావరి జిల్లా నుంచి మొక్కలు తెప్పించుకునే పరిస్థితి నుంచి నేడు ఇక్కడి నుంచి మొక్కలు తెచ్చుకునేటట్లు చేశారని, ఇక్కడ జరిగిన అభివృద్ధి 30 శాతమే. రానున్న ఏడాదిలో అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా మారుతుందన్నారు. అదేవిధంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గడచిన 25 ఏళ్ల నుంచి ఒక కలకని సుదీర్ఘంగా తపన పడుతూ దీనిని నిజం చేశామన్నారు. గ్రేట్ ఎక్స్ పీరియన్స్ ఈ ఎక్స్ పీరియం. దేశానికే కాదు.. ప్రపంచానికి తలమానికం ఈ ఎక్స్ పీరియమన్నారు. హైదరాబాద్ అంటే ఆకాశహార్మ్యాలు, గుడులు, చెరువులతో పాటు ఎక్స్ పీరియం కూడా వచ్చిందన్నారు. అమెరికాలో వారానికి 2 రోజులు ఆటవిడుపు గడుపుతారని, కనీసం సంవత్సరానికి మనం 10,15 రోజులు గడపాలి. దీనివల్ల మన ఆలోచన విధానం మారుతుంది. ఆహ్లాదం కలుగుతుందన్నారు. యావత్తు రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని కూడా చూడాలని, ఇంత గొప్ప నిర్మాణాన్ని చేపట్టిన రామ్ దేవ్ చేంజ్ ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

# అమెజాన్‌లో రూ.102.88 కోట్ల మోసం

## రవాణా చార్జీల పేరుతో 22 మంది ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు సంస్థకు టోకరా

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్‌ను ఆ సంస్థ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు మోసం చేసి 102.88 కోట్ల రూపాయలను కాజేశారు. ఈ గోల్‌మాల్ బాగోతం అమెరికాలో వెలుగు చూడగా ఇందులో హైదరాబాద్‌లో అమెజాన్ తరపున పనిచేసిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పాత్ర వున్నట్లు తేలడంతో అమెజాన్ అధికారులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలావున్నాయి. నగరంలోని మాదాపూర్ అమెజాన్‌రు రిలే అప రేషన్ సెంటర్ వుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏ వస్తువులను డెలివరీ చేస్తున్నా ఈ సెంటర్ నుంచే పర్యవేక్షిస్తారు. అమెజాన్‌కు సంస్థకు చెందిన గోదాము నుంచి ఏదైనా సరుకు బయటకు వెళ్లినప్పటి నుంచి ప్యాకేజి మొదలు కుని వినియోగదారుడికి చేరేవరకు సంస్థ సిబ్బంది కదలికలను జిపిఎస్ ద్వారా ఈ సెంటర్‌లో పనిచేసే ఉ ద్యోగులు పర్యవేక్షిస్తుంటారు. కాగా వస్తువుల డెలివరీ వ్యవహారాన్ని థర్డ్ పార్టీకి కాంట్రాక్ట్ ఇస్తారు. అమెజాన్ సంస్థ సరుకులు వున్న గోదాము నుంచి వినియోగదారుడి చిరునామా వరకు దూరాన్ని బట్టి రవాణా ఛార్జీని థర్డ్ పార్టీకి అమెజాన్ కంపెనీ చెల్లిస్తుంటుంది. ఒకవేళ వినియోగదారుడు సంబంధిత చిరునామాలో ఆ సమయంలో లేకున్నా రవాణా ఛార్జీని అమెజాన్ థర్డ్ పార్టీకి చెల్లించాల్సిందే. ఇందులో వున్న చిన్నపాటి లొసుగును కనిపెట్టిన అమెజాన్ ఉద్యోగులతో పాటు మాజీ సిబ్బంది కొంద రు మోసానికి తెరలేపారు. ప్రస్తుతం రిలే సెంటర్‌లో పనిచేస్తున్న వారితో పాటు అమెరికాలోని కొందరు సిబ్బందితో కలిసి నకిలీ ట్రిప్పులను నమోదు చేసి బిల్లులు దం డుకున్నారు. నిబంధనల మేరకు వస్తువులను డెలివరీ చేయడానికి వెళ్లిన సమయంలో సంబంధిత చిరునామాలో వినియోగదారుడు లేకుంటే ఆ విషయాన్ని అమెజాన్ సిబ్బంది సంస్థ యాప్‌లో నమోదు చేయాలి. దీనిని మాదాపూర్‌లోని రిలే సెంటర్ సిబ్బంది నిర్ధారిస్తారు. డెలివరీ కోసం ఎంత దూరం ప్రయాణించారనేది లెక్కగట్టి, దీని కి అయిన ఖర్చును డెలివరీ చేసే థర్డ్ పార్టీ సంస్థలకు అమెజాన్ చెల్లిస్తుంది. అమెరికాలో వస్తువుల డెలివరీ కాకుండానే అయినట్లు రికార్డు చేసి ఆ చిరునామాలో విని యోగదారుడు లేదని చెబుతూ రవాణా ఖర్చులను వసూలు చేశారు. ఇలా అమెజాన్ సంస్థకు అక్షరాల 102 కోట్ల 88 లక్షల ఐదు వేల 418 రూపాయల నష్టం చేకూ రింది. దీనిపై అమెజాన్ నిర్వాహకులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు ఫిర్యాదు చేయగా దీనిపై అమెజాన్‌కు చెందిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు 22 మం దిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.

# సమీకృత గురుకులాలకు అనుమతులు మంజూరు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి యంగ్ ఇండియా సమీకృత గురుకులాల విషయంలో రాష్ట్ర సర్కార్ వడిగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 సమీకృత గురుకులాలను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సమీకృత గురుకులాల నమూనా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సాధారణ గురుకులాలన్నీ కలిపి 2,560 మంది విద్యార్థులు కూర్చునేలా క్లాస్ రూమ్‌లను ఏర్పాటుచేయనున్నారు. ఈ నేపథ్యంలో రెండు విడతల్లో కలిపి 54 చోట్ల నిర్మించేందుకు అనుమతులు మంజూరు చేసింది. వీటిలో సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిర, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియోజకవర్గం హుజూర్‌నగర్‌లో వీటిని నిర్మించేందుకు ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఫిబ్రవరి 1 నుంచి 18 వరకు టెండర్లను స్వీకరించనున్నట్లు టెండర్ నోటీసలో పేర్కొంది. సాంకేతిక బిడ్‌లను ఫిబ్రవరి 21న, ధరల బిడ్‌లను ఫిబ్రవరి 28న తెరవనున్నట్టు తెలిపింది.

# అతడు మృగాడే..

>> ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుట్టా గురుమూర్తి (39) వెంకటమాదవి (35)లు ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాకు చెందినవారు. కాగా గురుమూర్తి గతంలో ఆర్మీ జవాన్‌గా పనిచేసి పదవి విరమణ చేసి హైద్రాబాద్ నగరంలోని జిల్లేలగూడ లో నివాసముంటూ సంతోష్‌నగర్ డిఆర్‌డిఏ లో సెక్యూరిటి గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా వెంకటమాదవిని ముందుగానే పథకం ప్రకారం హత్య చేయాలనే ఉద్దేశంతో ఉన్న గురుమూర్తికి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బడంగ్‌పేటలో నివసముంటున్న మాదవి అక్క ఇంటికి జనవరి 14 వ తేదిన మాదవితో పాటు ఇద్దరు పిల్లలతో కలిసి గురుమూర్తి వెళ్లి వారిని అక్కడే ఉంచి తాను మాత్రం డ్యూటికి వెళ్లాడు. ఈ నెల 15 తిరిగి మాదవి అక్క ఇంటికి వెళ్లిన గురుమూర్తి ఆరోజు రాత్రిపిల్లలను అక్కడే ఉంచి తనభార్య మాదవిని తీసుకుని రాత్రి సుమారు 10:30 గంటలకు తన నివాసానికి తిరిగి వచ్చారు. తాను అనుకున్న పథకం ప్రకారం.. జనవరి 16 వ తేది ఉదయం 8 గంటలకు మాదవితో గొడవ ప్రారంభించి ఆమె చెంపపై గట్టిగా కొట్టి గోడకు తలను అదిపి పట్టి కొట్టాడు. దీంతో మాదవి వెంటనే స్పృహ తప్పి పడిపోయింది.మాదవి చనిపోలేదని నిర్ధారణకు వచ్చిన గురుమూర్తి ఆమె మీద కూర్చోని గొంతు నులిపి హత్య చేశారు.

**మృగమూర్తిగా మారిన గురుమూర్తి..**

ప్రాణపదంగా చూసుకోవాల్సిన తన భార్యను అత్యంత పాశవికంగా హత్యచేసి దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేసిన విధానాలు రాక్షసత్వానికి నిలవెత్తు నిదర్శనాలుగా ఉన్నాయి.ఈ నెల 16 వ తేదిన మాధవిని హత్యచేసిన గురుమూర్తి ఎలాంటిఆనవాళ్లు కనపడకుండా తన భార్య శవాన్ని ఇంట్లో వాడే కత్తితో భుజాలు, కాళ్లు, ఇతర భాగాలను ముక్కలుగా కోసి బకెట్‌లో వేసి వాటర్ హీటర్‌తో మరగించడమే కాకుండా స్టవ్‌పై కాల్చీవేశాడు. అనంతరం ఎముకలను రాతి రోకలితో మెత్తగా నూరి పొడిగా మార్చి బాత్రూంలో వేశాడు. అనంతరం మిగిలి పోయిన శరీరబాగాలను కాల్చి పొడిగా మార్చి ఒక డస్ట్‌బిన్‌లో తీసుకుని జిల్లేగూడ పెద్దచెరువులో పారబోసాడు. ఈ తతంగమంతా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు పూర్తిచేసి ఏమి తెలవనట్టు ఇంటికి వచ్చి ఇల్లాంతా శుభ్రం చేశాడు. ఆ తర్వాత బంధువులను, పిల్లలను నమ్మించే ప్రక్రియలో భాగంగా మాధవి తనతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయింది అని కబుర్లు చెప్పాడు. తాను మాధవిని హత్యచేసిన బెడ్‌రూంకు తాళం వేసి పిల్లలను అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. కాగా మాధవి కలపడట్లేదంటూ వాళ్ల తల్లిదండ్రులు ఈ నెల 18న మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో మాదవి అమ్మ సుబ్బమ్మ పిర్యాదు చేసింది.ఈ విషయంలో ఆమె తల్లితో పాటు గురుమూర్తికూడ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తనకే పాపం తెలవదంటూ తన భార్యను వెతికి పెట్టాలంటూ ప్రాదేయపడ్డాడు. కాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిద కోణాల్లో దర్యాప్తు చేపట్టి ఈ కేసులో గురుమూర్తి అసలైన నిందితుడిగా నిర్ధారించారు. ఈ హత్యకు ఉపయోగించిన 16 వస్తువులను పోలీసులు స్వాధీనం చేసు కుని గురుమూర్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ సమావేశంలో ఎల్‌బినగర్ డిసిపి ప్రవీన్‌కుమార్, అడిషనల్ డిసిపి కోటేశ్వరావు, ఏసిపి కాశీరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, గౌరునాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యుపిఎస్‌కి వ్యతిరేకంగా మార్చి 2న ఛలో ధర్నాచౌక్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ ఈ నెల 24న తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్ )ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ మార్చి2న ఛలో ధర్నాచౌక్‌ను నిర్వహించాలని సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయించింది. యూపీఎస్‌కి నిరసనగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పనిచేస్తున్న వివిధ పాఠశాలలు, కార్యాలయాల్లో యూపీఎస్ నోటిఫికేషన్ ప్రతుల దగ్ధం చేస్తూ నిరసనలు తెలిపినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్‌లు హైదరాబాద్ అబిడ్స్ బీమా భవన్ లోని సీపీఎస్ స్టేట్ నోడల్ ఆఫీస్ ముందు యూపీఎస్ ప్రతుల దగ్ధం చేశారు. యూపీఎస్ అనేది.. ఉద్యోగి భవిష్యత్తుకు ఉరిలాంటిదేనని స్థితప్రజ్ఞ విమర్శించారు. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి తన జిపిఎఫ్‌లో దాచుకున్న సొమ్మును ఉద్యోగ విరమణ చెందిన తర్వాత తిరిగి 100 శాతం తిరిగి ఇస్తారని, అదే విధంగా సిపిఎస్ విధానంలో 60 శాతం తిరిగి ఇస్తారని, కానీ యూపీఎస్ లో మొత్తం సొమ్ము ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు.



మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న అలెరియా ప్రతినిధి మన్సూర్ అలీఖాన్

# అలెరియా ఎఐతో పన్నుల రాబడి పెరుగుదల

## -మంత్రి శ్రీధర్ బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి28:** రాష్ట్ర ప్రభుత్వ పన్నుల వసూలు, ఇతర రాబడి మార్గాల్లో ఆదాయం నష్టపోకుండా చూసే"అలెరియా ఏఐ టెక్నాలజీ పనితీరు ఆసక్తికరంగా ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను ఆయన తిలకించారు. ఆఫ్ లైన్ లో పనిచేసే ఈ టూల్ ను ప్రభుత్వ విభాగాలకు సంధానిస్తే రాబడిలో నష్టపోతున్న 30 శాతాన్ని తిరిగి పొందవచ్చని సంస్థ ప్రతినిధులు ఆయనకు వివరించారు. వివిధ పథకాల్లో లబ్దిదారుల ఎంపికలో అర్హులు మాత్రమే ప్రయోజనం పొందేలా అలెరియా ఏఐ సహాయ పడుతుందని వారు వెల్లడించారు. ఫ్రాన్స్,యుఎఇ దేశాల్లో ప్రధాన కార్యాలయాలు ఉన్న ఈ టెక్నాలజీ సంస్థ పరిజ్ఞానాన్ని దేశంలో మార్కెట్ చేసేందుకు ఐబీటీ ఇన్నోవేషన్స్, ఇన్నోలాజిక్ టెక్నాలజీస్ అనుమతి పొందాయి. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వారిలో ఐబీటీ సిఇఓ మన్సూర్ అ లీ ఖాన్, అలెరియా సిఇఓ ఎరిక్ లియాండ్రీ, ఇన్నోలాజిక్ సిఇఓ శివ దొండపాటి తదితరులు ఉన్నారు.

# రైతుల అప్పులు ముఖ్యమా! దావోస్ డప్పులు ముఖ్యమా?

## హరీష్‌రావు విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు పెట్టుబడుల కట్టు కథను నమ్మించేందుకు శత విధాలా ప్రయత్నించి అట్టర్ ఫ్లాప్ అయినట్లు ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. సిఎం ప్రెస్ రిలీజులు, మీడియా కవరేజులు, ఈనో స్టోరీలు ఎవరూ నమ్మడం లేదని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ట్విట్టర్ ద్వారా వ్యాఖ్యలు చేశారు.. ప్రెస్ మీట్ పెట్టి, ఎప్పుడో అయిపోయిన దావోస్‌కు ఇప్పుడు ఎందుకు ఈ దావతు అని అడిగారు. దావోస్‌లో జరిగే ఎంఒయులు అన్నీ కూడా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ మాత్రమే అని, ఎవరైనా ఓపెన్ టెండర్‌లో రావాల్సిందే అని ఆర్థిక మంత్రి భట్టి అంటే, సిఎం ఏమో లక్షా 82 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చినట్లు గప్పాలు చెబుతున్నారని అన్నారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పింది నిజమా..?..మీ మాటలు నిజమా..? అంటూ సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పొంతన లేకుండా సిఎం చెప్పిన కంపెనీలు, పెట్టుబడుల లెక్కలు యావత్ తెలంగాణ ప్రజానీకం గమనించిందని, అంతా డొల్ల ప్రచారం అని తేలిపోయిందని పేర్కొన్నారు. రైతు భరోసా కోసం గంపెడు ఆశతో, కొండంత ఆందోళనతో ఎదురుచూస్తున్న రైతుల ఆరాటాన్ని చిల్లర పంచాయితీ అంటవా..? అంటూ సిఎంను నిలదీశారు. ఇంతక ముందు రైతుబంధును బిచ్చం అన్నవు, ఇప్పుడు రైతు భరోసాను చిల్లర పంచాయతీ అంటున్నవు..సంక్రాంతికి ఇస్తానన్న సంగతి తేలిపోయింది, చబ్బీస్ (26) జనవరి చేదు మాత్రనే అయ్యింది, ఇప్పుడు మార్చి 31 దాకా గడువు పెంచినవు అని విమర్శించారు. జర్నలిస్టులు ఇదేమని అడిగితే, చిల్లర పంచాయితీ అని సిఎం అంటున్నారని, అప్పుల పాలవుతున్న రైతుల ఆవేదన పక్కన పెట్టి సిఎం ప్రచారం వినాలా..? అని అడిగారు.
రైతుల అప్పులు ముఖ్యమా..?..దావోస్ డప్పులు ముఖ్యమా..? అని ప్రశ్నించారు. సిఎం సెల్ఫ్ డబ్బాకు,ఆయన వెకిలి సెటైర్లకు కాలం చెల్లిందని, ఇకనైనా కళ్ళు తెరవాలని సిఎం రేవంత్ రెడ్డికి సూచించారు. సిఎంలో అటెన్షన్ డిక్రీసింగ్ డిజార్డర్ మొదలైందని, ఆయన మాటలు ఎవరు నమ్మడం లేదనే ఆందోళన పెరిగిపోయిందని, మంచి మానసిక వైద్యుడిని సంప్రదించడం మంచిదని హరీష్‌రావు సిఎం రేవంత్‌రెడ్డికి సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 29-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.6.06
ఉత్తరాషాఢ ఉ.8.20
వర్జ్యం మ.12.09-1.40
దు.ఉ.8.54-9.58
2) మ.12.05-12.50
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** మనస్సుకు తోచింది చేసుకుంటూ పోవటమే తప్ప క్రమశిక్షణ కరువవుతుంది.

**వృషభం :** ఏది ఏమైనప్పటికీ ఈ రోజు చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. స్వల్ప ధనలాభం.

**మిథునం:** కొద్దిపాటి ముఖపరిచయం కలిగిన వ్యక్తులతో జరిపే చర్చాగోష్టులు ఉపయుక్తంగా పరిణమిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఋణాలు చేయవలసి రావచ్చు.

**సింహం:** కొత్త వ్యాపారాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. పలుకుబడి నామ మాత్రం పెరుగుతుంది.

**కన్య :** స్థిరమైన నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేరు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల :** కుటుంబ కలహాలు మీ ప్రశాంతతకు భంగం కలిగించే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం:** సహోదరీ వర్గానికి సహాయ పడవలసి వస్తుంది. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**ధనుస్సు:** ప్రయత్నం మీద గానీ పనులు సానుకూల పడవు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మకరం:** మిత్రులు, బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి.

**మీనం :** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పెట్టుబడుల సాధనలో ఇది మహా విజయం

>> స్థితిని దెబ్బకొట్టేందుకు ఎందరో ప్రయత్నిస్తున్నారని, కానీ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించడం గర్వించదగ్గ విషయమన్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని కుట్రలు చేశారని, ఎన్నో అపోహలు, అనుమానాలు సృష్టించారన్నారు. పక్కా ప్రణాళికతో దావోస్‌కు వెళ్లాం కనుకే అన్ని పెట్టుబడులు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కిల్ యూనివర్సిటీ స్థాపనతో యువతకు నైపుణ్యతతో కూడిన విద్యను అందిస్తామన్నారు. ప్రస్తుతం పెట్టుబడుల రాకతో, తెలంగాణ నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పనతో పాటు ఉపాధి అవకాశాలు చేరువ అవుతాయన్నారు. గతం కంటే 4 రెట్లు ఎక్కువగా పెట్టుబడులు సాధించడం తనకు ప్రజలు ఇచ్చిన బృహత్తర అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు.
మా ప్రభుత్వం సాధించిన విజయాల్లో దావోస్ ఒప్పందాలు అతి పెద్దదని రేవంత్ రెడ్డి పెర్కొన్నారు. ప్రభుత్వంపై కొందరు చేసిన దుష్ప్రచారం పటాపంచలు అయ్యిందని, ప్రభుత్వంపై, రాష్ట్రంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులకు చాలామంది ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతూ అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని, హైదరాబాద్ నగరాభివృద్ధి అందరిది అని భావిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.
దావోస్ పర్యటనతో 1 లక్షా 80 వేల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని, 25 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని పేర్కొన్నారు.ఇది నిరంతర ప్రక్రియ రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దన్నారు.పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామని, మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలోని నేతలు ఇక్కడ సొమ్ము కొల్లగొట్టి విదేశాలకు తరలించారని, ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారని సీఎం ఆరోపించారు. మేం భారీ పెట్టుడబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉందని, మేం వెళ్లినప్పుడు ఇంతస్థాయిలో పెట్టుబడులు రాలేదని అక్కసుతో ఉన్నారని విమర్శించారు. మేం ఎక్కడైనా విఫలం అవుతామేమోనని ఆశపడ్డారని, ప్రతిపక్షంలోని ఒక నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. చాలా సంస్థలు తెలంగాణ పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయని, ఈ ప్రభుత్వం తెచ్చిన ఎనర్జీ పాలసీతోనే పెట్టుబడులు పెరిగాయని అన్నారు. అనుమతుల్లో సరళీకరణ వల్ల సంస్థలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయని, చైనాకు ప్రత్యామ్నాయమైన దేశాన్ని ప్రపంచ దేశాలు వెతుకుతున్నాయని పెర్కొన్నారు. అనుకూల వాతావరణం ఉన్న నగరాల వైపే అంతర్జాతీయ సంస్థలు చూస్తాయని వివరించారు. దావోస్ పెట్టుబడులపై విపక్షాలు చేస్తున్న విమర్శలకు సిఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడులు స్వాగతించకపోయినా అక్కసు వెళ్లగక్కడం సరికాదన్నారు. తాము వెళ్లింది పెట్టుబడుల కోసమేనని పేర్కొన్నారు. ఒప్పందాలకు సంబంధించిన అన్ని ఫోటోలతో సహా వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసూయ ఎందుకని ప్రశ్నించారు. తాము విఫలమైతే కొందరు పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. నాడు ప్రధాని పీవీ సరళీకృత ఆర్థిక విధానాలు తీసుకు వచ్చారు. ప్రపంచానికి ఒక బలమైన విశ్వాసాన్ని కాంగ్రెస్ నాయకత్వం చూపిందని తెలిపారు. 2004-2014 వరకు అప్పుడు తీసుకున్న నిర్ణయాల మేరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. గతంలో రాజకీయ పరమైన విధానాలను విభేదించినా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపేక్షించామని పేర్కొన్నారు. ఇప్పుడు తాము తీసుకున్న విధాన నిర్ణయాల మేరకు అత్యధికంగా తెలంగాణకు దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు.. వారికి కావలసిన భూములు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.
స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నామని వెల్లడించారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని,ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సింగపూ ర్‌లో 10వ తరగతి చదివిన తర్వాత విద్యార్థులను సాంకేతిక నైపుణ్యంలో నిష్ణాతులైన వారిగా రూపొందిస్తుందని, ఆ సంస్థతో కూడా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ-సింగపూర్ ప్రభుత్వాలు కలిసి పని చేయాలని నిర్ణయించామని సీఎం వెల్లడించారు.ఇక్కడి సంస్థలు అంతర్జాతీయంగా ఎదిగినప్పుడు దావోస్‌లోనే ఒప్పందాలు చేసుకుంటే తప్పు పట్టలేమని, మహారాష్ట్ర ప్రభుత్వంతో రిలియన్స్ వారు దావోస్‌లో ఒప్పందాలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఈ ఫార్ములాలో ఇక్కడ సొమ్ము విదేశాలకు పంపారు.. పెట్టుబడి పెట్టుకున్నారు.. ప్రజల సొమ్ము కొల్లగొట్టి విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని సిఎం ఆరోపించారు. ఏ సంస్థలు పెట్టుబడి పెట్టాయో వివరాలు ఇస్తానని అన్నారు. తాము కంపెనీల కార్యాలయాలకు వెళ్లలేదు.. కంపెనీలు తమ ఆఫీస్‌కి వచ్చి ఒప్పందం కుదుర్చుకున్నారని సీఎం తెలిపారు. తాము ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీల జాబితా ఇస్తాం, కంపెనీలతో చెక్ చేసుకోండి,పెట్టుబడులు స్వాగతించకపోయినా ఆక్కసు ఎందుకని ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో అడుగులు పెడుతున్నాయన్నారు. రాజకీయంగా కొందరు తమను విభేదించినా, వాటిని తాము స్వీకరించి సలహాలుగా మార్చుకున్నామన్నారు. రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వైపు ప్రజా సంక్షేమ పథకాలు సాగిస్తూ.. మరోవైపు అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 361 పేజీలు: 8+16 వెల: 6.50

చరిత్ర సృష్టించే 100వ ఇస్రో ప్రయోగం
అమెరికా సైన్యం నుంచి ట్రాన్స్‌జెండర్లు ఔట్ 9

## పెట్టుబడుల సాధనలో
# ఇది మహా విజయం

### రాష్ట్రానికి రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం

### కాంగ్రెస్ ప్రభుత్వ ఎనర్జీ పాలసీయే అందుకు కారణం: సిఎం రేవంత్

### ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: మంత్రి శ్రీధర్‌బాబు



మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల రాకపై సీఎం రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకే దావోస్ వెళ్లామని గుర్తు చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామని, దాదాపు రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను దావోస్ సదస్సులో ఆకర్షించామని వెల్లడించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. తన దావోస్ పర్యటన గురించి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సచివాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెట్టుబడుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధించిదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలల్లో ప్రజల విశ్వాసాలను చూరగొన్నామని సీఎం అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమకు అప్పగించిన భాద్యతను తాము నిర్వహిస్తున్నామన్నారు. దావోస్ పర్యటనలో ఎన్నడూ ఊహించని రీతిలో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తమతో ఒప్పందం కోసం ముందుకు వచ్చాయని, రాష్ట్రంలోని యువతకు ఈ ఒప్పందాల ద్వార ఉపాధి దొరుకుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించి సింగపూర్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, మన విద్యార్థులు సింగపూర్‌కు వెళ్లి శిక్షణ పొందే అవకాశం ఉంటుందన్నారు.తెలంగాణ ఆర్థిక >>2



# సెహబాస్ తెలంగాణ బిడ్డ!

### టి-20 వరల్డ్‌కప్‌లో సెంచరీ సాధించిన మహిళా క్రికెటర్‌కు సిఎం రేవంత్ ప్రశంసలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి28:** శభాష్ తెలంగాణ బిడ్డ! అంటూ మహిళల యు19 టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే.. మొట్టమొదటి సెంచరీ సాధించిన క్రీడాకారిణిగా నిలిచి, ప్రపంచ వేదికపై మన దేశ సత్తా చాటిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రశంసలు కురిపించారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, భద్రాచలంకు చెందిన త్రిష భారత జట్టు విజయంలో కీలకపాత్ర పోషించడం మనం దరికీ గర్వకారణమని తెలిపారు. మున్ముందు కూడా >>2

# వరంగల్లు త్వరలో రెండో రాజధాని

### -మంత్రి కొండా సురేఖ వెల్లడి

### నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ1.50 కోట్ల అభివృద్ధి పనులు



మంగళవారం హనుమకొండ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సి సి రోడ్లు డ్రైనేజీ, కమ్యూనిటీ హల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు కావేటి కవిత, ముహమ్మద్ ఫుర్ఖాన్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈ ఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ ,డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం శాఖరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలను పరిశీలించి నాల కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.

## హెల్త్, ఎకో టూరిజంతో
# పెరిగిన రాష్ట్ర గౌరవం

### చిలుకూరులో 'ఎక్స్‌పీరియం' పార్కును ప్రారంభించిన సిఎం రేవంత్, మంత్రి జూపల్లి, చిరంజీవి

**శంకర్ పల్లి, జనవరి 28, ప్రభాతవార్త:** హెల్త్ ఈకో టూరిజాలు రాష్ట్ర ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని పొద్దుటూరులో ప్రపంచంలోనే అత్యంత ఈకో ఫ్రెండ్లీ, అత్యధిక జాతుల మొక్కలు, వైవిధ్యమున్న శిలలు, శిల్పాలు కలిగిన "ఎక్స్ పీరియం" ను సీఎం పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి, పర్యాటక శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎక్స్ పీరియం చైర్మన్ రామడుగు రామ్ దేవ్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య"తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఎకో టూరిజం ప్రారంభించడానికి తన పాతిక సంవత్సరాల ఆదాయాన్ని, అనుభవాన్ని ఈ 150 ఎకరాల్లో ఈ పార్కును ఏర్పాటు చేసి నాతో పాటు చిరంజీవి, మంత్రులు, నాయకులతో కలిసి ప్రారంభింపజేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు, మంత్రులతో చర్చించి తెలంగాణ ఐటీ, ఫార్మా రంగాలలో రాణించాం. మౌలిక సదుపాయాల రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయని, తెలంగాణకు కావల్సింది టెంపుల్ , హెల్త్ టూరిజం, ఈకో టూరిజం రావాలన్నారు. ఈరెండు రాష్ట్ర గుర్తింపు గౌరవాన్ని పెంచుతాయని, శుభకార్యక్రమాలు చేయాలంటే ఇతర దేశాలు, ప్రాంతాలకు వెళ్లి చేసుకుంటున్నారు. బెంగుళూరు జిందాల్లో చేరాం అంటుంటారు. మందిరాలు దర్శించాలంటే తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాం. ఫారెస్ట్ ప్రకృతిని చూడాలంటే మధ్యప్రదేశ్‌కు >>2

అమెజాన్‌లో రూ.102.88 కోట్ల మోసం 2

హైదరాబాద్‌లో ఒకే రోజు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతి 7

## పరిశ్రమలకు భూ కేటాయింపులపై
# ప్రత్యేక పాలసీ

### 100 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్‌వేర్ కంపెనీ: పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.హైదరాబాద్ లో రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన "డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. "ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. అందుకే హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి నగర శివారుల్లో ఏయే ప్రాంతాల్లో ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తుద్ధి అని వివరించారు. "ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం. రవాణా సౌకర్యాలు కల్పిస్తాం. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తాం. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తాం్ద అని చెప్పారు. "పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటీ వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదు. దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించాం. పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తాం్ద అని అన్నారు. "హైదరాబాద్ లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తాం. రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుద్ధి అని వివరించారు. కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ డా.విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, "డ్యూ" వెంచర్స్ ప్రెసిడెంట్ సురేష్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ వచ్చేనెల
# అమెరికా పర్యటన

**వాషింగ్టన్, జనవరి 28:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరిలో మోడీ వైట్‌హౌస్‌ను విజిట్ చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. దేశాధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్‌లో మాట్లాడారు. ఆ ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ వెల్లడించారు. ఫ్లోరిడాలోని జాయింట్ బేస్ ఆండ్రూస్ నుంచి ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో వెళుతున్న సమయంలో ట్రంప్ రిపోర్టర్లతో మాట్లాడారు. భారత్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడానని, ఆయన వైట్‌హౌస్‌కు రానున్నారని, బహుశా ఫిబ్రవరిలో ఆయన శ్వేతసౌధాన్ని విజిట్ చేసే ఛాన్సు ఉన్నట్లు తెలిపారు. ఇండియాతో తమకు మంచి రిలేషన్ ఉందని ట్రంప్ పేర్కొన్నారు. మోడీతో ఫోన్‌లో అన్ని అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. తొలిసారి దేశాధ్యక్షుడిగా చేసిన సమయంలో ట్రంప్ తన చివరి పర్యటన ఇండియాకే వచ్చారు. ఆ ఇద్దరి మధ్య మంచి రిలేషన్ ఉన్నది. 2019లో హ్యూస్టన్‌లో జరిగిన ర్యాలీలో 2020 ఫిబ్రవరి అహ్మదాబాద్‌లో జరిగిన ర్యాలీలో ఇద్దరూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



# అమెరికాలో ఆదాయపన్ను రద్దు!

### సెనెటర్లతో చర్చించిన అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకు ఈ దిశగా అడుగులువేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులను చేసే వ్యవస్థ పునరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్‌కమ్‌టాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలో ఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. >>2

# అతడు మృగాడే..

### సంచలనం రేపిన మీర్‌పేట హత్యకేసులో భర్తే హంతకుడు

### అత్యంత కిరాతకంగా భార్యను మసిచేసిన గురుమూర్తి

### అతడిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు





నిందితుడు గురుమూర్తి. పక్క చిత్రం: మీడియాతో మాట్లాడుతున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు.

**మన్సూరాబాద్, జనవరి28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోసంచలనంగా మారిన మీర్‌పేట వెంకటమాధవి హత్య కేసులో తనభర్త గురుమూర్తినే నిందితుడిగా పోలీసులు నిర్ధారించారు. అత్యంత జుగుప్సాకరమైన ఈ సంఘటన వివరాల గురించి వివరిస్తూ సాక్షాత్తూ రాచకొండ పోలీస్ కమీషనర్ సుదీర్‌బాబు సైతం కొంత ఆవేదనకు లోనయ్యారు. ఎల్‌బినగర్ సిపి క్యాంపు కార్యాలయంలో >>2

# రైతులను మోసం చేసిన రేవంత్

### రైతుబంధు నిలిపేయాలని కుట్రలు: ధర్నాలో కెటిఆర్



నల్లగొండ రైతు మహాధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జనవరి 28:** ఎన్నికల ముందు ప్రతీ ఎకరానికి రూ.15వేలని చెప్పి ఇప్పుడు రూ.12 మాత్రమే ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రైతుబంధును నిలిపేయాలని కుట్రలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహా ధర్నా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో నల్గొండలో నిర్మించిన ఐటీ టవర్ కళ తప్పిందని తెలిపారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ భారతదేశానికి నెంబర్ వన్ చేసిన కేసీఆర్ ప్రతి ఇంటికీ సాగునీరు ఇచ్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇస్తాం అని మాట తప్పారని, రైతులను నిలువునా మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఆగిపోద్ది అన్నామని, అన్నట్లే జరిగిందన్నారు. ఓట్లప్పుడు మాత్రమే ఒక్కసారి రైతుబంధు వేశాడని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయిగనుకనే మళ్ళీ డబ్బులు వేస్తామంటున్నారన్నారు. రుణమాఫీ కేవలం 40శాతం మందికి మాత్రమే చేశారన్నారు. ఇదే విషయంలో కాంగ్రెస్ వాళ్లను గ్రామ సభలలో ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. రైతులకు ప్రతీ ఎకరానికి రూ.15వేల రైతు భరోసా అని ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇచ్చి మోసం చేస్తుండన్నారు. దరఖాస్తులు అడుగుతూ ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అన్నారని అందేకే ఇప్పుడు రైతుబంధు నిలిపివేయాలని రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు విషయంలో ఒక్కో రైతుకు రేవంత్‌రెడ్డి ఎకరానికి 17,500 బాకీ ఉన్నారని తెలిపారు. నల్లగొండ నుంచే కాంగ్రెస్‌ను చీల్చిచెండాడే పోరాటం మొదలైందన్నారు. మంత్రులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తూ అసభ్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కోమటిరెడ్డికి దమ్ముంటే మీటింగ్ పెట్టి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఇక్కడి ప్రజల ఆదరణ చూస్తుంటే తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్లు ఉందని హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండలో అడుగుపెట్టగానే మహాత్మా గాంధీ యూనివర్సిటీ దగ్గర మూడు నాలుగు వందల మంది విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చారన్నారు. కేసిఆర్ పాలనలో తమకు అన్ని వస్తువులు ఉండేవని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గొడ్డుకారంతో అన్నం తినే దుస్థితి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్నాకు భారీ సంఖ్యలో తరలివచ్చిన నల్గొండ రైతు బిడ్డలకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో కుక్క మూతి నేతలకు మేము భయపడం అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయక్, బడుగుల లింగయ్య యాదవ్, భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నోముల భగత్, గాదరి కిషోర్, భూపాల్‌రెడ్డి, రసమయి బాలకిషన్, నోముల బాలరాజు యాదవ్, విజయసింహారెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

వార్త

పని ని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పని ని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.

న-లాంగ్‌ఫెలో

# సుడిగుండంలో 'సహకారం'

'అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు యేరున్, ద్విజుడున్ చొప్పడిన ఊర నుండున్ చొప్పడకున్నటి ఊరు చొరకుమ్ సుమతీ అంటూ కొత్త ప్రదేశాలు స్థిరపడాలనేవారికి సుమతీ శతకకారుడు కొన్ని స్పష్టమైన సూచనలు చేశారు. అందులో మొట్టమొదటిది అప్పు. అప్పుకు అంతటి ప్రాధాన్యం ఇచ్చారు ఆనాటి పెద్దలు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చింది కాదు, కొత్తగా చెప్పేది కాదు. ఎంతో అనుభవంతో కాచివడబోసి సుమతీ శతకకారుడు వెల్లడించిన నీతి ఇది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంది. రాజుల కాలంలో కానీ, ఆ తర్వాత కానీ గ్రామంలోఅ వసరాన్ని బట్టి రుణసహాయం అందించేవారు. ఆనాడు లాభాపేక్ష ఉండేదికాదు. రైతులు, అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధం ఉండేది. ఎంతో మానవతా విలువలు ఉండేది. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన, ఆరాటం ఉండేవి. కానీ దిగజారుతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధ వడ్డీలు అంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతు అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీన్ని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. ఒక దశలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి కూడా ఇదొక సమస్యగా రూపాంతరం చెందింది. అప్పులభారం భరించలేక అప్పులు ఇచ్చేవారి దౌర్జన్యాలను ఎదిరించలేక అసలు వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అటు వడ్డీవ్యాపారులను కట్టడి చేయలేక, ఇటు రైతులను ఆదుకోలేక ఆనాటి బ్రిటిష్ పాలకులు సతమతమయ్యారు. ఎన్నో కమిటీలు, సుదీర్ఘ అధ్యయనాల అనంతరం గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకొని 1904 లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకారబ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. మరికొంత కాలానికి అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖాపెట్టుకొని దీర్ఘకాలరుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లూరులో 1925 అక్టోబరు31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతి కల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. అందరు రైతులు కాకపోయినా కొందరికి కొంతమేర ఈ బ్యాంకులు ఊరట కల్పించాయి. ఈ వ్యవస్థను నీరుగార్చేందుకు అప్పట్లోనే కొందరు భూస్వాములు, వడ్డీ వ్యాపారులు ఎవరివంతు వారుకృషిచేశారు. అయినా అదిరైతుల విశ్వాసం చూరగొంటూ అంచలంచెలుగా ఎదిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరువ్యాపారులకు పెత్తందార్లకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. ఆనాడు వడ్డీ వ్యాపారులు డబ్బు వసూలు చేయడంలో ఎంతటి కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. మొత్తం మీద సహకార వ్యవస్థ గ్రామీణ రంగంలో ఆ బాధలు తప్పిపోయాయనే రైతులు ఆనందించారు. అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చేస్థాయికి సహకార రంగం చేరుకున్నది. మరెన్నోరైతు సహకార సంఘాలు ఆవిర్భవించి దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కానీ ఈ వ్యవస్థలో రాజకీయాలు ప్రవేశించడంతో క్రమేపి క్షీణదశ ఆరంభమైందని చెప్పొచ్చు. ఎన్నోసహకార సంఘాల ఆర్థిక పరిస్థితి అంతకంతకు దిగజారిపోయింది. నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ రాజకీయ జోక్యంతో కనుమరుగౌతుందేమోననే అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అన్నదాతలకు క్రమేణ సహకార రంగానికి దూరమైపోతున్నారు. పాలకులు ప్రకటిస్తున్న రుణమాఫీ సకాలంలో అందివ్వకపోవడం, నిబంధనల్లో మార్పులు చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సహకార చట్టంలో కూడా ఎన్నిమార్పులు, చేర్పులు చేశారోచెప్పలేం. భూములున్న రైతులే కాదు. భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చుకున్నారు. ఓట్ల కోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసం అందరు, అందరి కోసం ఒకరు నిలిచి' అన్న సహకార స్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటిని అధిగమించేందుకు సహకారరంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర పాలకులు ఇటీవలకాలంలో కొన్నిచర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం 2021 లో సహకార రంగం కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. గత రెండేళ్లలో తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, మహారాష్ట్రల్లో ప్రాథమిక వ్యవసాయసహకార రుణసంస్థల కంప్యూటరీకరణ చేపట్టారు. ఏదిఏమైనా కోట్లాది మందికి సేవలందిస్తున్న సహకార రంగంలో రాజకీయజోక్యం తగ్గించి పటిష్టతకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర పెద్దలు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి.

> క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.
>
> తిరుక్కురళ్

> అనుభవించడం కంటే అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.
>
> వోల్టేర్

# ప్రజావాక్కు



### ప్రవాస భారతీయులపై ప్రభావం పడనుందా!

రెండోసారి అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్, అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే ఆదేశంలో ఉంటున్న విదేశీయులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ అమెరికాలో పుట్టిన ప్రతీ వ్యక్తికి లభించే జన్మతః పౌరసత్వాన్నిరద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌జారీ చేయడంతో అక్కడ ఉంటున్న విదేశీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీ సంవత్సరం అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నభారతీయుల సంఖ్యభారీగా పెరుగుతుంది. ఇందులో అధికంగా మన తెలుగువారు ఉండటంతో అసలు ఏం జరుగుతోందోనే భయం వారిని వెంటాడుతుంది. 2024చివరినాటికి అమెరికాలో 54లక్షల మంది ప్రవాస భారతీయులు ఉంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### హోం మంత్రి వివరణ ఇవ్వాలి!

రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు గారిని పోలీసు కస్టడీలో వేధింపులకు గురి చేసిన కేసులో దర్యాప్తులో పలులోపాలను రాజుగారు ప్రతి సందర్భంలో నూమీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. వారు చెబుతున్న దర్యాప్తు వైఫల్యాలపై హోంమంత్రి లేదా రాష్ట్ర డిజిపివివరణ ఇవ్వాలి. అప్పటి అధికార పార్టీ పార్లమెంటు సభ్యుడుగా ఉన్న రఘురామ కృష్ణంరాజు గారి పైనే పోలీసు జులుం ప్రదర్శించారు. అయినా ఇప్పటికీ ఆయనకు న్యాయం జరగడం లేదు. ఆయన పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యులకు ఈ పాలనలో ఏం భరోసా ఉన్నట్లు? ఎవ్వరినీ వదలం, రెడ్‌బుక్ అంటూ మాటలు చెబితే జనం విశ్వసించరు!

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### కరవు భత్యం మంజూరులో జాప్యం

తెలంగాణప్రభుత్వంరాష్ట్రంలోనిఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కు కరువు భత్యం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఇప్పటికే సుమారు నాలుగు డి.ఏ లు పెండింగ్‌లో వున్నాయి. ప్రభుత్వం డి.ఏ మంజూరులో జాప్యం వల్ల ఆయా ఉద్యోగులు అసంతృప్తిలో వున్నారు. ఒకవైపునిత్యావసర వస్తువులధరలుఆకాశాన్ని అంటాయి. పెరుగుతున్నధరల కనుగుణంగా కరువు భత్యం ఇవ్వాలి. పెండింగ్‌లో వున్న అన్ని డి.ఏలను మంజూరు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### అధిక ధరలపోటు

దేశంలోని అధిక ధరల పోటు ఆర్థిక వ్యవస్థను మందగించేలా చేస్తున్నాయన్నవార్తలుఆందోళన కలిగిస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో ప్రజలకొనుగోలుశక్తి హరించుకుపోవడంతో ఆ ప్రభావం వృద్ధి రేటుపై స్పష్టంగా కనబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి 6.4 శాతానికి పరిమితం కానుందని అంచనా వేస్తూ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్‌ఎస్‌ఓ)తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ద్రవ్యోల్బణపు ధరల మంట కారణంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని ప్రజల కొనుగోలుశక్తి గణనీయంగా పడిపోయింది. దీని ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థవృద్ధిరేటును మందగమనంలోకి నెట్టింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులు, సరుకుల ధరలు మండిపోవడం వల్ల ప్రజలు ఖర్చులను తగ్గించారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటంకోసం ఏర్పడిన మొట్టమొదటిఅవినీతినిరోధక సంస్థలోక్‌పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్ల క్రితం ఇదితన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్‌పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దీంతో లోక్‌పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడానికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇతర పాలకులునాయకులు అధికారులపై ఇలా కేంద్ర ప్రభుత్వ లోక్‌పాల్ చట్టం, 2013లో ఆమోదం పొందింది. అయితే, దేశంలో లోక్‌పాల్, రాష్ట్రంలో లోకాయుక్తను బలోపేతం చేయాలి. అవినీతి అక్రమాలను నిరోధించడానికి ప్రజల సంపదను కాపాడినట్లుగా అధికారులు నాయకులు అవినీతి పాల్పడుతున్నారని కావున వీటివల్ల లోక్‌పాల్, లోకాయుక్తను బలోపేతం చేయాలి.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

### బనకచర్ల తెలంగాణాకి లాభదాయకమే!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద జలాలను రాయలసీమకు తరలించే బనకచర్ల ప్రాజెక్టుకి తెలంగాణా అడ్డుచెప్పడం అవగాహనా రాహిత్యంతో చేస్తున్న బాధ్యతారాహిత్యంతో కూడిన వెకిలి చేష్ట తప్ప మరోటి కాదు! నిజానికి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలతో, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి దిగువన వస్తున్న కొద్దిపాటివరదతో పంటలను కాపాడుతున్న విషయం తెలిసిందే. బనకచర్ల ప్రాజెక్టు అందుబాటులోకివస్తే రాయలసీమ నీటిఅవసరాలు చాలావరకు తీరుతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు!

వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, పంట దిగుబడిని పెంచడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు. డిజిటల్ వ్యవసాయం రైతులకు సకాలంలో విలువైనసమాచారం ఇస్తుంది. తద్వారా వారు ఉత్తమ పద్ధతులను అవలంబించగలరు. పొలాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరు. తద్వారా నష్టాలను తగ్గించడం లాభాలను పెంచడం. అధునా తన వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయవచ్చు. మనం ఎక్కడో ఉన్నా కూడా మన వ్యవసాయ క్షేత్రంలో అనేక పనులను చేయవచ్చు.

డాక్టర్ మోటె చిరంజీవి

వ్యవసాయ క్షేత్రంలో నీరు పెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్న మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్వేర్ను డౌన్లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ, అనేక లాభాలను రైతులు ఆర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరి నాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి, ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదికప్రకారం, ప్రపంచ జనాభాలో దాదాపు10శాతం లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. కొత్త, మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. దీనిని అగ్రోటెక్నాలజీ అని కూడా అంటారు. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేస్తుంది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏది ఏమైనప్పటికీ, మెరుగైన ప్రణాళిక చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. మరింత సమర్థవంతమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో అధునాతన సాంకేతికత నేటి వ్యవసాయ వ్యాపారంలో రైతులు అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. యంత్రాలు ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయపరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి. వాటిలో వాహనాలు, రోబోటిక్స్, కంప్యూటర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, మొబైల్ పరికరాలు సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వ్యవసాయంలో బిగ్ డేటా అనలిటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించడం కూడా వ్యవసాయ రంగం సాంకేతిక పురోగతిగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం, కొత్త కొత్త వ్యవసాయ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అగ్రిబిజినెస్ ఆధునీకరించడం అభివృద్ధి చెందడం కొనసాగిస్తున్నందున, వ్యవసాయ, ఆహార ఉత్పత్తి దారులు సాంకేతిక నిర్వాహకులు తాజా సాంకేతిక ప్రమాణాలతో రూపొందించడం జరుగుతుంది. అధునాతన సాంకేతికతలు జంతువుల పెంపకం సంరక్షణను మెరుగుపరచడానికి, అలాగే వ్యవసాయ నిర్వహణ, మొత్తం ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయడానికి సెన్సార్లు, డేటా ప్రాసెసింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించడానికి రైతులు ఉత్సాహం చూపుతున్నారు. అంట పెట్టినప్పటి నుండి కట్ చేసే వరకు అనేక రకాలు అయినటువంటి అధునాతన పద్ధతులు ఉపయోగించి పంట దిగుబడి పెంచుకుంటూ, కూలీల కొరత తగ్గించుకుంటూ వివిధ పంటలను పండిస్తున్నారు రైతులు. సాంకేతికతలు, పశువుల పెంపకానికి అనుకూలం. కొన్ని దేశాలలో కూడా మంచి ఫలితాలను రైతులు పొందుతున్నారు. రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీలు గతంలో కంటే జంతువుల ఆరోగ్యం సంక్షేమంపై మరింత డేటాను అందిస్తాయి. రైతులు ఇప్పుడు పశువులు, పందులు ఇతర పశువులకు నిర్దిష్ట సమూ



హం అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొత్తంలో ప్రీమిక్స్ ఫీడ్‌నుఅందించవచ్చు. పాల దిగుబడిని కచ్చితంగా కొలుస్తుంది. ఆవు పొదుగులను రక్షించడానికి పాలు పితికే పరికరాన్ని తొలగించడానికి అత్యంత అనుకూలమైన సమయాన్ని అంచనా వేస్తుంది. ఇది ఖచ్చితమైన వ్యవసాయం, స్మార్ట్ నీటిపారుదల, బయోటెక్నాలజీ, ఆటోమేషన్ వంటి అనేకరకాల సాంకేతికతలను కలిగిఉంటుంది. అదనంగా, ఇండోర్ వర్టికల్ ఫార్మింగ్, పశువుల సాంకేతికత, ఆధునిక గ్రీన్‌హౌస్ పద్ధతులు, కృత్రిమ మేధస్సు బ్లాక్ చెయిన్ వంటి రంగాలలో గణనీయమైన సాంకేతిక పురోగతులను రైతులు వాడుతున్నారు. 20వ శతాబ్దంలో సింథటిక్ ఎరువులు పురుగుమందుల అభివృద్ధితోసహావ్యవసాయ సాంకేతికతలలో పెద్దపురోగతి కనిపించింది. పురుగు మందుల వైమానిక వినియోగానికి భారీ ఉత్పత్తి ట్రాక్టర్లు వ్యవసాయ విమానాలతో సహా కొత్త వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి. ఇటీవలి పురోగతులలో వ్యవసాయ ప్లాస్టిక్‌లు, జన్యుపరంగా మార్పు చెందిన పంటలు, మెరుగైన బిందు సేద్యం, సమీకృత తెగులు నిర్వహణ హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి నేలలేని వ్యవసాయ పద్ధతులు ఉన్నాయి. 21వ శతాబ్దపు మొదటి దశాబ్దాలలో, సమాచార యుగ సాంకేతికతలు వ్యవసాయానికి ఎక్కువగా వర్తింపజేయబడ్డాయి. వ్యవసాయ రోబోట్‌లు, వ్యవసాయ డ్రోన్‌లు డ్రైవర్‌లెస్ ట్రాక్టర్‌లు పొలాల్లో సాధారణ వినియోగాన్ని కనుగొన్నాయి. అయితే డిజిటల్ వ్యవసాయం ఖచ్చితమైన వ్యవసాయం వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విస్తృతమైన డేటా సేకరణ గణనను ఉపయోగించారు. కచ్చితమైన వ్యవసాయంలో కచ్చితమైన తేనెటీగల పెంపకం, పశువుల పెంపకం, పండ్ల సాగు వంటి ప్రాంతాలున్నాయి. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో పొలాలకు సాధికారత కల్పించడం జరుగుతుంది. లేజర్ ల్యాండ్ లెవలింగ్, రోబోటిక్ రైతులు, పంటలు నేల కోసం అధునాతన సెన్సార్లు, ఆప్టిమైజ్డ్ లైట్ మేనేజ్‌మెంట్, ఐసోబస్ టెక్నాలజీ, ఏ ఐ ద్వారా వాతావరణం వాతావరణ అంచనా, డ్రిప్‌లు, మల్చింగ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారు. పంట ఉత్పత్తి ప్రధానంగా భూసార పరీక్ష, నిర్దిష్ట ప్రదేశంలో వాతావరణం ద్వారా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ డిజిటలైజేషన్ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తోంది. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి వేగం పుంజుకుంది. విజయవంతమైన సాగు చక్రాన్ని నిర్ధారించడానికి వివిధ వాటాదారులు రైతుల మధ్య సహకారాన్ని ఎనేబుల్ చేయడానికి వ్యవసాయం డిజిటలైజేషన్ అంతర్భాగంగా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించే రైతులు అధిక దిగుబడి లాభదాయకతతో సహా గణనీయమైన ప్రయోజనాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో ఖచ్చితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడంద్వారా, వారుమెరుగైన ఫలితాలకు దోహదపడే మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరు. డిజిటల్ వ్యవసాయం అంటే వ్యవసాయంలో డేటా ఎకోసిస్టమ్‌లు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం. దీనిద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరంగా, సమర్థవంతంగా చేయవచ్చు. డిజిటల్ వ్యవసాయం వల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుంది. పంట దిగుబడులు పెరుగుతాయి, పర్యావరణ ప్రభావంతగ్గుతుంది. వ్యవసాయంలో డిజిటలైజేషన్‌ను ఉపయోగించి పంట నిర్వహణ చేయడం. దీనిలో డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, రిమోట్ సెన్సార్‌లు, డ్రోన్‌లు, జిపిఎస్ గైడెడ్ మెషినరీ వంటి సాంకేతికతలు ఉపయోగిస్తారు. డిజిటల్ వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయం, ఈ వ్యవసాయం అని కూడా పిలుస్తారు. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులనుతగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, పంట దిగుబడినిపెంచడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు. డిజిటల్ వ్యవసాయం రైతులకు సకాలంలో విలువైనసమాచారం ఇస్తుంది. తద్వారా వారు ఉత్తమ పద్ధతులను అవలంబించగలరు. పొలాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరు. తద్వారా నష్టాలను తగ్గించడం లాభాలను పెంచడం. అధునా తన వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయవచ్చు. మనం ఎక్కడో ఉన్నా కూడా మన వ్యవసాయ క్షేత్రంలో అనేక పనులను చేయవచ్చు. ●

# విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులేరీ?

సభావట్ కళ్యాణ్

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు కనిపించడం లేదు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో బోధన సంక్షోభంలో చిక్కుకున్నయి. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కొరత, నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు రిటైర్ అవుతున్నారు కానీ నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. దీంతో విశ్వవిద్యాలయాలు ఖాళీగా మారే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు దేశంలో ఒక వెలుగు వెలిగిన మన విశ్వవిద్యాలయాలు నేడు ప్రతిభను కోల్పోతున్నాయి. రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయాల పరిధిలో 2,857 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.50 శాతం) మంది ఆచార్యులు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.50 శాతం) పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 376 (29.68 శాతం)మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 891 (70.32 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 86 (21.03 శాతం) మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. దాదాపు 323 (78.97 శాతం) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ప్రతిష్టాత్మకమైన ఆ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 12ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రంచేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో పోస్టుల భర్తీ ఊసే లేదని విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా సర్కారు పట్టించుకోవడంలేదు. ఇంకోవైపు పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేని కారణంగా ఇతర వర్సిటీలకుచెందిన ప్రొఫెసర్లను రిజిస్ట్రార్‌గా నియమిస్తున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంగా ఓయూకు చెందిన రవికుమార్ జాస్తి నియమితులు కావడమే ఇందుకు నిదర్శనం. ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పలు విభాగాలు మూతపడే ప్రమాదమున్నది. పరిశోధనలు కుంటుపడుతున్నాయి. దీంతో ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 ఏండ్ల నుంచి 65ఏండ్లకు పెంచాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి పంపించింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టులను త్వరలోనే భర్తీచేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టుల భర్తీకి విధానమే లేకపోవడం గమనార్హం. గతంలో విశ్వవిద్యాలయం యూనిట్‌గా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వర్సిటీలే నోటిఫికేషన్లను విడుదల చేసినియామకాల ప్రక్రియను చేపట్టేవిధానం ఉండేది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికింది. రాష్ట్రమంత ఒకే యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులనుభర్తీ చేయాలని నిర్ణయించింది. గతపాలకులు చేసిన దాన్నే అనుసరించి ముందుకెళ్తారా లేదా ఈపాలకులు ఏమైనా మార్పులు చేర్పులు చేస్తారా అనేది వేచి చూడవలసిన అంశం. రాష్ట్రంలోని కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, పీఎస్టీయూ, ఆర్జీయూకేటీ యూనివర్సిటీల్లో అసలు ప్రొఫెసర్లే లేరు. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే బోధననునెట్టుకొస్తున్నారు. అధికారంలోకి రాగానే యూనివర్సిటీలకు నిధులు పెంచుతామని, ఉన్నతవిద్యను ప్రక్షాళన చేస్తామనిహామీ ఇచ్చినకాంగ్రెస్ ఏడాదిగడిచినా ఆదిశగా కనీస చర్యలు చేపట్టలేదు. ఎన్నికల్లోహామీ ఇచ్చినట్టుగా కాంగ్రెస్ పాలకులువెంటనే స్పందించి ఉన్నత విద్యారంగం అభ్యున్నతిపై దృష్టిపెట్టాలని లేకపోతే సామాజిక, శాస్త్రీయరంగాల్లో వెనుక బడిపోవాల్సి వస్తుందని విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# కృత్రిమ మేధస్సుపై మీడియా సంస్థల 'వార్'!

ఎం కె కుమార్

భారతీయ న్యూస్ సంస్థలు ఓపెన్ ఏఐపై కాపీరైట్ ఉల్లంఘన కేసు దాఖలుచేశాయి. నేటి డిజిటల్ యుగంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ) అభివృద్ధి ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతోంది. డేటా సేకరణ, ప్రక్రియల వ్యవస్థీకరణ, అభివృద్ధి కోసం ఏఐ ప్లాట్‌ఫార్మ్‌లు పెద్దఎత్తునఇంటర్నెట్ డేటాను ఉపయోగిస్తున్నాయి. అయితే, డేటా సేకరణ పద్ధతులలో నైతికత, చట్టబద్ధత వంటి అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణగా, భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ న్యూస్ సంస్థలు ఓపెన్ ఏఐపై కాపీరైట్ ఉల్లంఘన కేసునమోదు చేశాయి. ఈ చర్య భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా కొత్తచర్చలకు కారణమవుతోంది. గౌతమ్ అదానీకి చెందిన ఎన్ డి టి వి, ముఖేష్ అంబానీకి చెందిన న్యూస్ 18 వంటి మీడియా సంస్థలు, అలాగే భారతీయ ఎక్స్‌ప్రెస్, హిందుస్థాన్ టైమ్స్ వంటి ప్రసిద్ధ న్యూస్ సంస్థలు ఓపెన్ ఏ ఐ పై కాపీరైట్ ఉల్లంఘన ఆరోపణలతో కోర్టుకు ఎక్కాయి. వీరి ప్రధాన ఆరోపణ ఏమిటంటే, ఓపెన్ ఏఐ తమ వెబ్‌సైట్ల నుండి కాపీరైట్ రక్షణ కలిగిన కంటెంట్‌ను అనుమతి లేకుండా సేకరించి, తన ఏఐ టూల్ అయిన చాట్‌జీపీటీ అభివృద్ధి కోసం ఉపయోగించిందని. ఈ కేసు 'అని' న్యూస్ ఏజెన్సీ గతంలో తీసుకొచ్చిన ఆరోపణల కొనసాగింపుగా ఉంది. 'అని' కూడా ఓపెన్ ఏఐ పై కాపీరైట్ ఉల్లంఘన ఆరోపణలు చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వీటి వల్ల ఓపెన్ ఏ ఐ డేటా వినియోగం, ముఖ్యంగా కాపీరైట్ విధానాలపై విమర్శలు ఉధృతమవుతున్నాయి. ఓపెన్ ఏఐ తన డేటా సేకరణను న్యాయమైనది అని సమర్థించుకుంది. ఇది ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న పబ్లిక్ డేటాను ఉపయోగించి తమ మోడళ్లను శిక్షణ పొందించిందని స్పష్టం చేసింది. అయితే, ఇది భారతదేశంలోని మీడియా సంస్థలతో ఎటువంటి ఒప్పందాలను ఏర్పాటు చేయలేదు. ఫలితంగా, ఈ డేటా వినియోగం చట్టపరమైనదా, లేదా అనే ప్రశ్న చర్చనీయాంశమైంది. అంతర్జాతీయంగా కూడా ఓపెన్ ఏఐ మీదఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి. గతంలో కొంతమంది రచయితలు, పబ్లిషింగ్ కంపెనీలు కూడా ఓపెన్ ఏఐ మీద కాపీరైట్ ఉల్లంఘన కేసులు పెట్టారు. ఇది ఏ ఐ పరిశ్రమలో పాత చర్చ అయిన "ఫెయిర్ యూజ్" హోదాను మరోసారి ప్రముఖంగా తెరమీదకు తెచ్చింది. భారతదేశం కృత్రిమ మేధస్సు అభివృద్ధి కోసం పెద్ద మార్కెట్‌గా మారుతోంది. 2023 నాటికి, భారతదేశంలో ఏఐ ఆధారిత టెక్నాలజీల విక్రయం



30 బిలియన్ డాలర్ల మార్కుదాటింది. ఓపెన్ ఏఐవంటి సంస్థలు భారత దేశాన్ని అత్యంత ప్రాముఖ్యమైన మార్కెట్‌గా భావిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2021లో, సుమారు 75 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించారు. ఈ సంఖ్య 2026 నాటికి 100 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. అదేవిధంగా, 2030 నాటికి స్మార్ట్ ఫోన్ కనెక్షన్లు 120 కోట్లకు చేరుకోవచ్చని, వీరిలో సగం మంది 5జీ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తారని నివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలోని కంపెనీలు ఏఐని ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరిస్తున్నాయి. ఫైనాన్స్, హెల్త్‌కేర్, విద్యవంటి రంగాలలో ఏ ఐ ఆధారిత పరిష్కారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఏ ఐ కంపెనీలకు న్యాయపరమైన దిశానిర్దేశాలు అవసరమవుతున్నాయి. ఇంటర్నెట్‌లోని పబ్లిక్ డేటాను ఉపయోగించడం సులభమైనది. కానీ దానికి నైతిక, చట్టపరమైన పరిమితులు ఉన్నాయి. భారత న్యూస్ సంస్థలు దాఖలు చేసిన కేసుఒక కొత్త కోణాన్ని తెస్తుంది. ముఖ్యంగా, కాపీరైట్ కలిగిన కంటెంట్‌ను ఏఐ కోసం ఉపయోగించడం కేవలం చట్ట ఉల్లంఘనే కాకుండా, ఆ సంస్థల ఆర్థిక వనరులకు నష్టం కలిగించే అవకాశం ఉంది. వేరే కంపెనీలు ఈ కంటెంట్‌ను సేకరించి తమ మోడళ్లకు ఉపయోగిస్తే, ఇది ఆ కంపెనీలకు ఆర్థిక నష్టం కలిగించవచ్చు. పైగా, ఏఐ జనరేటెడ్ కంటెంట్ నాణ్యతకు దోహదపడినప్పటికీ, మూలకంటెంట్ క్రియేటర్లకు సరైన ఆదాయం అందడంలేదు. ఓపెన్ ఏఐ మీద ఇలాంటి ఆరోపణలు రావడం కంపెనీ నైతికతను ప్రశ్నార్థకంగా నిలిపే అవకాశం ఉంది. ఈ విషయంలో ఏఐ కంపెనీ పరిష్కారాలు వెతుక్కోవాలి. ఓపెన్ ఏఐ వంటి సంస్థలు మీడియా సంస్థలతో స్పష్టమైన ఒప్పందాలను చేసుకోవాలి. కంటెంట్ ఉపయోగానికి చెల్లింపులు జరపాలి. ప్రభుత్వం డిజిటల్ డేటా వినియోగం కోసం కొత్త చట్టాలు, మార్గదర్శకాలను రూపొందించాలి. ఏఐ, డేటా ప్రాసెసింగ్‌కు సంబంధించిన కాపీరైట్ రక్షణలకు స్పష్టమైన నిబంధనలు అవసరం. ఏఐ మోడల్స్ తమ డేటా మూలాలను వెల్లడించగలగాలి. ఇది పరిశ్రమలో నైతిక ప్రవర్తనకు దోహదపడుతుంది. ఈ కేసు భారతదేశంలో ఏఐ పరిశ్రమ అభివృద్ధిని ప్రభావితం చేసే అవకాశముంది. ఒకవైపు, ఏఐ అభివృద్ధి కోసం డేటా అవసరం ఉండగా, మరోవైపు, ఆ డేటా వినియోగం చట్టపరమైన పద్ధతిలో ఉండాలి. మీడియా సంస్థలు తమ హక్కులను రక్షించుకోవడం అవసరం. కానీ అదే సమయంలో ఏఐ పరిశోధనకు మద్దతు కూడా అవసరం. సమగ్ర పరిష్కారం కోసం ఏ ఐ పరిశ్రమ, మీడియా సంస్థలు, ప్రభుత్వాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ ఘటన, కృత్రిమ మేధస్సు ఆధారిత టెక్నాలజీలకు సంబంధించిన చట్టపర మైన సమస్యలపై ప్రాథమిక చర్చకు దారితీస్తుంది. కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది, కానీ ఈ మార్పు న్యాయపరమైన, నైతిక సమస్యలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ●

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై అధ్యయనం

## నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ

## వారంలోపు నివేదిక సమర్పించాలి : సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఏవిధంగా సరఫరా చేయాలనే దానిపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధ్యయన కమిటీ సభ్యులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్‌లను నియమించారు. ఈ కమిటీ వారంలోపు తమ అధ్యయనాన్ని పూర్తి చేసి సమగ్ర విధివిధానాలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా... గనుల శాఖపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు ఇసుక ఏవిధంగా సరఫరా చేయాలనే దానిపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏటేటా నిర్మాణాలు పెరుగుతున్నా ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఆశించినంత రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందని సీఎం అన్నారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక దక్కేలా చూడాలని.. అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచిం చారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు వసూళ్లు కాకపోవడంపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని అధ్యయన కమిటీని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్ పాల్గొన్నారు.

# జిఆర్ఎంబి మెంబర్ సెక్రటరీని తొలగించండి

## సిడబ్ల్యుసికి తెలంగాణ ఇఎన్‌సి అనిల్‌కుమార్ సిఫార్సు

**హైదరాబాద్,జనవరి 28,ప్రభాతవార్త:** గోదావరి నది మేనేజ్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటీ అళంగేషన్ ఉద్యోగులను మానసికంగా వేధిస్తున్నారని ఆయనను వెంటనే తొలగించాలని సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్‌కు ఇఎన్‌సి జనరల్ అనిల్‌కుమార్ సిఫార్సు చేశారు. జలసౌధలోని జిఆర్ఎంబి లో పనిచేసే మహిళా ఉద్యోగుల పట్ల ఆయన ప్రవర్తన సరిగాలేదని జిఆర్ఎంబిఛైర్మన్‌కు, ఇఎన్‌సికి కొంత మంది ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. జిఆర్ఎంబి ఛైర్మన్ వివరణకోరగా అళంగేషన్ కూడా తాను వర్క్ చేయాలని మాత్రమే ఒత్తిడి చేస్తున్నానని ఏలాంటి ఇతరత్రా ఒత్తిడిలకు గురిచేయడంలేదని పదిపేజిల వివరణతో కూడి లేఖ ఇచ్చినట్లు తెలిసింది. అయితే జిఆర్ఎంబి సెక్రటరీని తొలగించాలని సిడబ్యుసికి ఇఎన్‌సి అనిల్‌కుమార్ లేఖరాయడంతో ప్రాధాన్యత ఏర్పడింది. జిఆర్ఎంబిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధకేడర్‌లో నీటిపారుదలశాఖ ఉద్యోగులు డిప్యూటేషన్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇక్కడి ఉద్యోగులను బాడీషేమింగ్ చేస్తూ ఆయన వ్యాఖ్యలుచేయడం పరిపాటైందని మహిళా ఉద్యోగులు లేఖలోఫిర్యాదు చేశారు. న్యూఢిల్లీకి బదిలీపై వెళ్తుతున్న ఓ మహిళా ఉద్యోగిని వీడ్కోలు సమావేశంలో శరీ రాకృతిపై కూడా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా కొంత మంది ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో ఇంజనీర్‌ను ఫ్యూన్‌కంటే అధ్వాన్నంగా వ్యవహరిస్తావని అన్నారని ఉద్యోగులు ఆయ న గతంలో చేసిన వ్యాఖ్యలను నెమరేసుకొంటూ వివరించారు. ఎపి,తెలంగాణకు చెందిన ఉద్యోగులు ఈ నెల 18న అసభ్య పదజాలలతో నిందిస్తున్నారని మెంబర్ సెక్రటరీపై ఫిర్యాదు చేశారు. బోర్డులో రాష్ట్రం తరుపున పనిచే ఉద్యోగులు గౌరవంగా వేధింపులు లేకుండా పనిచేసే వాతావర్ణంకల్పించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మెంబర్‌సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని జలసౌధలోని ఇంజనీర్లు, మినిస్టీరియల్‌స్టాఫ్ కూడా డిమాండ్‌చేశారు.

# మద్యం మత్తులో అదేపనిగా డయల్ 100కు ఫోన్!

## మందుబాబుకు నాలుగు రోజుల జైలుశిక్ష

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** డయల్ 100.. ఆపదలో వున్న వారిని ఆదుకునేందుకు ఇది ఎంతగా ఉపయోగపడుతుందో తెలిసిందే. కొందరు దీని ని దుర్వినియోగం చేస్తుండడం విదితమే. ఇలాంటి ఘటన నిజామాబాద్ లోని ఆర్మూర్‌లో వెలుగుచూసింది. మద్యంమత్తులో పదేపదే డయల్ 100కు ఫోన్‌చేసి అక్కడి సిబ్బందిని వేధించిన మందుబాబును పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచగా ఇతగాడి విపరీత ధోరణికి ఆగ్రహం చెందిన జడ్జి నాలుగురోజుల జైలుశిక్ష విధించారు. నిజామాబాద్ జిల్లాలోని వేల్పూరు మండలం పచ్చలనడుకుడకు చెందిన పులి సచిన్ (37) సోమవారం రాత్రి చిత్తుగా మద్యం తాగి రాత్రి 10.30 గంటలకు డయల్ 100కు ఏడుసార్లు ఫోన్‌చేసి వివరాలు అడగ్గానే వెంటనే కట్ చేశాడు. సచిన్ ఆచూకీ తెలుసుకుని మంగళ వారం ఉదయం పోలీసులు అరెస్టుచేసి ఆర్మూర్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా సచిన్‌కు న్యాయమూర్తి నాలుగు రోజుల జైలుశిక్ష విధించారు. సచిన్‌ను నేరుగా జిల్లా జైలుకు తరలించారు.

# గోదాములపై సోలార్ ప్యానెళ్లు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవసరమైన చోట గోదాములపై సౌర విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటుకై తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు.



హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 83,075 టన్నుల సోయాబీన్, 990 టన్నులు పెసళ్లను రైతుల నుండి సేకరించడం జరిగిందని వివరించారు. అలాగే ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా రాష్ట్రములో కందుల కొనుగోలు చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. మార్క్‌ఫెడ్ వారు వివిధ జిల్లాలలో 76 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించి, ప్రస్తుతం 21 కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, మద్దతు ధర రూ.7,550 కి తమ కందిపంటను అమ్ముకోవాలని కోరారు. ఇక మార్క్ ఫెడ్ ద్వారా 79,000 టన్నుల సామార్థంతో గోదాముల నిర్మాణము జరిగిందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఆగ్రోస్, రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువుల సరఫరా నిరంతరంగా జరుగుతుందన్నారు. అలాగే ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అదేశించారు. డిమాండుకు అనుగుణంగా ఎరువుల నిల్వలు ఉన్నాయని, పంపిణీలో జాగ్రత్త వహించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు వాటి నిరర్థక ఆస్తులను వినియోగంలోకి తెచ్చేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి సమర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సెక్రటరి రఘునందన్ రావు, సంచాలకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

# అదనపు ఎస్పీ తిరుపతన్న చంచల్‌గూడ జైలు నుంచి విడుదల

**హైదరాబాద్, (సైదాబాద్) జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా అరెస్టయి పది నెలల పాటు చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న అదనపు ఎస్పీ తిరుపతన్న మంగళవారం సాయంత్రం విడుదలయ్యారు. సోమవారం నాడు తిరుపతన్నకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. దీనికి సంబంధించిన వ్యవహారాలు సోమవారం సాయంత్రం ఢిల్లీలో పూర్తవగా బెయిల్ పత్రాలు మంగళవారం మధ్యాహ్నం చంచల్‌గూడ జైలు అధికారులకు అందాయి. దీని తరువాత నిబంధనల మేరకు విడుదల చేసే రిమాండు ఖైదీలకు జైలు అధికారులు చేసే సూచనల తరువాత సాయం త్రం 6.45 గంటల సమయంలో తిరుపతన్నను విడుదల చేశారు.

కాగా జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత తిరుపతన్న తన కుటుంబ సభ్యులను హత్తుకుని బావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం వారితో కలిసి కారులో వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడేందుకు మీడియా ప్రయత్నించగా అందుకు నిరాకరించారు.

# మాజీమంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ నేత హరీష్ రావుకు హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీష్ రావును ఫిబ్రవరి ఐదవ తేదీ వరకు అరెస్టు చేయ రాదని హైకోర్టు మంగళవారం పోలీ సులను ఆదేశించింది. ఈ కేసుపై ఇదివరకు ఇచ్చిన స్టేపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అటు హరీష్ రావు తరపు న్యాయవాదులు ఇ టు పోలీసుల తరపు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడ ం తెలిసిందే. ఇదే సమయంలో హరీష్ రావును అరెస్టు చేయాలని ఆయనపై ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్ కోరారు. ఈ కేసులో ఎ1గా హరీష్ రావు ఎ2గా టాస్క్‌ఫో ర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు నిందితులుగా వున్నారు. దీనిపై ఇప్పటికే ఇచ్చిన స్టేను హైకోర్టు మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి ఐదవ తేదీన ఈ కేసుపై తన వా దనలు వినిపిస్తానని పిపి హైకోర్టుకు వెల్లడించడంతో అప్పటి వరకు హరీష్ రావును అరెస్టు చేయరాదని పేర్కొన్న హైకోర్టు దీనిపై విచారణను అదే రోజుకు వాయిదా వేసింది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII

**(Declaration) రూఢీ ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/1164/2024 తేది: 16.12.2024
Gaz. No. 54/2024

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని పెనిమిల్ల గ్రామము వద్ద ప్యాకేజీ నెం.30 ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డి12ఎల్ మైనర్ 7ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.5.32 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డి12ఎల్ మైనర్ 7ఆర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కావున ఎ॥లు 5.32 గుం॥ భూమి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డి12ఎల్ మైనర్ 7ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయుడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : పెనిమిల్ల మండలం : ఉప్పునుంతల జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణము వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 799 | పట్టా | మెట్ట | 0.29 | చెట్టిదార తండ్రి:కృష్ణారెడ్డి(0.29) యం.అరవింద్‌రెడ్డి తండ్రి: కృష్ణారెడ్డి యం.విక్రమ్‌రెడ్డి తండ్రి:కృష్ణారెడ్డి | 798 | 800 | 11 | 793 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 791 | పట్టా | మెట్ట | 0.12 | పద్మ భర్త:సాయిరాం (0.12) బి.సకుబాయి [illegible] | 799 | 789 | 800 | 792 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 800 | పట్టా | మెట్ట | 1.05 | పద్మ భర్త:సాయిరాం (0.15) [illegible] | 799 | 788 | [illegible] | 791 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | [illegible] | [illegible] | [illegible] | 0.04 | [illegible] | | | | | | | | |
| 5 | 01 | పట్టా | మెట్ట | 1.02 | [illegible] | 11 | 2 | 3 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 03 | పట్టా | మెట్ట | 0.07 | కృష్ణారెడ్డి తండ్రి: (0.03½) సత్యనారాయణ తండ్రి:(0.3½) మిద్దె రాములు తండ్రి:ఐస్వయ్య జి.మల్లయ్య తండ్రి: | 10 | 2 | 4 | 1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 11 | పట్టా | మెట్ట | 0.03 | శ్రీనివాస్‌రెడ్డి తండ్రి: (0.03) యం.అరవింద్ రెడ్డి [illegible] | 13 | 1 | 10 | రోడ్ | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 10 | పట్టా | మెట్ట | 1.34 | [illegible] | 52 | 3 | 9 | 11 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 09 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] యం.రేవతి భర్త:వెంకటరెడ్డి కె.యామిని భర్త:వెంకటస్వామి కె.కృష్ణ తండ్రి:భీమయ్య యం.సబిత భర్త:వెంకటరెడ్డి యం.మల్లారెడ్డి తండ్రి:శ్రీశైలారెడ్డి యం.దేవేందర్‌రెడ్డి తండ్రి: శ్రీశైలారెడ్డి యం.ముత్యాలు తండ్రి:సుంకయ్య పి.రాజు తండ్రి: యల్లయ్య | 53 | 8 | 7 | 10 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 5.32 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 632/LA/PP/Advt/Pub/2024-25



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII

**(Declaration) రూఢీ ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/1162/2024 తేది: 02.09.2024
Gaz. No. 53/2024

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని పెనిమిల్ల గ్రామము వద్ద ప్యాకేజీ నెం.30 ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డిస్ట్రిబ్యూటరీ డి14 మైనర్ 11 ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.11.03 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డిస్ట్రిబ్యూటరీ డి14 మైనర్ 11ఆర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కావున ఎ॥లు 11.03 గుం॥ భూమి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డిస్ట్రిబ్యూటరీ డి14 మైనర్ 11ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయుడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : పెనిమిల్ల మండలం : ఉప్పునుంతల జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నెం./ఎస్.డి.నెం. | పట్టా/ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణము వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 85/1 | లావూణి పట్టా | మెట్ట | 7.35 | నర్సింహ్మాగౌడ్ తండ్రి(0.25) నిరంజన్ తండ్రి (0.04) సాలి భర్త (0.20) పాణి భర్త (0.02) రామాచారి తండ్రి (0.14) [illegible] | 74 | 138 | 87 | 210 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 90 | పట్టా | మెట్ట | 0.35 | [illegible] | 87 | 91 | 89 | 85 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 91 | పట్టా | మెట్ట | 2.13 | [illegible] | 90 | VB | 89 | 124 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 11.03 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 628/LA/PP/Advt/Pub/2024-25


# హుస్సేన్‌సాగర్ అగ్నిప్రమాద ఘటనలో ఇద్దరు మృతి

## కాలిన తీవ్రగాయాలతో ఒకరు..

## గల్లంతైన ఇంజినీరింగ్ విద్యార్థి మృతదేహం లభ్యం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హుస్సే న్‌సాగర్ అగ్నిప్రమాద ఘటనలో ఇద్దరు మృతి చెందారు. తీవ్ర కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోగా, హుస్సే న్‌సాగర్‌లో గల్లంతైన ఇంజి నీరింగ్ విద్యార్థి సిల్వేరు అజయ్(21) మృతదేహం లభ్యమైంది. ఆదివారం రాత్రి హుస్సే న్‌సాగర్‌లో బాణసంచా కాల్చేటప్పుడు చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో అజయ్ ఆచూకీ దొరకలేదు. గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో అజయ్ బీటెక్ చివరి సంవత్సరం చదువుత న్నాడు. అక్కడే చదుకునే సాయి సందీప్, రాఘవేంద్ర అతడి మిత్రులు. రాఘవేంద్ర గతంలో టపాసులు కొనుగోలు చేసినప్పుడు మణికంఠ అనే వ్యాపారికి డబ్బులు ఇవ్వలేదు. ఆ సొమ్ము ఇచ్చేందుకు మణికంఠకు ఫోన్ చేయగా, ఆయన భారత్‌మాతకు మహాహారతి కార్యక్రమంలో బాణసంచా కాల్చేందుకు హుస్సేన్‌సాగర్ వచ్చినట్లు చెప్పారు. దాంతో అజయ్‌కి చెందిన బైక్‌పై ముగ్గురూ అక్కడికి వెళ్లారు. డబ్బులు ఇచ్చి మణికంఠతోఓ పాటు సాగర్‌లోకి వెళ్లారు.



అజయ్



గణపతి

బాణసంచా కాలుస్తున్న సమయంలో ప్రమాదం జరిగి బోటులో ఉన్న అందరూ చెల్లా చెదురయ్యారు. గాయపడిన సాయి సందీప్, రాఘవేంద్ర అర్ధరాత్రి 2 గంటల సమయంలో గాంధీ ఆసుపత్రిలో కలుసుకున్నారు. అజయ్ జాడ తెలియకపోవడంతో పోలీసులు, తల్లిదండ్రులు జానకిరామ్, నాగలక్ష్మికి చెప్పగా, వారు రాత్రి 3.30 గంటలకు సచివాలయ (లేక్) పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం రంగంలోకి దిగిన పోలీసులు, డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది ఏడు బోట్లపై సాగర్ నీటిలో గాలింపు చేపట్టారు. 45 గంటల పాటు గాలింపు చేపట్టి మంగళవారం సాయంత్రం ట్యాంక్‌బండ్ సమీపంలో అజయ్ మృతదేహాన్ని గుర్తించారు. బాణసంచా పేలుస్తుండగా జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గణపతి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. 80శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ గణపతి మంగళవారం మృతిచెందాడు. మృతుడు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.

నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతమాతకు మహా హారతి కార్యక్రమం అనంతరం జరిగిన బాణసంచా పేల్చడంలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆదివారం రాత్రి హుస్సేన్ సాగర్లో బాణసంచా పేల్చేందుకు రెండు బోట్లలో బాణసంచా సామగ్రిని తీసుకెళ్లారు. టపాసులు పేల్చడం క్రమంలో, నిప్పు రవ్వలు తిరిగి అదే బోట్లపై పడటంతో, బోట్లలోని బాణసంచా పేలిపోయి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో రెండు బోట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బోట్లలో మొత్తం ఏడుగురు ఉన్నారు. ఈ ప్రమాదంలో గణపతి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన అనంతరం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఈత రాని అజయ్ హుస్సే న్‌సాగర్‌లో పడి..శవమై తేలాడు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

# శ్రద్ధావాకర్‌ను మించిన మీర్‌పేట్ మహిళ హత్య ఉదంతం

## తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన నరరూప రాక్షసుడు గురుమూర్తి కిరాతకం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో 2022 మే నెలలో జరిగిన శ్రద్ధావాకర్ అనే యువతి హత్యోదంతం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలన ం రేపింది. ఆ తరువాత అటువంటి కిరాతక హత్యలు కొన్ని వెలుగు చూశాయి. కానీ వీటన్నింటికంటే ఘోరమైన హత్య శివార్లలోని మీర్‌పేట్‌లో జరిగింది. వెంకట మాధవి అనే 35 ఏళ్ల మహిళను ఆమె భర్త గురుమూర్తి హత్య చేయడంతో పాటు శవాన్ని ముక్కలుగా చేసి వాటిని వేడినీళ్లలో ఉడికించి, ఆనక స్టవ్‌పై మాడిపోయేలా చేసి, ఆ తరువాత మాడిన మాంసాన్ని పౌడర్‌గా మార్చి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా దీనిని సమీపంలోని చెరువులో పడవేశాడు.

వారం రోజులుగా అనేక మలు పులు తిరుగుతున్న వెంకటమాధవి హత్యపై చివరకు మంగళవారం మిస్టరీ వీడింది. దేశంలో తొలిసారిగా ఒక హత్య కేసులో శవం ఆనవాళ్లు కూడా లేకుండా చేసిన ఘటన ఇదేనని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో గురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా ఇటువంటి ఘటనలు మనిషిలోని క్రూరత్వాన్ని, భయంకరమైన నేర స్వభావాన్ని, రాక్షసత్వాన్ని బయటపెట్టడం వంటిదని మానసిక నిపుణులు అంటున్నారు.

ఢిల్లీలో 2022 మే నెలలో వెలుగుచూసిన శ్రద్ధావాకర్ హత్యోదంతం ఎంత సంచలనం రేపిందో తెలిసిందే. ఆ యువతి ప్రియుడు ఆమెతో సహ జీవనం చేస్తున్న అఫ్తాబ్ అమీన్ పునావాల ఈ దారుణానికి పాల్పడి పోలీసులకు దొరికిపోయాడు. శ్రద్ధావాకర్ శవాన్ని 35 ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో దాచివుంచి కొన్ని రోజుల పాటు వా టిని కొద్దికొద్దిగా దూరంగా గల అటవీ ప్రాంతంలో పడవేసిన పూనావాలా ఇందులో తనకేమి తెలియదని బుకాయించి చివరకు నేరాన్ని అంగీకరించి అరెస్టయ్యాడు.

ఈ హత్య తరువాత దేశ వ్యాప్తంగా ఇటువంటివి అనేకం జరగడం ఆయా ప్రాంతాల పోలీసులకు సవాల్‌గా మారాయి. ఇటు వంటి ఘటన తెలంగాణలోనూ వెలుగు చూశాయి. ఇందులో మొదటిది 2023 ఫిబ్రవరి నెలలో శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ ఈ ఘటన జరిగింది. నేనావత్ నవీన్ అనే బిటెక్ విద్యార్థినిని అతని స్నేహి తుడు బిటెక్ విద్యార్థి అయిన హరిహరకృష్ణ ఒక అమ్మాయి విషయంలో తగాదా పడి దారుణంగా చంపాడు. హరిహరకృష్ణ ప్రేమించిన యువతిని నవీన్ కూడా ఇష్టప డడంతో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. దీంతో హరిహరకృష్ణ నవీన్‌ను పార్టీ చేసుకుందామని పిలిచి గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం అతని గుండె, మర్మా ంగాలు, తల, చేతివేళ్లను కత్తితో వేరుచేశాడు. దీని తరువాత వీటిని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి తన ప్రేయసి ఫోన్‌లో పంపాడు. ఈ క్రూరమైన హత్య సంచలపం రేపిం ది. అతను మొదటిసారిగా హత్యకు పాల్పడగా హత్య తరువాత శరీర భాగాలను పలుచోట్ల పడవేసి వాటి వద్ద కొన్ని గంటల పాటు గడిపాడు కాగా నవీన్‌ను హత్య చేసిన మూడు రోజుల తరువాత అతను పోలీసులకు లొంగిపోయాడు. ఈ హత్య ఇలావుంటే ఎపిలోని పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఇటువంటి ఘోరం ఒకటి వెలుగు చూసింది. కోటేశ్వరరావు అనే వ్యక్తిపై పాతకక్షల కారణంగా అదే ప్రాంతానికి చెందిన సైదులు అనే వ్యక్తి తన కుమారుడితో కలిసి వెనుక నుంచి ఇనుపరాడ్లలో తలపై మోది హత్య చేశాడు. అనంతరం కోటేశ్వరరావు శవాన్ని గొడ్డలితో 16 ముక్కలుగా చేసి తమ పొలంలోనే కుప్పగాపోసి, వాటిపై కట్టెలు పేర్చి పెట్రోల్ పోసి దహనం చేశారు. కోటేశ్వరరావు కోసం అతని కుటుంబం ఆరాతీయగా సైదులు పొలంలో మంటలు చూసి అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ దారుణం వెలుగు చూసింది. ఈ కేసులో పోలీసులు అందరిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని తరువాత నగర శివార్లలోని బాలాపూర్‌లో ఇదే తరహాలో మరో దారుణ హత్య వెలుగు చూసింది. స్థానిక ఉస్మాన్‌నగర్ ప్రాంతానికి చెందిన ఫైజల్ (23) అనే యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు.

అతని తల్లిదం డ్రులు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలించసాగారు. పోలీసులు ఓవైపు ఫైజల్ కోసం గాలిస్తుండగానే అతని శవం ఉస్మాన్ నగర్‌కు సమీపంలోని మినార్ కాలనీ సమీపంలో తలలేని మొండెంగా కనిపించింది. ఫైజల్‌ను అతని స్నేహితుడితో పాటు మరికొందరు హత్య చేసినట్లుగా నిర్ధారణ అవడంతో అందరిని అరెస్టు చేశారు.

ఇక తాజా విషయానికి వస్తే మీర్‌పేట్ పరిధిలో గురుమూర్తి అనే మాజీ సైనికుడు తన భార్య వెంకట మాధవిని దారుణంగా హ త్యచేసి శవాన్ని ముక్కలు చేసి, వాటిని వేడినీళ్ల బకెట్‌లో ఉడికించి ఆ తరువాత స్టవ్‌పై మాడిపోయేలా చేశాడు. ఆ తరువాత మాడిపోయిన మాంసం ముద్దలను పౌడ ర్‌గా మార్చి దానిని చెరువులో పడవేశాడు. ఈ తతంగం అంతా కొన్ని గంటల వ్యవధిలోనే అతను పూర్తి చేయడం పోలీసులను సైతం ఆశ్చర్య పరిచింది. హత్య కేసు లో శవం దొరకకుండా చేయడం కోసం గురుమూర్తి వ్యవహరించిన తీరు పోలీసులను షాక్‌కు గురిచేసింది. చివరకు సాంకేతిక అంశాలతో విచారణ చేసిన పోలీసులు ని ందితుడిని పక్కా ఆధారాలతో అరెస్టు చేశారు. ఈ ఆధారాలతోనే నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.

### ఈ తరహా ఘటనలు సమాజానికి చేటు తెస్తాయి : మానసిక నిపుణులు

కాగా శ్రద్ధావాకర్ హత్యోదంతం తరువాత తెలుగు రాష్ట్రాలో వెలుగుచూసిన ఈ తరహా ఘటనలు సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని మానసిక నిపుణులు అంటున్నారు. ఈ తరహా ఘటనలు మనిషిలోని రాక్షసత్వానికి పరాకాష్టగా వారు చెబుతున్నారు. ఈ తరహా ఘటనలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని నిపుణులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రజాప్రభుత్వం ఘనత

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా దేశంలో ఎక్కడలేని విధంగా 12 వేల రూపాయలు ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మిద్దెల జితేందర్ మాట్లాడుతూ ప్రజాధనాన్ని బడా బాబులకు దోచిపెట్టిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిది ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి కుంగ దిసినారని విమర్శించారు. పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన దోపిడిని అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని అందుకే ఏది పడితే అది మాట్లాడుతున్నారని భాష్యం చెప్పారు. ప్రజల దగ్గరికి మీరు ఒక్కరోజు కూడా వెళ్లలేదని పదేళ్లలో ఎక్కడైనా గ్రామసభ నిర్వహించాం అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతి నుంచి నాలుగు సంక్షేమ పథకాలు అమలు మొదలైందని ఆయన అన్నారు. మీ ప్రభుత్వం లాగా పథకాలను రహస్యంగా లబ్ధిదారులను ఎంపిక చేయలేదు అని ఆయన అన్నారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని తెలిపారు. ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసిందని ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 తేదీన అన్ని పథకాలు అమలు చేసి చూపించిందని తెలిపారు. తొలిసారి పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తుంటే కూడా కడుపు మండుతుందని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూములు కట్టిస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మోసం చేసింది ఎవరు అని ఆయన అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తుంటే కడుపు మంట మండుతుందని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఒక్క యేడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు.



# అర్బన్ నక్సలైట్ల భావజాలమున్న వ్యక్తుల చేతిలో రేవంత్‌రెడ్డి బందీ

## బిజెపి అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్బన్ నక్సలైట్ల భావజాలం కలిగిన వ్యక్తుల చేతిలో బంధీగా ఉండి, ఆ భావజాలంతో ఉన్న వ్యక్తులను సంతృప్తిపర్చడం కోసం జపం చేస్తూ అనసవర రాద్ధాంతాన్ని తెరమీదికి తీసుకొచ్చారని బిజెపి అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పద్మ అవార్డుల విషయమై ఒక రాద్ధాంతం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము సిఫార్సు చేసిన వ్యక్తులకు పద్మ అవార్డులు ఇవ్వలేదని, ఇది తెలం గాణ పట్ల వివక్ష అనే ఆరోపణలు చేస్తోంది. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ లేఖ రాస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటనలు చేశార న్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ప్రశ్నలకు, ప్రేలాపనలకు.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమాధానం ఇచ్చారన్నారు.

**మందకృష్ణ మాదిగకు గద్దర్‌కు పోలిక సరికాదు: కొప్పు బాషా**

పద్మ అవార్డుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అనవసరం రాద్ధాంతం చేస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా అన్నారు. మందకృష్ణ మాదిగకు పద్మ అవార్డు ఇచ్చి, గద్దర్‌కు ఎందుకు ఇవ్వలేదంటూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగకు, గద్దర్‌కు పోలిక సరికాదు అన్నారు. ప్రజాస్వామ్యదేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నమ్మని వ్యక్తి గద్దర్, ఆయన జీవితంలో ఎప్పుడూ ఓటు వేయలేదన్నారు. దేశంలో రాజ్యాధికారం తుపాకీ ద్వారానే వస్తుందని, బ్యాలెట్ ద్వారా రాదని చెప్పిన వ్యక్తి గద్దర్ అన్నారు. అనేక సంవత్సరాలుగా దళితుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న వ్యక్తి మందకృష్ణ మాదిగను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసింది.

# కృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్చుకోవడం లేదు

## బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమరెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్చుకోవడం లేదని అధికార ప్రతినిధి రాణిరుద్రమ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనవరి 26న రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలు తిరగబడతారని, ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికి పద్మ అవార్డుల అంశాన్ని కాంగ్రెస్ నాయకులు తెరమీదకి తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లను కేంద్రం పరిగణలోకి తీసుకోలేదని చెప్తున్నారు. కేంద్రమంత్రి బండిసంజయ్ వారు మాట్లాడిన మాటలకు వివరణ ఇచ్చారని తెలిపారు.




# అత్యాధునిక ప్రయోగశాలలతో ప్రామాణీకరణ

## బిఐఎస్ డిజి ప్రమోద్‌కుమార్ తివారీ

## బిఐఎస్ వస్త్ర ప్రయోగశాల ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** భారతీయ ప్రమాణాల రూపకల్పన, నాణ్యత నిర్ధారణలో కీలకపాత్ర పోషిస్తున్న బిఐఎస్, అత్యాధునిక పరీక్షా కేంద్రాల పెంపుతో మరింత పటిష్టమవుతోందని బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారీ తెలిపారు. మౌలాలిలోని బిఐఎస్ హైదారాబాద్ శాఖ కార్యాలయంలో వస్త్ర ఉత్పత్తులు, బంగారు ఆభరణాల పరీక్షా కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాణ్యమైన వస్తువులను వినియోగదారులకు చేర్చేందుకు, అన్నీ ఉత్పత్తులు ప్రమాణాలకు అనుగుణంగా రూపుదిద్దుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే 750కి పైగా వస్తువులు తప్పనిసరి ప్రమాణాలు అమలు జాబితాలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రతి వస్తువునూ ఇందులో చేర్చి ప్రమాణాలు పక్కగా అమలు అయ్యేందుకు చూస్తామన్నారు. వినియోగదారులను అప్రమత్తం చేసేందుకు దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. డిజిటల్ వేదికలపై ప్రమాణాలకు సంబంధించిన అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఐఎస్ ప్రయోగశాల డిడిజి నిషాద్, దక్షిణ విభాగం డిడిజి మీనాక్షి, హైదారాబాద్ శాఖ డైరెక్టర్ పివి శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రైతుభరోసా కల్పిస్తాం

## మతాలు, కులాల చిచ్చుపెడుతోన్న బిజెపి

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరబాద్, జనవరి 28, ప్రభతవార్త:** మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్గొండను బంగారు కొండగా తీర్చిదిద్దుతున్నారని కేటీఆర్ అబద్ధాలు ప్రచారంచేస్తే గ్రామాల్లో తిరగనివ్వం, రాళ్లతో కొడతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సిఎల్‌పిలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్గొండ లో కామెడీ షో చేసి వచ్చాడని ఎద్దేవా చేశారు. నల్గొండ లో కేటీఆర్ రైతు ధర్నా అట్టర్ ఫ్లాప్ అయింది అని ప్రకటించారు. రైతుల నుంచి కనీస మద్దతు రాలేదని ఆయన వివరించారు. చివరకు పార్టీ కేడర్ కూడా కేటీఆర్ ను లైట్ తీసుకున్నారని అపహాస్యం చేశారు. వ్యక్తిగతం గా షో చేయడం కోసమే కేటీఆర్ రైతు ధర్నాల పేరుతో హడావిడి చేస్తున్నాడుని అన్నారు. రైతులపైన కేటీఆర్ మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ , ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ ప్రభుత్వానిదిఅనిఆయనతెలిపారు. రైతు భరోసా సాయాన్ని యేడాది కి 10 వేల నుంచి 12 వేలకు పెంచాం అని తెలిపారు. రైతు భరోసా సాయం రైతు ఖాతాల్లో పడుతోందని అన్నారు. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసిందనిచెప్పారు మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది.

మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలో భూమికి రైతు భరోసా చెల్లించామని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొదటి రోజు దాదాపుగా 100 కోట్ల గా పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు 18,180 వ్యవసాయ కూలీలకు మొదటి రోజు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 10.91 కోట్లు విడుదల చేశామని చెప్పారు కేటీఆర్ కళ్లకు ఇవేమీ కనిపించడం లేదని అర్హులైన ప్రతి రైతులకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశామని అన్నారు. విడతల వారీగా రైతులందరి ఖాతాల్లో నిధులు జమ చేస్తాం..దాదాపు 8 వేల కోట్ల పైగా ఇందు కోసం కేటాయించాం.

ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను మా ముఖ్యమంత్రి ప్రారంభించడంతో కేటీఆర్‌కు మైండ్ దొబ్బంది.. సీఎం రేవంత్ రెడ్డి పాలన ను ఓర్వలేక కేటీఆర్ చిల్లర మల్లర ధర్నాలు చేస్తున్నారని బీర్ల ఐలయ్య ఆరోపించారుఎన్నికల కోసం హామీలు ఇచ్చే అలవాటు మా కాంగ్రెస్ కు లేదు. ఎన్నికల్లో గెలిచిన రెండో రోజు నుంచే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. ఇతర హామీలను నేరవేర్చాం. 10 యేళ్లు నల్గొండ జిల్లా ను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. జిల్లాలో ఉదయ సముద్రం, ఎస్ ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టు లను కేసీఆర్ ప్రభుత్వం గాలికి వదిలేసింది.. మా మంత్రులపైన మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదు..నల్గొండ జిల్లా నుంచే బీఆర్ఎస్ పతనం మొదలువుతుందని హెచ్చరించారు. గద్దర్ పైన బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బీజేపీ మతతత్వ పార్టీ మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గద్దర్‌ను ప్రధాని ప్రశంసించారు.. బండి సంజయ్ మరవొద్దు

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గద్దర్‌ను ప్రశంసిం చారని, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆ విష యాన్ని మరవొద్దని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ మంగళవారం అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. ఉనికి కోసం బండి సంజయ్ దిగజారి మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. లెఫ్ట్ భావజాలం గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు.

గద్దర్ త్యాగం మర్చిపోయి కించపరిచే విధంగా మాట్లాడారని ఆయన ఆవేదన చెందారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిస్థాయికి తగ్గట్టు మాట్లాడాలని హితవు చెప్పారు. పద్మ అవార్డులకు కూడా పార్టీ రంగును పులువుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ వల్ల వాటి విలువ కూడా తగ్గుతుందన్నారు. గద్దర్ పాడిన పాటతో తెలంగాణ వచ్చిందని ఆయన తెలిపారు.

**బండి సంజయ్ తెలంగాణ ప్రజలకు, గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్**

కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రజాయుద్ధ నౌక తాడిత, పీడిత ప్రజల ప్రశ్నించే గొంతుక గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని వారి కుటంబసభ్యులకు, తెలంగాణ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎఐసిసి జాతీయ ఒబిసి కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో మంగళవారం మాట్లాడుతూ గద్దర్‌ను అవమానించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను తక్షణమే మంత్రివర్గం నుండి తప్పించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తిచేశారు.

# హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లో అనుమానితుడి అరెస్ట్

## నాలుగున్నర లక్షల విలువైన 56 గ్రా. బంగారు ఆభరణాలు స్వాధీనం

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 28, ప్రభాతవార్త :** ఆర్‌పిఎస్ హైదరాబాద్ పోలీసులు మంగళవారం ఉదయం 9గంటలకు హైదరాబాద్ (నాంపల్లి) రైల్వేస్టేషన్‌లో నిర్వహిస్తున్న సాధారణ తనిఖీలో ఒక అనుమానిత వ్యక్తిని పరిశీలించి 4లక్షల 50వేల రూపాయల విలువైన 56 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఐఆర్పీ హైదరాబాద్ బి.ప్రవీణ్‌కుమార్, తన సిబ్బంది ఆర్‌హెచ్‌సిలు నర్సింగ్ రాథోడ్, జి.సాయి కుమార్, ఆర్‌పిసీలు షకీల్‌పాషా, ఇస్మా యిల్ ప్రఫీలతో కలిసి హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌లోని ఫ్లాట్‌ఫామ్ 4 వద్ద ల్యాప్‌టాప్ బ్యాగ్‌తో అనుమానాస్పద స్థితితో తిరుగుతున్న 21 సంవత్సరాల వయస్సు గల ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద సోఫా మరమ్మతు కార్మికుడు, బడాబౌలీ, ఖైరతాబాద్ నివాసి మొహమ్మద్ అజియాజ్ ఘోరీ కుమారుడు అలియాస్ మొహమ్మద్ యూసుఫ్ ఘోరీని తనిఖీచేసా ఒప్పో మొబైల్ ఫోన్; 16 గ్రాముల బంగారు పొట్టి నెక్లెస్; 10 గ్రాముల బంగారు పొట్టి నల్లపూసల గొలుసు; 16 గ్రాముల ఒక బంగారు గాజు; 6 గ్రాముల బంగారు చెవిపోగులు; 8 గ్రాముల బంగారు బాబా లాకెట్ మొత్తం 56 గ్రాముల 4లక్షల50వేల విలువగల బంగారాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు విచారణలో తాను స్వచ్ఛందంగా ఈ నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని చెప్పారు. ఐఆర్‌పి హైదరాబాద్ బి.ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి ఐపిఎస్ చందనదీప్తి, పోలీస్ సూపరింటెండెంట్, సికిందరాబాద్ రైల్వేస్; ఎస్.ఎన్. జావీద్ డిఎస్ఆర్‌పి సికిందరాబాద్ అర్బన్ పర్యవేక్షణలో నిందితుడిని అరెస్టు చేశారు. ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రైల్వేస్ కె.రమేష్‌నాయుడు, రోడ్‌సేఫ్టీ, టీజీ, హైదరాబాద్ అధికారులు, సిబ్బందిని అభినందించి వారికి తగిన రివార్డులు అందజేయబడతాయని తెలిపారు.



నిందితుడు, స్వాధీనం చేసుకున్న నాలుగున్నర లక్షల విలువచేసే 56గ్రాముల బంగారు నగలతో ప్రవీణ్‌కుమార్ తదితర పోలీస్ అధికారులు

# పద్మ అవార్డుల ఎంపిక విధానంపై సిఎంకు అవగాహన లేదు

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పద్మ అవార్డుల ఎంపిక విధానంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల నుంచి అనేక రంగాల్లో విశేష సేవలందించిన వారికి పద్మ అవార్డులు దక్కడం గర్వకారణం. వారి కృషికి దేశం గౌరవం తెలియజేసిందని, పద్మ అవార్డులు పొందిన వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. కానీ పద్మఅవార్డులకు సంబంధించిన చర్చను మొదలుపెట్టిందే రేవంత్‌రెడ్డి అన్నారు. 2014కు ముందు అవార్డులు ముఖ్యంగా మంత్రుల సిఫార్సులపైనే ఆధారపడేవి. నరేంద్రమోడీ ప్రభుత్వం అవార్డులను ప్రజా అవార్డులుగా మార్చిందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అవార్డుల కోసం స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా ఎంపిక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. ఇప్పుడు అవార్డుల కోసం ఎవరి పేరునైనా ఎవ్వరైనా ప్రతిపాదించవచ్చు, తమను తాము కూడా అప్లై చేసుకోవచ్చు. ఇదంతా ఆన్‌లైన్‌లోనే ప్రతిపాదించాలి. నేను కూడా గత సెప్టెంబరులో పద్మఅవార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నాను. తాము చెప్తే అవార్డులు ఇవ్వలేదన్నట్లు రేవంత్‌రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నారని, ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లే అర్హులన్నట్లుగా మాట్లాడటం సరికాదు అన్నారు. మేం గద్దర్‌ను గౌరవిస్తాం. తిరుమలరావును గౌరవిస్తాం. మీరు కూడా అవార్డు లభించిన మందకృష్ణ మాదిగను గౌరవించే విజ్ఞత కలిగి ఉండాలన్నారు.

**అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిన పార్టీ కాంగ్రెస్: ఎస్.కుమార్**

ఎన్నికలలో అంబేద్కర్‌ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. పద్మ అవార్డుల విషయంలో బిజెపి నాయకులపై, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుల విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# స్మార్ట్ స్ట్రాటజీలు, ఆవిష్కరణలతో స్టార్టప్‌ల అభివృద్ధికి టిఎడ్జ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశంలోని ప్రముఖ స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్ దాని లీగల్ ఫైనాన్స్ బృందం మార్క్యూ ఇనిషియేటివ్ అయిన టిఎడ్జ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఫాస్ట్ ఫేసెడ్ ఇన్నోవేషన్ ఎకో సిస్టంలో వృద్ధి చెందడానికి అవసరమైన పోటీ తత్వాన్ని స్టార్టప్‌లకు అందించడం టిఎడ్జ్ లక్ష్యంగా పేర్కొన్నారు. చట్టపరమైన, ఆర్థిక, సేకరణ విషయాలపై సమగ్ర సలహాను అందించడం ద్వారా, స్టార్టప్ విజయానికి కీలకమైన పునాది స్తంభాలను బలోపేతం చేయడంపై టిఎడ్జ్ దృష్టి సారించిందన్నారు. ఇంటలెక్చువల్ ప్రోపర్టీ వ్యూహాలపై మెరుగైన దృష్టితో, ఆవిష్కరణలను రక్షించడానికి, స్థిరమైన వృద్ధిని నడిపించే వ్యూహాత్మక ఆస్తులుగా మార్చడానికి టిఎడ్జ్ రూపొందించబడిందన్నారు. టిఎడ్జ్ బ్యానర్ ప్రారంభ సెషన్ ఇంటలెక్చువల్ ప్రోపర్టీపై దృష్టి సారించింది. బలమైన ఐపి వ్యూహాలను అభివృద్ధి చేయడం, పేటెంట్ మరియు ట్రేడ్‌మార్క్ ప్రక్రియలను నావిగేట్ చేయడం మరియు యాజమాన్య ఆవిష్కరణలను రక్షించడంపై స్టార్టప్‌లకు కీలకంగా ఉండనుంది.

# కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బిసిలు రాజ్యాధికారం చేజిక్కించుకోవాలి

## మాజీ డిజిపి, బిఎస్పీ ఏపి కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** స్వతంత్ర భారత దేశ చరిత్రలో భారతరత్న బిరుదాంకితులు కర్పూరి ఠాకూర్ వంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదని, అసలు అంతటి ఉన్నతభావాలు, పోరాటపటిమ ఉన్న వ్యక్తి ఉండడం, కులాధిపత్య రాజకీయాల్లో పైకిరావడం ఆశ్చర్యమని ఆయన స్ఫూర్తితో తెలుగు రాష్ట్రాల్లో బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఏపీ కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డా. జుజ్జవరపు పూర్ణచందర్‌రావు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ టైమ్స్– బీసీ సమాజ్ సంయుక్తంగా నిర్వహించిన కర్పూరి ఠాకూర్ జయంతి, పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కర్పూరి ఠాకూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. కేవలం కొన్ని కులాల చేతిలో చిక్కిన అధికారాన్ని బీసీలకు ఇవ్వకుండా జరుగుతున్న కుట్రలపై బీసీ సమాజం మేలుకోవాలన్నారు. కేవలం కొన్నికొన్ని అవార్డులు మనకు ఇచ్చేసి అధికారం అగ్రకులాల చేతులో ఉంచుకునే పద్ధతి మారాలన్నారు. 'ఈ సందర్భంగా అగ్రకులాల పాలకులకు ఇదే హెచ్చరిక, అణగారిన కులాలకు అధికారం పంచండి, లేకపోతే వారి తిరుగుబాటు తట్టుకోలేరు.' అని పేర్కొన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే సవాలక్ష షరతులు పెట్టె సర్కారు అగ్రకులాలకు మాత్రం పది శాతం ఎంతో సులువుగా ఇచ్చేసారని మండిపడ్డారు. ఇటువంటి విధానాలు మారాలంటే బీసీలు అధికారం చేజిక్కించుకోవాలని రాజ్యాంగాన్ని కుళ్లబొడిచే శక్తులను అడ్డుకోవాలంటే బీసీల సంఖ్య అసెంబ్లీల్లో పెరగాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రెడ్డి, కమ్మ, వెలమలు వెనకుండి కుల రాజ్యాంగాలను నడుపుతున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ అధ్య క్షుడు సంగెం సూర్యారావు, పల్లె సత్యం వంశ రాజ్, అన్నవరపు బ్రహ్మయ్య, సత్యనారాయణ, సుబ్బయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కర్పూర్తి ఠాకూర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పూర్ణచందర్‌రావు, సంగెం సూర్యారావు, పల్లె సత్యం, బ్రహ్మయ్య తదితరులు

# ప్రధాని మోడీపై సిఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

## బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీని మహ్మద్ గజనీతో పోల్చుతూ అనుచితవ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ తెలిపారు. సిఎం వ్యాఖ్యలు హిందూ ధార్మి కతను అవమానించేలా ఉన్నాయని, రేవంత్‌రెడ్డి మాటలు దిగజారారిన రాజకీయాలకు, చౌకబారు మాటలకు నిదర్శనం. మహ్మద్ గజనీ దేశాన్ని దోచుకున్నాడు, హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మన సాంస్కృతిక వారసత్వాన్ని మట్టిలో కలిపాడు. అలాంటి దోపిడీదారుడితో ప్రధాని నరేంద్ర మోడీని పోల్చడం రేవంత్‌రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత దేశం తన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని తిరిగి చాటుకుంటుందన్నారు. సోమనాథ్ ఆలయం, కాశీవిశ్వనాథ్ కారిడార్, అయోధ్య రామమందిరం వంటి ఆలయాలను పునర్నిర్మించి హిందువుల మనోభావాలను గౌరవించేలా నరేంద్రమోడీ ప్రభుత్వం సాంస్కృతిక పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు కేటా యించి, హిందూ దేవాలయాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందన్నారు. మహ్మద్ గజినీ మన దేశంపై దాడి చేసి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయగా, ప్రధాని నరేంద్రమోడీ ధ్వంసమైన దేవాలయాలను పునరుద్ధరించి, హిందూ దార్మికతను, గౌరవాన్ని పెంచారు.

ఇది మకిలి పట్టిన చరిత్రను మార్చే ఉదాహరణ. రేవంత్‌రెడ్డి ఒక ముఖ్యమంత్రి అనే హోదాను కూడా మర్చి పోయి దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటు. దేశాభివృద్ధి కోసం విశ్వమానవతా స్ఫూర్తితో పనిచేస్తున్న ప్రధాని మోడీని మహ్మద్ గజినీతో పోల్చడం భారతీయ సంస్కృతిని అవమానించడం లాంటిదే. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు హిందూ సంస్కృతిని అవమానించేలా ఉన్నాయి. హిందూ ధార్మిక తను, మన సంప్రదాయాలను విమర్శించారు. ఇది హిందువుల మనోభా వాలను దెబ్బతీయడయే. గాంధీజీ పిలుపునిచ్చిన స్వదేశీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా విస్మరించిందన్నారు.

# డిఎస్సీతో పాటే మోడల్ స్కూళ్ల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

## డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ యేడాది కొత్తగా జారీ చేయనున్న డిఎస్‌సీ–2025తోపాటే మోడల్ స్కూళ్లలో పోస్టులకు కూడా నోటి ఫికేషన్‌ను విడుదల చేయాలని తెలంగాణ డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా, పాఠశాల విద్య డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి, అడిషనల్ డైరక్టర్ లింగయ్యకి విజ్ఞప్తి చేశారు. టెట్ ఫలితాలు వచ్చిన వెంటనే జాబ్ క్యాలండర్ ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్‌తోపాటు మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు కూడా నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. ఖాళీల సేకరణ జరుగుతుందని మోడల్ స్కూల్ నోటిఫికేషన్స్‌పై కసరత్తు జరుతుందని.. విద్యాశాఖ అదికారులు పేర్కొ న్నారని తెలిపారు. వర్గీకరణ అంశంపై నిర్ణయం కోసం చూస్తున్నామని ఫిబ్రవరి నుండి మే లోపు నోటిఫికేషన్స్‌పై నిర్ణయం ఉంటుందని అధికారులు తెలిపారని చెప్పారు.


సిఎం రేంత్‌రెడ్డిపై నార్సింగి పోలీసుకు ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

# సిఎం రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు

## ఆర్టికల్ 14 ప్రకారం విచారించాలని ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 28, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన తెలంగాణ అన్ని రంగాల్లో కుదేలైపోయిందని బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ తన అనుచరగణంతో కలిసి నార్సింగి పోలీసు స్టేషన్‌కు వచ్చారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు మరలిపోయేలా నిర్ణయాలు తీసుకున్న సిఎం రేవంత్‌రెడ్డిపై 316 సెక్షన్ కింద కేసుపెట్టి, విచారించాలని కోరుతూ నార్సింగి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై కోపంతో సిఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా–ఇ రేస్‌ను తెలంగాణలో నిర్వహించకుండా అడ్డుకున్నారని, ఫలితంగా వందలాదికోట్ల ఆదాయం, వేలాదిమంది యువకులు ఉపాధిని కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న పన్నులనుంచే కోట్లాది రూపాయలు రాష్ట్ర ఖజానాకు వస్తున్నాయని, ఈ డబ్బును దుబారాగా ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కైట్ ఫెస్టివల్ పేరుతో రాష్ట్ర ఖాజానాను ఇష్టానుసారంగా ఖర్చుచేసిన మీరు, రాష్ట్ర ఖాజానాకు ఆదాయాన్ని తీసుకువచ్చే ఫార్ములా–ఇ రేసును ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు. సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. సీఎం సోదరులు రాజ్యాంగేతర శక్తులుగా మారారని, గ్రీన్‌కార్పెట్ పరిచి కలెక్టర్లు ఆహ్వానించేలా చేస్తున్నారని దుయ్యబట్టారు. పొంగులేటి వెలిమలలో భూములు ఆక్రమిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్లను మంత్రి పొంగులేటి భార్య, కొడుకులకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

# ఫార్ములా-ఇ రేసుపై ఆర్ఎస్ ప్రవీణ్ అర్థరహత వ్యాఖ్యలు

## ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కేసీఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రం 50 యేళ్లు వెనక్కి పోయిందని ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ ఆరో పించారు. మంగళవారం సిఎల్‌పి కార్యాలయంలో మాట్లాడుతూ ఫార్ములా–ఇ రేస్ వ్యవహారంలో అవినీతిపైన ప్రాథమిక ఆధారాలున్నాయని ఏసీబీ, ఇడి తేల్చాయని ఆయన వివరించారు. ఫార్ములా ఇ రేస్ లో తెలంగాణ ఆదాయానికి సీఎం రేవంత్ రెడ్డి గండి కొట్టారని పిచ్చి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిచ్చి పిచ్చి గా మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. కేసీఆర్, కేటీఆర్ దగ్గర మార్కుల కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మతి తప్పి మాట్లాడుతున్నాడుని విమర్శించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి లో చూపించాలని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ నెత్తి పైన వెంట్రుకలే కాదు ఆయన తలలో మెదడు కూడా లేదని ఏద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రవీణ్ కుమార్ తాబేదారుగా తయారయ్యాడని అన్నారు. కేసీఆర్ ఇచ్చే నాలుగు పైసలకు కక్కుర్తి పడి మాట్లాడుతున్నాడని విమర్శించారు. 10 యేళ్లపాటు అవినీతి, అక్రమాలు చేసిన పార్టీకి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వత్తాసు పలకడం దారుణమని ఆయన తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి జీతగాడిలా మారిన ప్రవీణ్‌కుమార్‌పై ఇప్పటివరకు ఉన్న గౌరవం పోయిందని తెలిపారు. రాబందుల సమితిని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెనకేసుకు వస్తున్నాడని అన్నారు.




## జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న రాష్ట్ర క్రీడాకారులకు ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి మద్దతు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 28:** ఉత్తరాఖండ్‌లో 38వ జాతీయ క్రీడలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ఈ జాతీయ క్రీడల్లో తెలంగాణ తరఫున 23 క్రీడలకు సంబంధించిన 212 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. తెలంగాణ క్రీడాకారులు జాతీయ క్రీడల్లో పాల్గొని తెలంగాణ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. వారికి అండగా ఉండి మద్దతు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి,మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఉత్తరాఖండ్‌కు చేరుకున్నారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి తెలంగాణ సత్తా చాటాలని కోరారు.

## కొత్త పట్టాదార్‌లకూ రైతు భరోసా

### నగదు జమ కాకుంటే సంప్రదించాలి

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రైతు భరోసా విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలకు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో అర్హుల ఉండీ రైతు భరోసా నగదు జమకానట్లయితే వారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాల్సి ఉంటుంది. ఇక గత సంవత్సరం ఆఖరు వరకు భూములు కొనుగోలు చేసి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరికీ రైతు భరోసా కింద ఎకరానికి రూ. 6వేలు అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు జనవరి 1వ తేదీలోపు పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందినవారు దరఖాస్తు చేసుకునేందుకు వీలుకల్పించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 31వ తేదీవరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందినవారు రైతు భరోసా పథకానికి వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా ధరణి (భూభారతి)లో రిజిస్ట్రేషన్ రోజు ఇచ్చిన డ్రాఫ్ట్ పాస్ బుక్ కాపీని, పట్టాదారు బ్యాంక్ అకౌంట్ జిరాక్‌ను జతచేసి దరఖాస్తు చేసుకోవాలి. వ్యవసాయ భూముల డేటా వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద ఉండడంతో వారు దాన్ని సరిచూసు కుని రైతు భరోసాకు లింక్ చేస్తారు. అయితే కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల దరఖాస్తులకు చివరిగడువు తేదీని ప్రకటించలేదు. మరోపక్క నగదు జమకాని వారు ఏం చేయాలనేదానిపై వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టత నిస్తున్నారు. పంటలు సాగు చేస్తూ, రైతు భరోసా పథకానికి అర్హత కలిగి ఉన్నప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు జమ కాకుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని స్పష్టం చేస్తున్నారు. సాగు చేసిన పంట వివరాలు, భూ పట్టాదారు పాసు పుస్తకాలు, తదితర వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాల్సి ఉంటుంది. రైతు పేరు అర్హుల జాబితాలో ఉన్నప్పటికీ, వారి ఖాతాల్లో డబ్బులు రాకుంటే బ్యాంక్ ఖాతా నిర్వహణలో ఏమైనా ఇబ్బంది ఉందా వంటి తదితర వివరాలను సరి చూసుకొని వ్యవసాయశాఖ అధికారుల సూచనలకు అనుగుణంగా తదుపరి ప్రక్రియను చేపట్టాలని పేర్కొంటున్నారు.

## ఆర్థిక నియంత్రణ తప్పనిసరి

### 30 నుండి 50 శాతం ఖర్చు తగ్గుదల

### 2025-26 వార్షిక బడ్జెట్‌పై ఆర్థిక శాఖ కసరత్తు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభమైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఆర్థిక శాఖ అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను స్వీకరించింది. శాఖలు, పథకాల వారీగా రాబడులు, వ్యయాల అంచనాలను, ఉద్యోగుల జీతభత్యాల వివరాలను అన్ని శాఖలు పంపించాయి. ఫిబ్రవరి మొదటివారంలో కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపుల ఆధారంగా రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు మార్చి, ఫిబ్రవరి మూడో వారంలో శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఆర్థిక సంవత్సరం 2024-25 బడ్జెట్ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుంటూనే, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన రివైజ్డ్ బడ్జెట్ అంచనాలను రూపొందించే పనిలో ఆర్థిక శాఖ నిమగ్నమైంది. ప్రస్తుత 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో రూ.297 కోట్ల రెవెన్యూ మిగులు ఉంటుందని పేర్కొనగా, 2024 డిసెంబర్ నాటికి వాస్తవ రెవెన్యూ రూ.19,892 కోట్ల మైనస్‌కు వెళ్లింది. ప్రస్తుత బడ్జెట్ అంచనాల ప్రకారమైతే ఇది రూ.6,688.47 కోట్లు లోటుగా నమోదైంది. ఈ వార్షిక అంచనా బడ్జెట్‌ను సవరిస్తూ, మరోపక్క 2025-26 వార్షిక బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతోంది. డిప్యూటీ సీఎం విక్రమార్క నేతృత్వంలో ప్రస్తుతం జరుగుతున్న ప్రీ బడ్జెట్ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీ పథకాల అమలుకు కావాల్సిన నిధుల సేకరణపై దృష్టి సారిస్తూనే, అందుకు అనుగుణంగా కొత్త బడ్జెట్ కూర్పుపై కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలల్లో ముగియనుండగా, నిధుల వినియోగంపై ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా వివిధ శాఖల్లో జరుగుతున్న నిధుల దుబారాను అరికట్టంపై దృష్టి సారించింది. అంతేకాకుండా ఆర్థిక నియంత్రణను పాటించేలా ప్రభుత్వ శాఖలన్నీ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌లో 20 శాతం కోతపడే అవకాశాలు ఉన్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే బడ్జెట్ అంచనాలకు సంబంధించిన ప్రతిపాదనలను శాఖల వారీగా సేకరించింది. దీంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకూ అన్ని శాఖలు చేయనున్న వ్యయాన్ని 30 నుండి 50 శాతం వరకూ తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించిన జీ తభత్యాలు, అలవెన్స్‌లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి అవసరమైన నిధుల అంచనాలను కూడా సమర్పించాయి. ప్రస్తుత ఉద్యోగులే కాకుండా కొత్తగా నియామకం అయ్యే ఉద్యోగ నియామకాలను దృష్టిలో పెట్టుకొని వాటి అంచనాలను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదనల రిమార్క్ కాలమ్‌లో పేర్కొన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను, రాష్ట్రం చెల్లించిన పన్నుల నుంచి వచ్చే వాటాలను అంచనా వేసి ఈ ప్రతిపాదనలను తయారు చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయ రాబడితో పాటు, ప్రభుత్వ నిర్వాహణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

ఈ పరిస్థితుల్లోనే ప్రస్తుత 2024-25 అంచనా బడ్జెట్‌ను సవరించిన అంచనా బడ్జెట్ పరిమాణాన్ని 20 శాతం తగ్గించనున్నట్లు తెలుస్తోంది. మరోపక్క ఎఫ్ఆర్‌బిఎం పరిమితులు, మార్కెట్ రుణాలు, బడ్జేటేతర రుణాలపై ఆంక్షల నేపథ్యంలో రాష్ట్ర ఖజానాకు దాదాపు 20 వేల కోట్ల రూపాయలకు పైగా లోటును ఎదుర్కొంటోంది. వీటన్నింటి దృష్ట్యా ఆర్థిక నియంత్రణ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయా శాఖలకు ఆర్థిక శాఖ దిశా నిర్దేశం చేసింది. వ్యవసాయ, సంక్షేమ, ఇరిగేషన్ వంటి ప్రాధాన్యతా రంగాలకు మినహాయించి, మిగిలిన శాఖల్లో కేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితి తప్పడం లేదని ఈ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మారెట్ నుంచి రూ.40,909 కోట్లు రుణాలు సేకరించింది. చివరి త్రైమాసికంలో మరో రూ.30,000 కోట్లను సమీకరించేందుకు ఆర్బీఐకి ప్రతిపాదనలు సమర్పించింది. ఒక్క ఏడాదిలోనే మారెట్ రుణాలు మొత్తం రూ.70,909 కోట్లకు చేరుకున్నాయి. అదనంగా రూ.30,000 కోట్లను ఆఫ్‌బడ్జెట్ రుణాలు, ప్రీమియం స్థలాలను తాకట్టు పెట్టడం ద్వారా సమీకరిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఒకేరోజు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతి

### ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు, షేక్‌పేట్‌లో చిన్నారి.. మేడిపల్లిలో పదోతరగతి విద్యార్థి మృతి

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** నగరంలో ఒకే రోజు జరిగిన వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో ఐదురుగురు మృతి చెందారు. ఆరాంఘర్ జూపార్కు ఫ్లైఓవర్‌పై ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీ కొట్టిన సంఘటనలో పాతబస్తీకి చెందిన ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. అతి వేగంగా వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనం ఆరాంఘర్ జూపార్కు ఫ్లైఓవర్‌పై అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన సంఘటన సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పాతబస్తీ ఫత్తెదర్వాజ ప్రాంతానికి చెందిన మహ్మద్ అహ్మద్ (14),సయ్యద్ షా మొయినుద్దీన్ ఖాద్రి (14)లు ఎనిమిదివ తరగతి చదువుచున్నారు. తలాబ్‌కట్ట ప్రాంతానికి చెందిన సయ్యద్ ఇమ్రాన్ (17) ప్రైవేట్‌గా పదివ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్నాడు. మహ్మద్ అహ్మద్, సయ్యద్ షా మొయినుద్దీన్ ఖాద్రి,సయ్యద్ ఇమ్రాన్‌లు కలిసి సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంట సమయంలో ద్విచక్ర వాహనంపై జూపార్కు నుంచి ఆరాంఘర్ చౌరస్తాకు ఫ్లై ఓవర్‌పై వెళుతున్నారు. కాగా అర్ధరాత్రి వేళ అతి వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పటంతో శివరాంపల్లి సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన సయ్యద్ షా మొయినుద్దీన్ ఖాద్రి సంఘటన స్థలంలోనే మృతి చెందగా, మహ్మద్ అహ్మద్, సయ్యద్ ఇమ్రాన్‌లు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొంత సమయం తర్వాత మృతి చెందారు. పోలీసులు పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం ముగ్గురి మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మితి మీరిన వేగంతో పాటు ట్రిపుల్ రైడింగే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈ కేసును అత్తాపూర్ పోలీసులు అన్నికోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

**ఫిలింనగర్‌లో బైక్‌ను ఢీకొట్టిన లారీ.. పదేండ్ల బాలిక మృతి**

హైదరాబాద్‌లోని షేక్‌పేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం షేక్‌పేట పరిధిలోని ఫిలింనగర్‌లో వేగంగా దూసుకొచ్చిన లారి ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో పదేండ్ల బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. గడ్డం హేమ సుందర్ అనే వ్యక్తి ఐదో తరగతి చదువుతున్న తన కుమార్తె అథర్వని స్కూల్‌లో వదిలేందుకు బైక్‌పై వెళ్తున్నారు. ఫిలింనగర్ వద్ద ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపుతప్పిన లారీ.. వీరి బైక్‌ను బలంగా ఢీకొంది. దీంతో లారీ వెనుక చక్రాల కింద పడిన బాలిక అక్కడికక్కడే మరణించింది. తండ్రి సుందర్ గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. అతడు ఓ ప్రముఖ న్యూస్ చానల్ డిజిటల్ హెడ్‌గా పనిచేస్తున్నారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్‌పై కేసునమోదు చేసి, ఫిలింనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి లారీ డ్రైవర్ అతివేగమే కారణమని ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు.

**మేడిపల్లిలో పదోతరగతి విద్యార్థి మృతి**

రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం కాజా వాణి సింగారం గ్రామానికి చెందిన మోతీరాం కుమారుడు తేజ చౌదరి (14) నారపల్లి దివ్య నగర్ లోని నల్ల మల్లారెడ్డి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం తన స్కూటీపై పర్వతాపూర్ స్పాంజిల్లా గ్రేడ్ కమ్యూనిటీ కాలనీలో ట్యూషన్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఇదే క్రమంలో ముందు వెళ్తున్న టిప్పర్ వాహనం యూటర్న్ తీసుకుంటుండగా పక్క నుంచి వస్తున్న తేజ టిప్పర్‌ని ఢీ కొట్టాడు ఈ ప్రమాదంలో ముందు టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తేజ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## ఎపి సిఎం చంద్రబాబు విశాల దృక్పథం కలిగిన వ్యక్తి

### ఫిబ్రవరి 7న రాబోతున్న పెద్ద ప్రకటన

### మంత్రి శ్రీధర్‌బాబును సత్కరించిన మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాల దృక్పథం కలిగిన వ్యక్తి అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభివర్ణించారు. ఇటీవల దావోస్ పర్యటనలో చంద్రబాబును కలిశానని, ఆయనతో మాట్లాడిన తర్వాత ఆయన ఆలోచనా విధానం ఎంత విశాలమైనదో అర్థం చేసుకున్నానని వివరించారు. పెట్టుబడులు రాబట్టేందుకు చంద్రబాబు ప్రయత్నాలు బాగున్నాయని కితాబిచ్చారు. ఏపీకి తీర ప్రాంతం, అపారమైన వనరులు ఉన్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పరిశ్రమలు వస్తాయని అన్నారు. వచ్చే మూడేళ్లలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డారు. దావోస్‌లో ఏపీ పలు కంపెనీలతో ఎంవోయూలు కూడా చేసుకుందని వెల్లడించారు. అయితే, ఎంవోయూలను ఏపీలోనే ప్రకటిస్తామని దావోస్‌లో నారా లోకేశ్ చెప్పారని శ్రీధర్ బాబు వివరించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా సద్విమర్శలుగా తీసుకున్నామని, పెట్టుబడులను ఆకదర్శించే కార్యక్రమ పెట్టుకున్నామన్నారు,. సింగపూర్‌కు చెందిన ఇద్దరు మంత్రులను కలిశామని, మూసీ ప్రక్షాళన, నిరుద్యోగుల నైపుణ్యం పెంచే అంశాలపై సిఎం రేవంత్‌రెడ్డి సింగపూర్ మంత్రులతో చర్చించారని అన్నారు. సింగపూర్ మంత్రులు కూడా తమ సహకారం అందిస్తామన్నారని మంత్రి తెలిపారు. సింగపూర్ రివర్ చిన్నదే కానీ, నదిని ప్రక్షాళన చేస్తే అక్కడి ప్రజలు హర్షం వ్యక్త చేశారని తెలిసిందని మంత్రి పేర్కొన్నారు. వచ్చే నెల 7న ఓ పెద్ద ప్రకటన రాబోతుందని తెలిపారు. ఇదిలా ఉండగా, దావోస్ పర్యటనలో తెలంగాణ రాష్ట్రానికి రూ. 1.80 లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడులు సాధించడంలో ప్రముఖ పాత్ర వహించిన రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబును రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాలువాతో సత్కరించారు.


మంత్రి శ్రీధర్‌బాబును సత్కరించిన మంత్రి పొంగులేటి

## టిటిసి సిలబస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

### వచ్చే యేడాది నుంచి చేర్చాలని భావిస్తున్న పాఠశాల విద్యా శాఖ

### ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న టీచర్ ట్రెయినింగ్ కోర్సు(టీటీసీ)లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సబ్జెక్టును ప్రారంభించాలని పాఠశాల విద్య శాఖ భావిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పాఠశాల విద్య శాఖ రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగే టీటీసీ కోర్సుల్లో ఏఐ సబ్జెక్టును ప్రారంభించాలని భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఏఐకి మార్కెట్ విలువ ఉంటున్న నేపథ్యంలో భవిష్యత్‌లో ఖవరు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఏఐను బోధించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే డిగ్రీ కోర్సుల్లో ఏఐని ప్రారంభించిన ప్రభుత్వం.. ఇంటర్మీడియట్‌లోనూ ఇంగ్లీష్‌లో ఏఐకి సంబంధించిన ప్రాథమిక అంశాలను కొనసాగించాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల స్థాయిలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం టీటీసీలో ఏఐని ప్రారంభించాలని భావిస్తున్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ

### మొదటిసారి దళిత వ్యక్తి కార్యదర్శిగా ఎన్నిక

### సంగారెడ్డిలో ముగిసిన రాష్ట్ర 4వ మహాసభలు

### నాలుగు రోజులపాటు సాగిన వైనం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ నూతన కార్యదర్శిగా పార్టీ సీనియర్ కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో గత నాలుగు రోజులుగా జరిగిన తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మంగళవారంతో ముగిశాయి. మహాసభల చివరి రోజైన మంగళవారం జరిగిన నూతన కమిటీ ఎన్నికలో దళిత సామాజిక వర్గానికి చెందిన జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో 14 మంది రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా 60 మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన తమ్మినేని వీరభద్రంను వయసురీత్యా రాష్ట్ర కమిటీలోకి సైతం తీసుకోలేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన వెంటనే తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. అనంతరం జరిగిన రెండు మహాసభల్లోనూ తిరిగి ఆయనే కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ గతంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా పనిచేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులుగానూ పనిచేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఉమ్మడి మహబూబన్‌నగర్ జిల్లాకి చెందిన జాన్ వెస్లీ ప్రస్తుతం వనపర్తి జిల్లాకి చెందిన అమరచింతకి చెందిన వ్యక్తి. దళితసామాజిక వర్గానికి చెందిన ఆయన మాదిగ ఉపకులానికి చెందిన వ్యక్తి. సీపీఎం పార్టీ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు, తెలంగాణ రాష్ట్రంలోనూ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మొదటి దళిత వ్యక్తి జాన్ వెస్లీ. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా జి నాగయ్య, ఎస్ వీరయ్య, పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, టీ జ్యోతి, చుక్క రాములు, పాలడుగు భాస్కర్, టీ సాగర్, మల్లు లక్ష్మీ, ఎండి అబ్బాస్, పి ప్రభాకర్, నున్న నాగేశ్వరరావు, బండారు రవికుమార్, ఎండి జహంగీర్‌లను మహాసభ ఎన్నుకుంది. 60 మందితో రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## హింసను ప్రేరేపించిన వాళ్లకు అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందా?

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హింసను ప్రేరేపించిన వాళ్లకు అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అంటుందని, హింసను రెచ్చగొట్టేవాళ్లకు అవార్డులు ఇవ్వడం సరైనది కాదని బండి సంజయ్ కుమార్ అన్నారని, అందులో తప్పేముందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను విమర్శిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముసుగు వేసుకున్న నక్సలైట్ల అభిమానులు బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మలు ఎందుకు దగ్ధం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన వాళ్లకే అవార్డులు ఇవ్వాలా అని బండి సంజయ్ కుమార్ అడిగారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను నక్సలైట్లు చంపింది రేవంత్ రెడ్డి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. శ్రీపాదరావును అనేక మంది బడుగు బలహీన వర్గాల దళిత నాయకులను చంపింది నక్సలైట్లు కాదా అన్నారు. ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చేస్థితిలోలేమని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. నక్సలిజం కోసం పని చేసిన నాయకులు ముసుగేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారికి సిఎం రేవంత్‌రెడ్డి వాళ్లకు పదవులిస్తున్నారన్నారు. సమాజసేవ చేస్తున్న వాళ్లకే అవార్డులు ఇచ్చి పద్మ పురస్కారాలకే వన్నె తెచ్చిన ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ పివి.నరసింహ రావుకు కాంగ్రెస్ పార్టీ భారతరత్న ఎందుకివ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. అటువంటి కాంగ్రెస్ నాయకులు పద్మ అవార్డుల గురించి మాట్లాడుతున్నారని, మోడీ ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇస్తే కాంగ్రెస్ నాయకులకు బాధేస్తుందన్నారు.

**అర్బన్ నక్సలిజాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుంది: కాసం వెంకటేశ్వర్లు**

అర్బన్ నక్సలిజాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో ఇచ్చే అవార్డుల మీద రాజకీయం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయ సంచారజీవి. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అవకాశవాదని, ప్రతీదాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. రేవంత్ రెడ్డికి రాజకీయ అనుభవం తక్కువ. విధివిధానాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. సెర్చ్ కమిటీలోని విధివిధానాల ప్రకారం జాతీయ అవార్డులను ప్రకటిస్తారన్నారు. పివి. నరసింహ రావుకి, అంబేద్కర్‌కి కాంగ్రెస్ పార్టీ భారతరత్న ఎందుకివ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఐఎస్ఐ తీవ్రవాదులకు, దేశద్రోహులకు జాతీయ అవార్డులు ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

## నగర శివార్లలో రెండు కొత్త ఐటి పార్కులు

### పరిశ్రమలకు భూకేటాయింపులపై ప్రత్యేక పాలసీ

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. అందుకే హైటెక్ సిటి తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని మంత్రి తెలిపారు. వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి, నగర శివారుల్లో ఏయే ప్రాంతాల్లో ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తుంది అని వివరించారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం. రవాణా సౌకర్యాలు కల్పిస్తాం. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తాం. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తాం అని చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటీ వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదు. దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించాం. పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తాం అని అన్నారు. హైదరాబాద్‌లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తాం. రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంద్ధి అని వివరించారు. కార్యక్రమంలో సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టిజిఐఐసి ఎండి డా.విష్ణువర్ధన్ రెడ్డి, టిజిఐఐసి సిఈవో మధుసూదన్, డ్యూ వెంచర్స్ ప్రెసిడెంట్ సురేష్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల నివారణపై ఆర్‌బిఐ ఆధ్వర్యంలో

## బ్యాంకులు, పోలీసు అధికారుల భేటీ

### కీలక సూచనలు చేసిన సిటీ కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:** దేశంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు, ఇందులో భాగంగా అధికమవుతున్న డిజిటల్ ఫ్రాడ్‌ను నివారించేందుకు ఆర్‌బిఐ ఆధ్వ ర్యంలో బ్యాంకులు, పోలీసు అధికారుల మధ్య మంగళవారం భేటీ జరిగింది. సైఫాబాద్‌లోని ఆర్‌బిఐ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో సిటీ కొత్వాల్ ఆనంద్ కీలక ఉపన్యాసం చేశారు. సైబర్ నేరాల నివారణలో పోలీసుల పాత్ర బాగా భేషుగ్గా వుందని, బ్యాంకుల తరపున మరింత సహకారం కావాల్సి వుందని తెలిపారు. ముఖ్యం గా మ్యూల్ ఖాతాలు తెరిచే వారు, ఊరుపేరు లేని వారు కరెంటు ఖాతాలు తెరుస్తుండడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కొన్ని సైబర్ కేసుల్లో కరెంటు ఖాతా లకు సంబంధించి బ్యాంకు అధికారుల పాత్ర వుందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని ఆయన సూచించారు. దీంతో పాటు సైబర్ నేరగాళ్లకు సం బంధించి పోలీసులు జప్తు చేస్తున్న నగదును బాధితులకు అందజేయాల్సిన సమయంలో వాటిని తిరిగి ఇచ్చేందుకు బ్యాంకులు సవాలక్ష నిబంధనలు అమలు చేస్తూ సు ధీర్ఘ కాలాయాపన చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా చర్యలు బాధితులకు అన్యాయం చేసేలా వున్నాయని ఆనంద్ తెలిపారు. దీంతో పాటు సైబర్ నేరగాళ్ల అనేక ఖాతాలు, షెల్ ఖాతాలు బ్యాంకుల్లో తెరుస్తుం డడంపై అనుమానాలున్నాయని ఆయన తెలిపారు. ఈ తరహా ఖాతాలపై బ్యాంకుల అధికారులు నిరంతరం నిఘా వుంచడం ద్వారా సైబర్ నేరగాళ్ల ఆగడాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. బ్యాంకులు సామాన్యులకు మేలు చేయాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల నివారణలో పోలీసుల సూచనలను బ్యాంకుల అధికారులు పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఆర్‌బిఐ రీజనరల్ డైరక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్ మా ట్లాడుతూ సైబర్ నేరాలు బ్యాంకులపైనా వుందని తెలిపారు. ఈ విషయంలో పోలీసుల సూచనలను పరిగణ లోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక ముందు ప్ర తీ నెలలో ఒకసారి బ్యాంకుల అధికారులతో పోలీసు అధికారులు సైబర్ నేరాల నివారణపై సమావేశం అయ్యేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. దీంతో పాటు కీలకమైన సమస్యల పరిష్కారం కోసం స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసిజర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సైబర్ క్రైం డిసిపి కవిత, అదనపు డిసిపి బిక్షం రెడ్డిలతో పాటు ఎస్‌బిఐ. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.


సైఫాబాద్‌లోని ఆర్‌బిఐ కార్యాలయంలో సైబర్ నేరాల నివారణపై ఆర్‌బిఐ ఆధ్వర్యంలో బ్యాంకులు, పోలీసు అధికారుల భేటీలో పాల్గొన్న సిటీ కొత్వాల్ ఆనంద్, ఆర్‌బిఐ రీజనల్ మేనేజర్ కమల్ ప్రసాద్ పట్నాయక్ తదితరులు

## చనిపోయిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఓ బాలిక ఆత్మహత్య!

**ముంబయి, జనవరి28:** మనిషి మరణించిన తర్వాత వారి ఆత్మ స్వర్గం లేదా నరకానికి వెళుతుందని వింటుంటాం. అయినప్పటికీ ఈ అంశంలో నిజానిజాలు ఎవరికీ తెలియవు. అయితే చనిపోయిన తర్వాత అసలు ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఓ బాలిక ఏకంగా తన ప్రాణాలే తీసుకుంది. తన ఇంట్లో ఆత్మ హత్యకు పాల్పడింది. ఈ ఘటన మహారాష్ట్రలో చోటు చేసుకుంది. నాగ్‌పూర్‌కు చెందిన ఓ బాలిక ఇంటర్మీడియట్ చదువుతోంది.



ఆమె తన ఇంట్లోని గదిలో ఆత్మహత్య చేసుకుంది. రక్తపు మడుగులో ఉన్న కుమార్తెను చూసిన తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. బాలిక తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాలిక ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె తన ఫోన్‌లో మరణం తర్వాత ఏం జరుగుతుంది. విదేశీ సంస్కృతుల గురించి ఎక్కువగా గూగుల్ సెర్చ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎంతోకాలంగా ఆత్మహత్య చేసుకునేందుకు బాలిక ప్రణాళిక వేసుకున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆన్‌లైన్ గేమింగ్‌కి కూడా బానిసగా మారినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ నుంచి ఓ కత్తిని ఆర్డర్ చేసుకున్న బాలిక తొలుత తన చేతిని గాయపరుచుకుందని, అనంతరం మెడను కోసుకుని చనిపోయి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 'మదగజరాజా' ప్రీ రిలీజ్

విశాల్ సెన్సేషనల్ హిట్ మదగజరాజా సినిమా సంక్రాంతి సందర్భంగా తమిళంలో విడుదలై భారీ విజయాన్ని సాధించింది. వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి హీరోయిన్స్‌గా సుందర్ సి దర్శకత్వంలో జెమిని ఫిల్మ్ సర్క్యూట్ నిర్మించిన ఈ సినిమా 50 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, పండుగ సీజన్‌లో తమిళంలో నంబర్ వన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ యాక్షన్‌కామెడీ ఎంటర్ టైనర్ సత్యకృష్ణన్ ప్రొడక్షన్స్ ద్వారా జనవరి 31న తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరోయిన్ అంజలి మాట్లాడుతూ, ఇది మంచి కమర్షియల్ సినిమా. ఇందులో చేసిన క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేశాను. విశాల్ డియర్ ఫ్రెండ్. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. తను చాలా ఫన్ పర్సన్. ఈ సినిమా తమిళ్‌లో పెద్ద హిట్ అయ్యింది. తెలుగు ఆడియన్స్ కి కూడా నచ్చుతుందని ఆశిస్తున్నాను. విశాల్ యాక్షన్, సంతానం కామెడీ, మ్యూజిక్, సుందర్ సర్ డైరెక్షన్ తో కలర్ ఫుల్ మూవీ ఇది. మూవీ లవర్స్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా నచ్చుతుంది అన్నారు.



హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ, ఇది హీరోయిన్‌గా నా ఫస్ట్ కమర్షియల్ సినిమా. అంజలి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. తను అద్భుతమైన యాక్టర్. ఇందులో వెస్ట్రన్ హీరోయిన్‌గా కనిపించాను. ఈ సినిమా తమిళ్‌లో చాలా పెద్ద హిట్. మంచి ఎంటర్ టైనర్. ప్రతి ఎపిసోడ్‌ని ఎంజాయ్ చేస్తారు. ఫుల్ అండ్ ఫుల్ ఎంటర్ టైనర్. జనవరి 31న తెలుగు రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. నిర్మాత జెమిని కిరణ్ మాట్లాడుతూ, ఒక హీరో ఇద్దరు హీరోయిన్స్‌తో వెంకటేష్ సంక్రాంతి కి వస్తున్నాం అని ఈ సంక్రాంతికి ఇక్కడ పెద్ద హిట్ కొట్టారు. అలాగే అక్కడ విశాల్ మదగజరాజాతో తమిళ్‌లో పెద్ద విజయం అందుకున్నారు.

# బాలకృష్ణని సన్మానించిన 'అఖండ 2: తాండవం' టీం

ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం పొందిన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణని అఖండ 2: తాండవం మూవీ టీం సెట్‌లో సన్మానించింది. పద్మభూషణ్ పురస్కారం పొందిన తర్వాత బాలయ్య షూటింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బాలయ్యను ఘనంగా సన్మానించారు. కేక్‌ని కట్ చేసి తమ అభినందనలు



తెలియజేశారు. బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ మూవీ అఖండ 2: తాండవం. ఇది వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్‌ఆచంట, గోపీచంద్‌ఆచంట నిర్మించిన ఈచిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్ పై నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న దసరా సందర్భంగాలో విడుదల కానుంది.




# 'రాచరికం' ప్రీ రిలీజ్ ఈవెంట్

అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'రాచరికం'. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లు, టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీని జనవరి 31న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మూవీ ప్రీ రిలీజ్‌ను నిర్వహించారు. ఈ కార్య



క్రమంలో హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ, రాచరికం టైటిల్లోనే ఓ రాయల్టి ఉంటుంది. ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూపిస్తామా? అని అంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నాం. సురేష్ గారి పనితనం, డెడికేషన్ ప్రతీ షాట్‌లో కనిపిస్తుంది. నా బ్రదర్ మన్మథరావు సపోర్ట్ వల్లే నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమాను గొప్పగా తీయాలని ఈశ్వర్ గారు అహర్నిశలు కష్టపడ్డారు. రాయలసీమ అంటే ఏంటో ఈ సినిమా చూపిస్తుంది. ఇంత పెద్ద పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు సురేష్‌గాకి థాంక్స్ అన్నారు. దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లాడుతూ, రాచరికం సినిమాకు నాటీం ఎంతో సహకరించింది. నటించిన ఆర్టిస్టులందరికీ థాంక్స్. మ్యూజిక్ డైరెక్టర్ వెంగి, డీఓపీ ఆర్య సాయి, రైటర్ రాం ప్రసాద్, వీఎఫ్ఎక్స్ చందు, ఎడిటర్ జేపీలకు ప్రత్యేకంగా థాంక్స్ అన్నారు. నిర్మాత ఈశ్వర్ మాట్లాడుతూ, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్, మాధవ్‌కి థాంక్స్. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరి గురించి సురేశ్ చాలా బాగా చెప్పాడు. మా ట్రైలర్‌ను అశోక్ అద్భుతంగా కట్ చేశాడు. డైరెక్టర్ మారుతి ట్రైలర్ లాంచ్ చేయడంతో ఎక్కువగా రీచ్ అయింది. శ్రీవిష్ణు మోలా పాటను లాంచ్ చేశారు. టిక్కుటిక్కు పాటను రాహుల్ సంకృత్యాన్ రిలీజ్ చేశారు అన్నారు. అప్సరా రాణి మాట్లాడుతూ, 'రాచరికం' మూవీ జనవరి 31న రాబోతోంది. ఈ చిత్రంలో ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన సురేశ్, ఈశ్వర్‌కి థాంక్స్. ఒకే రకమైనపాత్రలు వస్తున్నాయని సినిమాలు వదిలేయాలని అనుకున్నా. ఆటైంలోనే ఆ దేవుడు వీళ్లని నా దగ్గరకు పంపించాడు. విజయ్ శంకర్‌తో నటించడం ఆనందంగా ఉంది. సురేశ్ ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. జనవరి 31న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు. మ్యూజిక్ డైరె క్టర్ వెంగి మాట్లాడుతూ, రాచరికం సినిమాలోని పాటలు చాలా బాగా వచ్చాయి. ఐపీఎల్ మూవీకి సురేశ్‌తో పని చేశాను. ఈ మూవీని చాలా రిచ్‌గా తీశారు. నిర్మాత చాలా ఖర్చు పెట్టారు. విజయ్ శంకర్, అప్సరా రాణి, వరుణ్ సందేశ్ ఇలా అందరూ అద్భుతంగా నటించారు. విజువల్స్ నెక్స్ట్ లెవెల్లో ఉంటాయి. ఆర్టిస్టుల పర్ఫామెన్స్, కెమెరా వర్క్‌కి తగ్గట్టుగా నేను మ్యూజిక్ ఇచ్చాను. ఈ చిత్రం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'బద్మాషులు' ఫస్ట్ లుక్ రిలీజ్

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్‌లో శంకర్ చేగూరి దర్శకత్వంలో ఓ హిలేరియస్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి.బాలకృష్ణ, సి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కంప్లీట్ ఎంటర్ టైనర్‌కి బద్మాషులు అనే క్రేజీ టైటిల్‌ని ఖరారు చేశారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. టైటిల్ డిజైన్ చాలా క్రియేటివ్ ఎట్రాక్ట్‌చేస్తోంది. గ్రామీణ నేపథ్యంలో జరిగే హాస్య భరిత చిత్రమిది. ప్రతి సన్నివేశంలో కడుపుబ్బా నవ్వుకుని ఆ అనుభూతిని నలుగురు పంచుకునే చిత్రం. ఈ చిత్రంలోని ప్రతి పాత్ర మీ నిజజీవితంలో మీ ఊరిలోని మీరు కలిసిన వారిలాగే ఉంటూ నవ్విస్తుంటాయి. కథనం పరంగా నవ్విస్తూనే గొప్ప సందేశాన్ని ఇస్తుంది. ఈ చిత్రానికి తేజ కూనూరు సంగీతం అందిస్తున్నారు. వినీత్ పబ్బతి



సినిమాటోగ్రాఫర్. గజ్జల్ రక్షిత్ కుమార్ ఎడిటర్. నటీనటులు మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్, బలగం సుధాకర్ రెడ్డి, కవిత శ్రీరంగం, దీక్ష కోటేశ్వర్, అన్షుమన్, అంజి ఇతరులు, దర్శకత్వం: శంకర్ చేగూరి, నిర్మాతలు: బి.బాలకృష్ణ, సి.రామ శంకర్
బ్యానర్: తార స్టోరీ టెల్లర్స్,
సంగీత దర్శకులు: తేజ కూనూరు
సినిమాటోగ్రాఫర్: వినీత్ పబ్బతి
ఎడిటర్: గజ్జల రక్షిత్ కుమార్, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'నిదురించు జహాపన' గ్రిప్పింగ్ టీజర్

ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఏఆర్ ఎంటర్ టైన్మెంట్స్‌పై సామ్ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్ టైనర్ 'నిదురించు జహాపన'. నవమి గయాక్, రోష్ని సాహోతా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్‌ని రిలీజ్ చేశారు. మనిషి నిద్రపోయే వరకు సైన్స్ అయితే నిద్రపోయాక ఏం జరుగుతుందనేది మాయ అనే వాయిస్ ఓవర్ మొదలైన టీజర్ చాలా గ్రిప్పింగా వుంది. కాన్సెప్ట్, స్క్రీన్ ప్లే లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్ అన్నీ చాలా యూనిక్‌గా వున్నాయి. ఆనంద్ వర్ధన్ స్క్రీన్ ప్రజెన్స్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. ఆనంద్ వర్ధన్ నవమి గయాక్, రోష్ని సాహోతా మధ్య లవ్ స్టోరీ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. డైరెక్టర్ ప్రసన్న కుమార్ దేవరపల్లి మైండ్ బెండింగ్ స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్‌తో సినిమాని తీర్చిదిద్దారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. అనూప్ రూబెన్స్ బీజీఎం ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. రామరాజు, పోసాని కృష్ణ మురళి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ఆనంద రెడ్డి నడకట్ల కెమరామెన్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్, నానిబాబు కారుమంచి ఎడిటర్స్. వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



తారాగణం: ఆనంద్ వర్ధన్, నవమి గయాక్, రోష్ని సాహోతా, రామరాజు, పోసాని కృష్ణ మురళి, కల్పలత గార్లపాటి, కంచరపాలెం రాజు, వీరేన్ తంబిదొరై, జబర్దస్త్ శాంతి కుమార్ తదితరులు. సాంకేతిక విభాగం:
రచన, దర్శకత్వం: ప్రసన్న కుమార్ దేవరపల్లి
నిర్మాతలు, నిర్మాత: సామ్
సహ నిర్మాత: లోకేష్ ఆకుల
సంగీతం: అనూప్ రూబెన్స్, డీవోపీ: ఆనంద రెడ్డి నడకట్ల, ఎడిటర్: వెంకట్, నానిబాబు కారుమంచి, లిరిక్స్: కళ్యాణ్ చక్రవర్తి, శ్రేష్ట, ప్రసన్న కుమార్ దేవరపల్లి, ఆర్ట్ డైరెక్టర్: టాగోర్
యాక్షన్: నందు
పీఆర్వో: వంశీ – శేఖర్.

# 'రాజా మార్కండేయ' ఆడియో విడుదల

శ్రీ జగన్మాత రేణుకా క్రియేషన్స్, ఫోర్ ఫౌండర్స్ పతాకాలపై బన్నీ అశ్వంత్ దర్శకత్వంలో సామా శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం రాజా మార్కండేయ. వేట మొదలైంది అనేది ఉప శీర్షిక. గౌరిశెట్టి శ్రీనివాస్, బన్నీ అశ్వంత్ కో ప్రొడ్యూసర్స్. యస్ కె మీరావలి, రాయారావు విశ్వేశ్వరరావు, సత్యదీప్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం జనవరి 27న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఆత్మీయ అతిథుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ హీరో సుమన్, ప్రతాని రామకృష్ణ గౌడ్, హీరో తేజస్ వీరమాచినేని, హీరోయిన్స్ రోమి, దేవిక, ప్రత్యూష, దర్శకుడు బన్నీ ఆశ్వంత్, నిర్మాతలు సామా శ్రీధర్, పంజల వెంకట్ గౌడ్, సహ నిర్మాతలు గౌరిశెట్టి శ్రీనివాస్, మాజీ టూరిజం ఛైర్మెన్ శ్రీనివాస్ గుప్తా, హైకోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్, హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ, సామాజికవేత్త ప్రొడ్యూసర్ డాక్టర్ మూసా అలీ ఖాన్, కటకం శ్రీనివాస్ గుప్తా, ఇన్నాఫేమ్ కవిరాజ్ దంపతులు, ప్రముఖ సామాజికవేత్త గంగాపురం పద్మా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చిత్రంలోని ఒక్కో పాటను విచ్చేసిన అతిథులు ఆవిష్కరించగా, టీజర్‌ను రాపోలు భాస్కర్ విడుదల చేశారు. సినిమా ట్రైలర్ ను హీరో సుమన్ రిలీజ్ చేశారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ, రాజా మార్కండేయ సినిమా సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. టీజర్, ట్రైలర్ చూస్తుంటే మంచి కంటెంట్‌ను నమ్ముకొని తీసినట్టు వుంది. అందరూ కొత్తవాళ్ళైనా సినిమాలో మంచి కథ వుందని అర్థం అవుతుంది. ఇలాంటి కొత్తవాళ్ళని ఎంకరేజ్‌చేయాలి. అప్పుడే మంచి సినిమాలు వస్తాయి. చిత్రంలో శివయ్య పాట చాలా అద్భుతంగా ఉంది. రాబోయే శివరాత్రి పండుగకు ప్రతి దేవాలయంలో ఈ పాట మార్మోగుతుంది. ఈ చిత్రం మంచి విజయం సాధించి నిర్మాత దర్శకులకు మంచి లాభాలు రావాలి అన్నారు. సంగీత దర్శకులు యస్ కె.మీరావలి, రాయారావు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, బన్నీ ఆధ్వర్యంలో ఫోర్ ఫౌండర్స్ టీం మమ్ములను తీసుకొచ్చి ఈ చిత్రానికి మ్యూజిక్ చేయించారు. వారివల్లే మేము ఇండస్ట్రీకి రాగలిగాము. ఆడియోతో పాటు సినిమాని కూడా పెద్ద విజయం చేయాలని కోరుకుంటు న్నాము అన్నారు. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, చిత్ర దర్శకుడు బన్నీ మా సభ్యుడే. చాలా టాలెంట్ వున్న వ్యక్తి. నిర్మాతలు మా జిల్లాకు చెందినవారు. అందరూ చాలా కష్టపడి ఈ సినిమా చేశారు. సాంగ్స్ ట్రైలర్ అద్భుతంగా వున్నాయి. డెఫినెట్‌గా ఈ సినిమా హిట్ అవుతుంది అన్నారు.



# 'బ్రహ్మా ఆనందం' నుంచి సెకండ్ సింగిల్ సాంగ్

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హిట్ చిత్రాలతో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రేక్షకుల్లో తనదైన ముద్రను వేసుకుంది. హ్యాట్రిక్ హిట్ల తరువాత ప్రస్తుతం ఓ సున్నితమైన అంశంతో ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చేందుకు 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రంతో వస్తోంది. సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్‌కి ఇది నాలుగో ప్రాజెక్ట్. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు ఆర్‌వీఎస్ నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. 'బ్రహ్మా ఆనందం' టీజర్ అందరినీ నవ్విస్తూనే గుండెకు హత్తుకునే ఎమోషన్స్‌ను చూపించింది. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌ను పెంచేశారు. ఇందులో భాగంగా విలేజ్ సాంగ్ అనే రెండో పాటను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పాటను ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి విడుదల చేశారు. ఈ పాటకు శాండిల్య పిసాపాటి బాణీ అందరినీ హత్తుకునేలా ఉంది. సురేష్ బనిశెట్టి రాసిన సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇక ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే బ్రహ్మానందం, రాజా గౌతమ్ మధ్య సన్నివేశాల్ని ఆడియెన్స్ ఎంజాయ్ చేసేలా ఉన్నాయి. రామ్ మిరియాల గాత్రం ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్ అయింది. ఆయన గాత్రంలో ఈ పాట మళ్లీ మళ్లీ వినాలనే కుతుహాలాన్ని పెంచేస్తోంది. ఈచిత్రంలో వెన్నెల కిషోర్, సంపత్ రాజ్, రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించారు. శాండిల్య పిసాపాటి సంగీ తం సమకూర్చగా, మితేష్ పర్వతనేని కెమెరామెన్‌గా, ప్రణీత్ కుమార్ ఎడిటర్‌గా పనిచేశారు.



నటీనటులు: రాజా గౌతమ్, పద్మశ్రీ బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, రాజీవ్ కనకాల, సంపత్ రాజ్, రఘు బాబు, ప్రభాకర్, డివిజ ప్రభాకర్, దయానంద్ రెడ్డి తదితరులు.

# 'తల్లి మనసు'కు పన్ను మినహాయింపు ఇవ్వాలి

## ఆర్ నారాయణ మూర్తి

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా ముత్యాల మూవీమేకర్స్ పతాకంపై సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలి సారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. పూర్వాశ్రమంలో దర్శకత్వ శాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రం ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. కాగా తెలుగు సినీడైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ చిత్రం యూనిట్‌కు అభినందన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా దర్శకుల అసోసి యేషన్‌కు ఈ చిత్రం ప్రదర్శనను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఏర్పాటు చేశారు. చిత్రాన్ని తిలకించిన అనంతరం ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, ధూమపానం, మద్యపానం హానికరమని తెలియజేసేందుకు ప్రకటనల కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటాయి. అవయవ దానం విశిష్టతను సైతం ప్రభుత్వాలు ప్రచారం చేస్తుంటాయి. అయితే అవయవదానం ప్రాముఖ్యతను తెలియజేయ డంతో పాటు తల్లి త్యాగనిరతిని, గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఇలాంటి మంచి చిత్రాలను ప్రేక్షకులతో పాటు ప్రభుత్వా లు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం ఈ చిత్రానికి వినోదపు పన్ను మినహాయింపు ఇవ్వాలి అని అన్నారు. సీనియర్ నిర్మాత పోకూరి బాబూరావు మాట్లాడుతూ, మనసుకు హత్తుకునే సినిమా ఇది. సెకండ్ ఆఫ్ హైలైట్ అని పేర్కొనగా, సినిమాను చూస్తున్నంత సేపు ప్రేక్షకులు కథలో, పాత్రలలో లీనమవుతారు అన్న అభిప్రాయాన్ని దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, ముప్పలనేని శివ వ్యక్తంచేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత ఓ మంచి చిత్రాన్ని చూశామంటూ ప్రేక్షకులు చెబుతుండటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. తల్లి తపన, భావోద్వేగాన్ని ఆవిష్కరించిన ఈ చిత్రంలో మంచి ఎంటర్ టైన్మెంట్ ఉందని అన్నారు. మంచి చిత్రాలు రావడం లేదని కొందరు అంటుంటారని, అయితే ఇలాంటి మంచి చిత్రాలు చూసి, ఆదరించినప్పుడు ఇలాంటి చిత్రాలు తీసేందుకు స్ఫూర్తిదాయకం అవుతుందని అన్నారు. తమ తమ కుటుంబ సభ్యులతో కలసి మహిళలు మరింతగా ఆదరించాల్సిన చిత్రమిదని అన్నారు. చిత్రానికి వచ్చిన మంచి టాక్ తో కలెక్షన్లు మరింతగా పెరుగుతాయని తాము భావిస్తున్నామని చెప్పారు. అలాగే నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న మా పెద్ద అబ్బాయి అనంత కిశోర్ సంకల్పం, అభిరుచే ఈ చిత్ర నిర్మాణానికి దోహదం చేసిందని అన్నారు.



# చరిత్ర సృష్టించే 100వ ప్రయోగం



జిఎస్ఎల్వి-ఎఫ్15 మూడవ దశ ఇది.. ఇక్కడే నావిగేషన్ ఉపగ్రహం అమర్చారు

## ఉదయం గం. 6.23కు జిఎస్ఎల్వి ఎఫ్ 15 రోదశిలోకి

### శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు

**శ్రీహరికోట (తడ), జనవరి 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. మరికొద్దిసేపుట్లో శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి 100వ రాకెట్ ప్రయోగం జరగనుంది. రోదశిలోకి జిఎస్ఎల్వి-ఎఫ్15 ప్రవేశిస్తే మన దిక్సూచి సేవలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అభివృద్ధిలో శ్రీహరికోట చరిత్ర సృష్టిస్తోంది. షార్‌గా, సతీష్‌థవన్ స్పేస్ సెంటర్‌గా పిలవబడుతున్న శ్రీహరికోట దీవి 100 సార్లు అంతరిక్షంలోకి రాకెట్లను పంపించిన మహత్తర క్షేత్రంగా మారనుంది. ఇప్పటికి జరిగిన 99 రాకెట్ ప్రయోగాలలో 89 విజయవంతం అయ్యాయి. 90వ సక్సెస్‌ను బుధవారం జిఎస్ఎల్వి-ఎఫ్15 రాకెట్ అందిస్తుందని ప్రతి ఒక్కరూ ధీమాగా ఉన్నారు. ఎస్ఎల్వీలు 4, ఎఎస్ఎల్వీలు మరో 4, పిఎస్ఎల్వీలు 62, జిఎస్ఎల్వీలు 16, మార్క్3-ఎల్విఎం3లు 7, ఎస్ఎస్ఎల్వీలు 3తో పాటు ఆర్ఎల్వి టిడి స్క్రాన్‌జెట్ క్రూ ఎస్కేప్ సిస్టం అనే మూడు ప్రయోగాలు ఇక్కడి నుంచి చేపట్టి ఉన్నారు. బుధవారం జరిగే జిఎస్ఎల్వి-ఎఫ్15 రాకెట్‌తో 100 మార్కు చేరుకుంటుంది.

**ఆనవాయితీని పాటించిన నూతన ఇస్రో ఛైర్మన్**

ఇటీవల ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్ రాకెట్ ప్రయోగానికి ముందు సమీప ఆలయాలకు వెళ్లి పూజలు చేసే సాంప్రదాయాన్ని కొనసాగించారు. సోమవారం షార్‌ను చేరుకున్న నారాయణన్ మంగళవారం ఉదయం నుంచి తిరుమల శ్రీవారిని, శ్రీకాళహస్తి శివయ్యను దర్శించుకుని మధ్యాహ్నం సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మక 100వ రాకెట్ ప్రయోగం విజయం సాధించాలని ఆయన మొక్కుకున్నారు. ఇస్రో నూతన ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ 100వ ప్రయోగం జరగనుండగా, ఈ ఏడాది ఇది తొలి ప్రయోగం. ఇదిలావుంటే శ్రీహరికోటలో 100వ ప్రయోగం సందర్భంగా ఇటు పోలీసులు, అటు సిఐఎస్ఎఫ్ దళాలు షార్ పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టాయి. అసలే పటిష్టమైన బందోబస్తుతో ఉన్న శ్రీహరికోట భద్రత మరింత పెంచారు. జిఎస్ఎల్వి ఎఫ్15 ప్రయోగానికి సంబంధించి 27 గంటల 30 నిమిషాలకు ముందు కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లుగానే ఈ సారి కౌంట్‌డౌన్ ప్రక్రియ సరయిన సమయంలో ప్రారంభించారు. ఈ కారణంగా ఖచ్చితమైన సమయం 6.23 గంటలకు రాకెట్ చీకట్లను చీల్చుకుంటూ రివ్వుమని నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇప్పటికే షార్‌లో సందర్శకుల సందడి కూడా మొదలయింది. తెల్లవారుజాము ప్రయోగం కావడం వలన రాకెట్ బాగా కనిపిస్తుందని ఎక్కువమంది వీక్షకుల గ్యాలరీకి తరలి వచ్చేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు.



## సంపన్నులకు రుణమాఫీపై నిషేధం విధించాలి

### ప్రధాని మోడీకి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, జనవరి 28:** బిలియనీర్లు తీసుకున్న రుణాలను కేంద్రప్రభుత్వం మాఫీ చేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. వారి రుణమాఫీని నిషేధించేలా దేశవ్యాప్తంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ.. ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు. ఆ రుణాల మాఫీవల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి అందులో పేర్కొ న్నారు. 'కోటీశ్వరులు తీసుకున్న రూ.వేల కోట్లరుణాలను కేంద్రం మాఫీ చేస్తోంది. వారికి అనుకూలంగా వ్యవహరిస్తోంది. దీంతో సాధారణ ప్రజలు అధిక పన్నుభారాన్ని మోయలేక పోతున్నారు. బిలియ నీర్లకు మాత్రం ప్రయోజనం చేకూరుతోంది. పౌరులు తమ జీతాల నుంచి సగాన్ని పన్నుల రూపంలో చెల్లిస్తుంటే.. మోడీ సర్కారు మాత్రం ధనవంతులకు రుణాలు మాఫీ చేస్తోంది' అని కేజ్రీవాల్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. 'సామాన్యులు తీసుకునే గృహ, వాహన ఇతర రుణాలను కేంద్రం ఎందుకు మాఫీ చేయడం లేదు..? ఒకవేళ బిలియనీర్ల రుణమాఫీని ఆపితే.. సామాన్యులపై ఆదాయపు పన్ను, జిఎస్టీ రేట్ల భారాన్ని సగానికి తగ్గించొచ్చు. అంతేకాకుండా, ఆదాయపు పన్ను పరిమితిని రెట్టింపు చేయొచ్చు. నిత్యావసర వస్తువులపై జిఎస్టీ తొలగించొచ్చు. ధనవంతులకు రుణమాఫీ అనేది భారీ కుంభకోణం. దీనికి ముగింపు పలికే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.

కాగా, త్వరలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగ నుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ఆప్ తీవ్రంగా శ్రమిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్, బిజెపి అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజలపై హామీలు కురుపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ధనికుల రుణమాఫీ అంశంపై కేజ్రీవాల్ గళమెత్తారు.



## ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. సంస్థ సహ వ్యవస్థాపకుడు సేనాపతి క్రిస్ గోపాల కృష్ణన్, మాజీ ఐఐఎస్సీ డైరెక్టర్ బలరాంతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. 2014లో వీరంతా తనను ఓ హనీ ట్రాప్ కేసులో ఇరికించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఫ్యాకల్టీ విధుల నుంచి తొలగించారని మాజీ ఐఐఎస్సీ ప్రొఫెసర్ దుర్గప్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు 71వ సిటీ సివిల్ అండ్ సెషన్ కోర్టు ఆదేశాలతో బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులో ఆయన తాను కులపరమైన దూషణలు, బెదిరింపులను ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. 2014లో గోపాల కృష్ణన్, బలరాం మొదలైనవారు హనీ ట్రాప్ చేసి తప్పుడు కేసులో ఇరికించారని వీరికి ఇతర ఫ్యాకల్టీ సభ్యులు సహకరించారన్నారు. కాగా గోపాలకృష్ణన్ ఈ విషయంపై స్పందించాల్సి ఉంది.

## నాడు చిన్నకారు.. నేడు అద్దాల మేడ..

### ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్‌పై రాహుల్‌గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటలయుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. కేజ్రీవాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో ఢిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. ఢిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ తర్వాత శీష్‌మహల్‌లో నివసించారు అంటూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్‌గాంధీ విరుచుకు పడ్డారు.

అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి ఢిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజ్రీవాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీష్ సిసోడియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజ్రీవాల్ అత్యంత విలాసవంతమైన అద్దాలమేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి అని అన్నారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతకాలంగా సిఎం బంగ్లా వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను శీష్ మహల్ అంటూ బిజెపి విమర్శిస్తోంది.

## యమున నీటిని విషపూరితం చేస్తున్న హర్యానా ప్రభుత్వం

### ఢిల్లీ సిఎం అతిశీ ఆరోపణలు



**న్యూఢిల్లీ, జనవరి 28:** హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమోనియం స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉన్నాయని ఢిల్లీ సిఎం అతిశీ పేర్కొన్నారు. హర్యానా ప్రభుత్వం యమునానదిలోకి పారిశ్రామికవ్యర్థాలను వదులుతోందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశంపై అతిశీ స్పందించారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా ఓ లెటర్‌విడుదలచేశారు. హర్యానా నుంచి ఢిల్లీలోకి ప్రవేశిస్తున్న యమునా నదిలోని నీటిలో అమోనియా స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉంటున్నాయి. ఇవి మానవ శరీరానికి చాలా ప్రమాదం. ఈ నీటిని శుద్ధిచేసి ఢిల్లీ ప్రజలకు పంపిణీ చేయడం సాధ్యం కాదు. ఢిల్లీ జల్ బోర్డుకు చెందిన నీటి శుద్ధి కర్మాగారాలు అమోనియా స్థాయిలు 1పిపిఎం వరకు శుద్ధి చేయగలవు. కానీ హర్యానా నుంచి వస్తున్న నీటిలో ఆ పరిమితులు అధికంగా ఉన్నాయి. దీని కారణంగా దేశ రాజధానిలో దాదాపు 34 లక్షల మంది ప్రజలకు నీటి సరఫరా 15,20 శాతం తగ్గిపోయింది. ఈ నీటి వల్ల మూత్ర పిండాలు దెబ్బతినడంతో పాటు శ్వాసకోశ ఇబ్బందులు వస్తాయి. ఈ విషయాలన్నీ హర్యానా ప్రభుత్వానికి తెలుసు. అయినా ఉద్దేశపూర్వకంగా నీటిలో పారిశ్రామికవ్యర్థాలను డంప్ చేస్తున్నారు. ఇది నిర్లక్ష్యపు చర్య కాదు. జల ఉగ్రవాదం. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే ఎన్నికలపై ప్రభావం చూపాలనే ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారు అని అతిశీ పేర్కొన్నారు. ఇక ఈ విషపూరితమైన నీరు ఢిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని ఆమె అభ్యర్థించారు. మరోవైపు ఆప్ చేస్తున్న ఆరోపణలను హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ ఖండించారు. ఆరోపణలు చేసి తప్పించుకోవడం కేజ్రీవాల్ స్వభావమంటూ విమర్శలు చేశారు. నీటిపంపిణీ చేయడం తెలియక ఇతరులపై నిందలు వేస్తున్నారన్నారు. ఆప్ తన చీఫ్ సెక్రటరీని పంపిస్తే సోనిపట్ వద్ద ఢిల్లీలోకి ప్రవేశిస్తున్న నీటి నాణ్యత తనిఖీ చేయమని అధికారులను ఆదేశిస్తామన్నారు.

## భారత్ మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు

### తీవ్రంగా స్పందించిన ఎంఇఎ



**న్యూఢిల్లీ, జనవరి 28:** భారత్‌కు చెందిన మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు జరపడంపై విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో ఇద్దరు మత్స్యకారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మరో ముగ్గురికిస్వల్ప గాయాలయ్యాయి. దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ శ్రీలంక రాయబారికి భారత్ సమన్లు జారీ చేసింది. అటు కొలంబోలోని భారత హైకమిషన్ కూడా ఈ విషయాన్ని శ్రీలంక విదేశాంగ శాఖ ముందు లేవనెత్తినట్లు తెలిపింది. శ్రీలంక తీరంలోని డెల్ఫ్‌దీవికి సమీపంలోకి వెళ్లిన 13 మంది భారత జాలర్లను అక్కడి నౌకాదళం అడ్డుకుంది. తమిళనాడు, పుదుచ్చేరికిచెందిన వీరిని అరెస్టుచేస్తున్న సమయంలో పలువురు తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం. దీంతో వారిపై శ్రీలంక నావికాదళం కాల్పులు జరిపింది. ఆ ఘటనలో ఇద్దరు మత్స్యకారులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని జాఫ్నా ఆసుపత్రిలో చేర్పించగా గాయపడిన మరో ముగ్గురితోపాటు మిగతావారందరినీ శ్రీలంక పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే జాఫ్నాలోని భారత కాన్సులేట్ అధికారులు ఆసుపత్రికి వెళ్లి గాయపడిన జాలర్లను పరామర్శించారు. ఇదే అంశంపై ఢిల్లీలోని శ్రీలంక రాయబారికి భారత్ సమన్లు జారీ చేసింది. మత్స్యకారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని వారి సమస్యలపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని భారత్ ఎల్లప్పుడూ కోరుకుంటోందని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఎటువంటి పరిస్థితుల్లోనూ బలప్రయోగం చేయడం ఆమోదయోగ్యం కాదని మరోసారి తేల్చిచెప్పింది. ఈ విషయంలో ఇరు ప్రభుత్వాల మధ్య కొనసాగుతున్న అవగాహన ఒప్పందాలను ఖచ్చితంగా పాటించాలని సూచించింది.

## ఎలాన్ మస్క్ తీరు ప్రజాస్వామ్యానికి ముప్పు

### ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్ బేరో


**పారిస్, జనవరి 28:** ప్రపంచ నేతలతో అపర కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు విభేదాలు పెరుగుతున్నాయి. తాజాగా ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్‌బేరో మస్క్‌పై తీవ్ర విమర్శలు చేశారు. మస్క్ తీరు ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆయన పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ ప్రజాస్వామ్యానికి ముప్పు సృష్టిస్తున్నాడు. మనస్సాక్షిని పాలించే హక్కు డబ్బుకు ఇవ్వకూడదు అని బేరో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మస్క్ ఇటీవల ఫ్రాన్స్, యూరప్‌లను ఉద్దేశిస్తూ తీవ్ర హెచ్చరికలను జారీ చేశారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విధానాలకు ఆయా దేశాలు దాసోహం కావాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. కుదరనిపక్షంలో ఆధిపత్యం, అట్టడుగు స్థాయిని ఎదుర్కోవాల్సి వస్తోందంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ ప్రధాని తాజాగా స్పందించారు. కొన్ని నెలల నుంచి మస్క్‌కు, ప్రపంచ నేతలకు మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్, కెనడా ప్రధాని ట్రూడో, అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ వంటి వారితో మాటల యుద్ధాలకు దిగారు. ఇటీవల కాలంలో మస్క్ బ్రిటన్ రాజకీయాల గురించి ఎక్కువగా స్పందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ విపక్షం రీఫామ్ యుకేకె మద్దతు తెలుపుతున్నారు. మరోవైపు తమ దేశ ఎన్నికల్లో టెస్లా అధినేత నేరుగా జోక్యం చేసుకొంటున్నాడని ఫ్రాన్స్ అధినేత మేక్రాన్, కెనడా ప్రధాని ట్రూడో, యుకె పిఎం స్టార్మర్, నార్వే ప్రధాని జోనాస్ ఆరోపించారు. అంతేకాక యుకెలోని గ్రూమింగ్ గ్యాంగ్స్ అరాచకాలపై సైతం వరుస ప్రకటనలు చేశారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో ఉన్నవేళ స్టార్మర్ వాటిని అదుపు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ ఆరోపణలను యుకె పిఎం స్టార్మర్ తిరస్కరించారు. మస్క్ పేరు ప్రస్తావించకుండా అబద్ధాలు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్నారు. అత్యాచారాలకు గురైన చిన్నారులకు న్యాయం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## యుపిలోని ఆదినాథుడి ఆలయంలో విషాదం

### లడ్డూ వేడుకలో కూలిన చెక్క వేదిక

### ఏడుగురు మృతి, 50 మందికి గాయాలు



**లక్నో, జనవరి 28:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటుచేసుకుంది. బాగ్‌పత్‌లో ఆదినాథుడి ఆలయంలో లడ్డూ వేడుక నిర్వహిస్తుండగా చెక్కతో నిర్మించిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బరౌత్‌లోని జైన్ కమ్యూనిటీ మంగళవారం 'లడ్డూ మహోత్సవ్'ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్తరప్రదేశ్‌తోపాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆదినాథుడి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం నిర్వాహకులు చెక్కతో వేదికను నిర్మించారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో బరువు ఎక్కువై వేదిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది గాయపడ్డారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. స్వల్ప గాయాలైన వారికి ప్రథమ చికిత్స చేశాక ఇంటికి పంపించారు. తీవ్రగాయాలతో పలువురు చికిత్స పొందుతున్నట్లు బాగ్‌పత్ పోలీస్ చీఫ్ అర్పిత్ విజయవర్గియా తెలిపారు. మరోవైపు ఈ ప్రమాదంపై సిఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రమాదం గురించి అధికారులను ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## అమెరికా సైన్యం నుంచి ట్రాన్స్‌జెండర్లు ఔట్

### అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం



**వాషింగ్టన్, జనవరి 28:** 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాత తనపై దర్యాప్తును ముందుకుతీసుకెళ్లిన అధికారులపై ట్రంప్ చర్యలు చేపట్టారు. ప్రస్తుత అటార్నీ జనరల్ జేమ్స్ మెక్ హెన్రీతో పాటు, మరో డజను మంది అధికారులను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అధ్యక్షుడి అజెండాను ముందుకు తీసుకెళ్లే క్రమంలో వీరిని విశ్వసించలేమని అందులో పేర్కొన్నారు. ఈ చర్యలకు గురైనవారిలో మాజీ స్పెషల్ కౌన్సిల్ జాక్ స్మిత్ కూడా ఉన్నారు. ఆయనే ట్రంప్ ఎన్నికల ఓటమి తర్వాత దర్యాప్తుకు నాయకత్వం వహించారు. ట్రంప్‌పై స్మిత్ రెండు దర్యాప్తులుచేశారు. వీటిలో భాగంగా మాజీ అధ్యక్షుడిపై స్మిత్ నేరారోపణలు చేశారు. 2020 ఎన్నికల ఫలితాలను ట్రంప్ ఉద్దేశపూర్వకంగా మార్చేందుకు యత్నించారన్నది దీనిలో ప్రధాన ఆరోపణ. దీంతోపాటు రహస్య పత్రాలను తనతో పాటు తీసుకెళ్లారన్నది మరో కేసు. అప్పట్లో ఈ దర్యాప్తులను ట్రంప్, ఆయన అనుచరవర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. వాస్తవానికి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లలో తన రాజకీయ శత్రువుల పదవులకు ట్రంప్ ఎసరు పెట్టారు. అప్పుడే స్మిత్ బృందంపైనా వేటు ఖాయమనే సంకేతాలు వెళ్లాయి. వాస్తవానికి 2024 అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడగానే స్మిత్ ఈ రెండు కేసులను ట్రంప్‌పై నుంచి తొలగించారు. సిట్టింగ్ అధ్యక్షుడిని విచారించే అధికారం జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికా మిలటరీని పునర్ వ్యవస్థీకరించాలని ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీంతోపాటు ట్రాన్స్‌జెండర్లు అమెరికా సాయుధదళాల్లో పనిచేయకుండా నిషేధం విధించారు. కానీ, 2021లో జోబైడెన్ ఆ ఆదేశాలనునిలిపివేశారు. ట్రంప్ మళ్లీ అధికారం చేపట్టగానే ఈనిర్ణయాన్ని వెనక్కి తీసుకొన్నారు. అయితే జారీ చేసిన ఆదేశాల్లో ఆయన మరింత ముందడుగు వేసినట్లు తెలుస్తోంది.

## అఫ్ఘాన్‌కు నిలిచిపోయిన విదేశీ సాయం

### అర్థాకలిలో ఆ దేశ ప్రజలు విలవిల

### తాలిబన్ల పాలన దుర్భరం : ఐరాస

**ఇస్లామాబాద్, జనవరి 28:** తాలిబన్ల పాలనలో అఫ్గానిస్థాన్ ఆర్థిక సంక్షోభం తారాస్థాయికి చేరింది. 2021లో తాలిబన్లు పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ దేశ ప్రజానీకం రోజు రోజుకూ దుర్భర పరిస్థితుల్లో మగ్గిపోవాల్సి వస్తున్నది. అంతర్జాతీయంగా అభివృద్ధి, భద్రతా పరమైన అవరసరాలకు సహకారం కరవైంది. అఫ్గానిస్థాన్ మానవీయ ప్రణాళిక అమలుకు కూడా నోచుకోవడం లేదని ఐక్యరాజ్య సమితి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2024లో ప్రణాళిక ద్వారా కేవలం 50 శాతం నిధులు మాత్రమే అందాయని ఐరాస పేర్కొంది. విదేశాల నిధులు ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ఎన్జీఒల ద్వారా నేరుగా లబ్ధిచేకూర్చేందుకు వీలు కలుగుతుంది. గతంలో సాయం చేసిన దాతలు కూడా ఈసారి సాయంలో కోతలు విధించుకున్నారు.



ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి)లో భాగమైన మానవీయ సాయం అందకపోవడంతో సుమారు 1.5 కోట్లమంది ఆకలితో అలమటిస్తున్నారని, ప్రజానీకం బ్రెడ్, టీతో కడుపు నింపుకోవాల్సి దుస్థితి ఏర్పడింది. దేశంలో 1, 2 పూటలు తింటున్న ప్రజల సంఖ్య 60 లక్షలకుపైగా ఉంటున్నదని పేర్కొంది.

## నేను భారత్, అమెరికా అనుబంధ ప్రాడక్ట్‌ను

### మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల



**వాషింగ్టన్, జనవరి 28:** తాను భారత్, అమెరికా అనుబంధ ప్రొడక్టునని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల అన్నారు. వివిధ రంగాల్లో సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలనే విషయంపై ఇరుదేశాల నాయకత్వాలు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాయని కొనియాడారు. భారత రిపబ్లిక్ డే సందర్భంగా కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా బెల్ హార్బర్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ నేపథ్యంలో అమెరికా అభివృద్ధికి భారత సంతతి ప్రజలు ఇచ్చిన సహకారాన్ని ఆ దేశ చట్టసభ్యులు, ఉన్నతాధికారులు కొనియాడారు.

ఈ కార్యక్రమానికి వాషింగ్టన్ గవర్నర్ బాబ్ ఫెర్గూసన్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా నాదెళ్ల మాట్లాడుతూ తాను భారత్, యుఎస్‌ల అనుబంధ ఉత్పత్తినని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ప్రజాసేవ, చిరువ్యాపారాల ఉత్పాదకత వంటి రంగాల్లో సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలనే విషయంపై ఇరుదేశాలు తమ దృష్టిని కేంద్రీకరించాయని ప్రశంసించారు. కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు. భారత్‌తో తనకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వాషింగ్టన్ కొత్త గవర్నర్ ఫెర్గూసన్ మాట్లాడుతూ భారతీయులు కేవలం వారి దేశాభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి అద్భుతమైన సహకారాన్ని అందిస్తున్నారని కొనియాడారు. భారత్‌తో బంధాలు మరింత పెంచుకోవడానికి తాము ఎదురుచూస్తున్నామని అన్నారు.

సత్యనాదెళ్ల ఇటీవల ప్రధాని నరేంద్రమోడీని కలిశారు. భారత్‌ను ఎఐ ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తా మన్నారు.

ఆయనతో భేటీ కావడంపై ప్రధాని మోడీ కూడా స్పందించారు. టెక్నాలజీ, ఇన్నో వేషన్, ఎఐ తదితర అంశాలపై తాము చర్చిం చామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.




# మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో భారత్ భారీ విజయం

**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా స్కాంట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ భారీ విజయం సాధించింది. భారత జట్టు ఈ మ్యాచులో 150 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. భారత్, స్కాట్లాండ్ మహిళల జట్ల మధ్య మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఓ వైపు బ్యాటుతో, మరోవైపు బాల్‌తో రెచ్చిపోయారు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా, ఓపెనర్లు గొంగడి త్రిష, కమలిని మొదటి వికెట్ 147 పరుగులు భాగస్వామ్యాన్ని అందించారు. అనంతరం కమలిని 53 పరుగుల వద్ద అవుట్ కాగా, త్రిష స్కాట్లాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. 59 బంతులు ఆడి 4 సిక్సర్లు, 13 ఫోర్లతో ఏకంగా 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. అలాగే మరో బ్యాటర్ సానిక చాల్కే కూడా 20 బంతుల్లో 29 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లకు భారత్ 208 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు, అయుషి శుక్ల 4 వికెట్లు, వైష్ణవి శర్మ, త్రిష 3 వికెట్లు తీసుకున్నారు. దీంతో స్కాట్ లాండ్ జట్టు 14 ఓవర్లకు 58 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. ఫలితంగా భారత జట్టు ఈ మ్యాచ్‌లో 150 పరుగుల విజయాన్ని అందుకుంది.

### మహిళల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో..

# సహజ నం.2

### సుమిత్, బోపన్నలకు షాక్



**ఢిల్లీ:** రెండు నెలల విరామం తర్వాత తెలంగాణ టెన్నిస్ క్రీడాకారిణి యామలపల్లి సహజ మళ్లీ టాప్-300లోకి దూసుకువచ్చింది. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) తాజా విడుదల చేసిన సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సహజ ఏకంగా 21 స్థానాలు పురోగతి సాధించి 294వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్ సహజదే కావడం విశేషం. ఫలితంగా ఆమె మళ్లీ భారత్ నంబర్ వన్ ప్లేయర్‌గా నిలిచింది. తొమ్మిది స్థానాలు పడిపోయిన అంకిత రైనా 295వ ర్యాంక్‌కు చేరుకోగా, తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 332వ ర్యాంక్‌లో ఉంది. ఇక 2024 నవంబర్ 286వ స్థానంలో నిలిచిన సహజ ఆ తర్వాత ర్యాంకింగ్స్‌లో పడిపోయి 300 నుంచి బయటకు వచ్చింది. అయితే గతవారం బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 100 టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరుకోవడంతో ఆమె ర్యాంక్ మెరుగైంది. కాగా అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ర్యాంకింగ్స్‌లో భారత ప్లేయర్ సుమిత్ నగాల్ ర్యాంక్ దిగజారింది. పదినెలల తర్వాత అతను టాప్-100లో చోటు కోల్పోయాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో నగాల్ 15 స్థానాలు పడిపోయి 106వ ర్యాంక్లో నిలిచాడు. గత ఏడాది ఫిబ్రవరిలో టాప్-100లోకి వచ్చిన నగాల్ గత వారం వరకు వందలోపు కొనసాగాడు. అయితే ఆస్ట్రేలియన్ ఓపెన్లో తొలి రౌండ్లోనే ఓడిపోవడంతో నగాల్ ర్యాంక్ పడిపోయింది. భారత్‌కే చెందిన శశికుమార్ ముకుంద్ 365వ ర్యాంక్‌లో, రామ్ కుమార్ రామనాథన్ 406వ ర్యాంక్‌లో, కరణ్ సింగ్ 496వ ర్యాంక్‌లో ఉన్నారు. మరోవైపు పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో భారత్ వెటరన్ స్టార్ రోహన్ బోపన్న ఐదు స్థానాలు పడిపోయి 21వ ర్యాంక్‌లో నిలిచాడు. గత ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో విజేతగా నిలిచిన బోపన్న ఈసారి తొలి రౌండ్ లోనే వెనుదిరగడం అతని ర్యాంక్‌పై ప్రభావం చూపింది. టాప్-100లో భారత్ నుండి ఆరుగురు ఉండటం విశేషం. యూకీ బాంబ్రీ 47వ ర్యాంక్‌లో ఎలాంటి మార్పు లేదు. శ్రీరామ్ బాలాజీ 64వ ర్యాంక్‌లో ఉండగా, హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ ఏడు స్థానాలు పడిపోయి 79వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అర్జున్ ఖడే 83వ ర్యాంక్, జీవన్ నెడుంజెళియన్ సరిగ్గా 100వ ర్యాంక్‌లో ఉన్నారు.

ఆట

### వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్‌లో..

# హర్డిల్స్‌లో జ్యోతికి స్వర్ణం

### తేజాస్‌కు కాంస్యం



**ఢిల్లీ:** భారత్ అథ్లెట్ యర్రాజి జ్యోతి ఈ ఏడాది పోటీపడ్డ తొలి రేసులోనే సత్తా చాటింది. ఫ్రాన్స్‌లోని నాన్‌టెస్‌లో జరిగిన ఎలీట్ ఇండోర్ మీటింగ్ టోర్నీలో జ్యోతి 60 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణం సాధించింది. అది కూడా జాతీయ రికార్డు టైమింగ్‌తో విజేతగా నిలిచింది. వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్ టూర్ లెవెల్ మీట్‌లో భాగంగా జరిగిన ఈ రేసులో జ్యోతి రెండుసార్లు తన జాతీయ రికార్డును అధిగమించడం విశేషం. తొలుత హీట్స్‌లో 8.07 సెకన్ల టైమింగ్ నమోదు చేసి ఫైనల్స్‌లో ఏకంగా 8.04 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. ఈ క్రమంలో గతంలో తన పేరిటనున్న 8.12 సెకన్ల ప్రదర్శనను జ్యోతి మరింత మెరుగుపరచుకుంది. అయితే, ఈ ఏడాది మార్చిలో చైనాలో జరిగే ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత మార్క్ 7.84 సెకన్ల టైమింగ్‌ను మాత్రం ఇంకా అందుకోవాల్సి ఉంది. ఇక, ఇదే టోర్నీ పురుషుల 60 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్‌లో భారత అథ్లెట్ తేజాస్ షిర్సే 7.68 సెకన్ల టైమింగ్‌తో కాంస్య పతకం అందుకున్నాడు.

# హరికేన్స్‌కే బిగ్‌బాష్ టైటిల్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా లీగ్ బిగ్‌బాష్-2025 సీజన్ టైటిల్‌ను హోబర్ట్ హరికేన్స్ జట్టు చేజిక్కించుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో హోబర్ట్ హరికేన్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో సిడ్నీ థండర్స్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సిడ్నీ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా, ఆ లక్ష్యాన్ని హోబర్ట్ జట్టు 14.1 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

హోబర్ట్ ఓపెనర్ మిఛెల్ ఓవెన్ (108 నాటౌట్‌గా 42 బంతుల్లో 6ఫోర్లు, 11 సిక్సర్లు) ఒంటి చేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు సిడ్నీ జట్టు ఓపెనర్ సింఘ్వా (67), వార్నర్ (48) తొలి వికెట్‌కు 97 పరుగులు జతచేశారు. ఆ తర్వాత బిల్లింగ్స్ (20), డేవిస్ (26), గ్రీన్ (16) రాణించడంతో సిడ్నీ జట్టు 182 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిఛెల్ ఓవెన్‌కు దక్కింది.



# ఒకే మ్యాచ్‌తో వన్డే కెరీర్ క్లోజ్

### వారికి అదే లాస్ట్ ఛాన్స్

### బ్లూ జెర్సీకీ భారత్ దిగ్గజాలు దూరం

**ఢిల్లీ:** ప్రతి క్రికెటర్ తన దేశం కోసం క్రికెట్ ఆడి ఎంతో పేరు సంపాదించాలని కలలు కంటారు. కానీ, భారతదేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన దిగ్గజ భారతీయ క్రికెటర్లు కూడా ఉన్నారు. కానీ అదే మ్యాచ్ వారి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగించిన నలుగురు భారతీయ దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. 35 ఏళ్ల పర్వేజ్ రసూల్ జమ్మూ కాశ్మీర్‌లో జన్మించిన ఆల్‌రౌండర్. పర్వేజ్ రసూల్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్, ఆఫ్‌బ్రేక్ బౌలర్. 2014 ఐపీఎల్ వేలంలో పర్వేజ్ రసూల్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో ఆడే అవకాశం పొందిన జమ్మూ కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెటర్‌గా పర్వేజ్ రసూల్ రికార్డు సాధించాడు. పర్వేజ్ 15 జూన్ 2014న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అయితే, అతని మొదటి వన్డే మ్యాచ్ అతని చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. మరో ప్లేయర్ పంకజ్ సింగ్ 5 జూన్ 2010న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే, అతని మొదటి మ్యాచ్ అతనికి అదే చివరి మ్యాచ్ అని అయింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఒక ఫాస్ట్ బౌలర్. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ, ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్ర ఫైజ్ ఫజల్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్19, రైల్వేస్, రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన విదర్భ క్రికెట్ జట్టు తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో ఇండియా ఎ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫైజ్ ఫజల్ 127 పరుగులు చేశాడు. అతను 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫైజ్ ఫజల్ 2016 సంవత్సరంలో జింబాబ్వేతో తన మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ, ఇప్పుడు ఈ తొలి వన్డే అంతర్జాతీయ మ్యాచ్ అతని చివరి మ్యాచ్ అయింది. ఇక బిఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 58 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్ట్, ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో ఆయనకు పద్మశ్రీ పురస్కారం లభించింది. చంద్రశేఖర్ 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. 2002లో భారతదేశానికి విస్డెన్ అవార్డును గెలుచుకున్నాడు. అయితే వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 13 బంతుల్లో 11 పరుగులు చేశాడు.

# బడ్జెట్‌లో మధ్యతరగతికి ఊరట!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమాన్ని లెక్కలోకి తీసుకుని బడ్జెట్‌లో రాయితీలు, మినహాయింపులు ఇస్తారు. ప్రస్తుతం నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటికి అనుగుణంగా వేతనాలు లేవు. దీంతో జీతంలో ఎక్కువ భాగంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను చెల్లించే వేతన జీవులందరూ పన్ను మినహాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా బడ్జెట్ ప్రక్రియలో ఖరారు చేసిన చివరి అంశాలలో ఆదాయపు పన్ను రేట్లు ఉంటాయి. చాలా మంది ఆర్థిక వేత్తలు, నిపుణులు ఆదాయపు పన్ను మినహాయింపు పెంపు పైనే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మధ్య తరగతిపై భారాన్ని తగ్గించడానికి పన్ను రేట్లను పునర్నిర్మించాలని వాదించారు. గతేడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీతం పొందే వ్యక్తుల కోసం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75 వేలకు పెంచారు. అలాగే పన్ను శ్లాబ్ లను కూడా సవరించారు. ఈ మార్పుల వల్ల పన్ను చెల్లింపుదారులకు రూ.17,500 నికర లాభం వస్తుందని తెలిపారు. కొత్త బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను మరింత పెంచడంపై ప్రభుత్వంలో చర్చలు జరిగాయి. దీన్నిపెంచితే పన్ను చెల్లింపుదారులందరికీ గణనీయమైన ఉపశమనం కలుగుతుంది. ప్రధానంగా మధ్యతరగతి ప్రజలకు ఆదాయాన్ని పొదుపు చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు జరుగుతున్నాయి. కొత్త పన్ను విధానంలో రూ.మూడు లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ ఐదు శాతం, రూ.7 లక్షల నుంచి రూ.పదిలక్షల వరకూ పదిశాతం, రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకూ 15 శాతం, రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ 20 శాతం, రూ.15లక్షలకు పైబడి 30శాతం చెల్లించాలి. ఒక పాత పన్ను విధానంలోరూ.2.50 లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.2.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఐదు శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ 20 శాతం, రూ.10 లక్షలకు పైబడి 30 శాతం పన్ను విధిస్తారు. కొత్త పన్ను విధానంలో రేట్లను మెరుగుపర్చడంతో పాటు ఆరోగ్య బీమా, పెన్షన్ కాంట్రిబ్యూషన్ వంటి ఖర్చులకు రాయితీలు పెంచే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఎస్‌బీఐ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం రూ.50 వేల వరకూ ఆరోగ్య బీమా మినహాయింపులు, రూ.75 వేల నుంచి రూ.1 లక్ష వరకూ నేషనల్ పెన్షన్ స్కీమ్ విరాళాలు ఉన్నాయని సూచించారు.




# పిఎఫ్ ఖాతాల్లో కీలక మార్పులు

**ముంబై, జనవరి 28:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) పర్యవేక్షణలో ఈపీఎఫ్ ఖాతాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో 2025 లో కొత్తగా ఐదు మార్పులను ఈపీఎఫ్‌వో తీసుకువచ్చింది. చందాదారులకు ప్రయోజనం కల్పించే ఈ మార్పులను గురించి తెలుసుకుందాం. సాధారణంగా ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు ఈపీఎఫ్ ఖాతాను ప్రారంభిస్తారు. అతడు ఉద్యోగం చేస్తున్న కొద్దీ దానికి చెల్లించే మొత్తం పెరుగుతుంది. ఒక కంపెనీకి నుంచి మరో కంపెనీకి మారినప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే కాలనుగుణంగా ఈపీఎఫ్ ఖాతాలకు సంబంధించి మార్పుల ప్రక్రియ గతంలో కొంచెం కష్టతరంగా ఉండేది. దీనివల్ల చాలామంది చందాదారులు వాటిని అలాగే వదిలేసేవారు. ఇప్పుడు వాటిని సులభతరం చేస్తూ ఈపీఎఫ్‌వో కొత్తగా నిబంధనలు మార్చింది. జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ విషయంలో ఈపీఎఫ్‌వో కొత్త సర్క్యులర్ జారీ చేసింది. చందాదారుల సౌలభ్యం కోసం ఈ మార్పు చేసింది. దీని ద్వారా ఎస్ వోపీ వెర్షన్ 3.0 ప్రతిపాదనల్లో కొన్నింటిని మార్చడం సులభతరమవుతుంది. 2024 జూలై 31 నుంచి అమల్లోకి వచ్చిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పాత వెర్షన్ ను మార్పు చేసింది. కొత్త వెర్షన్‌లో సభ్యుల కోసం నూతన వర్గీకరణలు, సవరించిన డాక్యుమెంట్ సమర్పణ పద్ధతులు, యజమానులు హక్కుదారుల కోసం నవీకరించిన విధానాల్లో కొన్ని మార్పులు వచ్చాయి. సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్) ఈపీఎఫ్‌వో 2025 జనవరి ఒకటి నుంచి సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్)ను అందుబాటులోకి తీసుకువచ్చింది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పెన్షన్ ఇవ్వనుంది. దీని ద్వారా దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించింది. తద్వారా ఇకపై పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల అవసరం ఉండదు. ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) కింద అధిక సంపాదన పొందుతున్న వ్యక్తుల పెన్షన్ కేసుల ప్రాసెసింగ్ విధానాలను వివరిస్తూ ఈపీఎఫ్ వో కొత్త సర్క్యులర్ విడుదల చేసింది.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నా, దేశీయంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీగా లాభపడ్డాయి. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులను జొప్పించేందుకు రూ.60వేల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ను బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించడం ఇందుకు నేపథ్యంలో ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 535.24 పాయింట్ల లాభంతో 75,901.14 పాయింట్ల వద్ద నిలిచింది,. నిఫ్టీ కూడా 128.10 పాయింట్లు పెరిగఇవ 22,957.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 22 పైసలు క్షీణించి రూ.86.53 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 77 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2748 డాలర్ల వద్ద కొనసాగింది. ఇటీవల కాలంలో మార్కెట్లు భారీగా పతనమైన నేపథ్యంలో ఇదే సదవకాశంగా భావించి ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడంతో మార్కెట్లు పెరగడానికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు.

# ఎన్వీడియాకు 600 బిలియన్ డాలర్ల లాస్

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాకు చెందిన అతిపెద్ద చిప్ తయారీదారు ఎన్వీడియా గత ఏడాది ఒక్క రోజునే భారీగా లాభపడి వాల్ స్ట్రీట్‌లో కొత్త చరిత్రను సృష్టించింది. అయితే ప్రస్తుతం ఇదే కంపెనీ ఒక్క రోజులో భారీ పతనాన్ని చూస్తూ మరోసారి చరిత్రలోకి ఎక్కింది. సోమవారం అమెరికా మార్కెట్లలో ఎన్వీడియా షేర్లను విక్రయించటానికి పెట్టుబడిదారులు పోటీ పడటంతో కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులో ఏకంగా 600 బిలియన్ డాలర్ల మేర తుడుకుపోయింది. వాస్తవానికి ఇంత భారీ స్థాయిలో కంపెనీ షేర్ల పతనానికి కారణం చైనీస్ ఏఐ యాప్ డీప్‌సీక్ కారణంగా తెలుస్తోంది. అమెరికా మార్కెట్లతో పాటు ఇండియా మార్కెట్లు కూడా సోమవారం చెత్త పనితీరును కనబరిచాయి. ఈ క్రమంలో ఎన్వీడియా స్టాక్ ధర ఇంట్రాడేలో 18 శాతంమేర క్షీణతను చూసి కనిష్ఠంగా 116.70 డాలర్లకు దిగజారింది. అయితేమార్కెట్ల ముగింపు సమయంలో ఎన్వీడియా స్టాక్ ధర ఒక్కోటి 118.58 స్థాయికి చేరుకోగా కంపెనీ మార్కెట్ క్యాప్ 592.74 బిలియన్ డాలర్ల మేర ఆవిరైపోయింది. విపరీతమైన అమ్మకాల ఒత్తిడికి లోనైన కంపెనీ తన మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కును విలువ విషయంలో కోల్పోయింది. దీంతో ప్రస్తుతం ఎన్వీడియా మార్కెట్ క్యాప్ 2.9 లక్షల కోట్ల డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీంతో విలువైన కంపెనీల జాబితాలో ఎన్వీడియా మైక్రోసాఫ్ట్, ఆపిల్ తర్వాతి స్థానానికి పడిపోయింది. చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ ప్రజాదరణ పొందడం వల్ల సోమవారం పెట్టుబడిదారులు ఎన్విడియాపై విశ్వాసం కోల్పోయారు. ఎన్వీడియాకు డీప్‌సీక్ పెద్ద పోటీదారుగా మారుతుందనే వార్తల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురయ్యారు. తక్కువ సమయంలో అలాగే తక్కువ పెట్టుబడితో డీప్సీక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధి చేసిందని నిపుణులు చెబుతున్నారు.




# వాణిజ్యం

# సెబి కొత్త చీఫ్ కేంద్రం కోసం ప్రకటన..

**ముంబై, జనవరి 28:** ప్రస్తుత సెబి చైర్ పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనుంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి కొత్త వ్యక్తి నియామకానికి ఆసక్తి గత వారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఆహ్వానించింది. ఈ పదవికి ఎంపికైన వారు 5 యేళ్ల పాటు కొనసాగుతారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ నియామకానికి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ప్రస్తుత సెబి చైర్ పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆమె పదవీ కాలానికి నెల రోజుల ముందే కేంద్రం కొత్త సెబి చైర్ పర్సన్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించింది. మాధాబీ పురి బుచ్ పరస్పర ప్రయోజనాల వివాదంలో చిక్కుకున్న సంగతి విదితమే. యితే సెబి చైర్ పర్సన్ పదవి కోసం ఆసక్తి గత వారు వచ్చే నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన వాణిజ్య ప్రకటనలో తెలిపింది. 50 యేళ్లు పైబడిన వారు 25 యేళ్ల పాటు వృత్తి నైపుణ్యం ఉన్నవారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొంది. స్టాక్ మార్కెట్లో తలెత్తే సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం ఉండాలని పేర్కొంది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక నాలెడ్జ్ ఉండాలి. సెబి చైర్ పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించే విధంగా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండరాదని కేంద్రం తెలిపింది. కాగా ఈ పదవికి ఎంపికైన వారు 5యేళ్ల పాటు, వారికి 65యేళ్ల వయసు వచ్చే వరకు కొనసాగుతారని కేంద్రం వివరించింది.అయితే 2022లో సెబి చైర్‌పర్సన్‌గా నియమితులైన మాధాబీబుచ్ పదవీకాలం 3 యేళ్లకే ముగిసిపోతోంది.



# క్షీణించిన స్విగ్గీ షేర్లు

**ముంబై, జనవరి 28:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ షేర్లు వరుసగా కుదేలవుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లుగా నష్టాల బాటపట్టాయి. మంగళవారం ట్రేడింగ్‌లో షేర్లు మరో 4 శాతం క్షీణించాయి. దీంతో కంపెనీ ఇష్యూ ధర రూ.390 కంటే దిగువమార్క్ రూ.389 ను తాకింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదు రోజుల వరుస నష్టాల్ని మూటకట్టుకున్న షేర్లు ఈ వారంలోనే దాదాపు 15శాతం నష్టపోయాయి. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో గత వారంలో మూడో త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించింది. బలహీన ఫలితాల్ని నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు కుదేలయ్యాయి. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ ఆర్డర్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడం వల్ల సమీపకాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో ఈ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా జొమాటో షేర్లలోఅమ్మకాల ఒత్తిడికి కారణమైంది. ఈఫలితాల ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. అప్పటి నుంచి క్రమంగా స్విగ్గీ షేర్లు క్షీణిస్తూనేవచ్చాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.